సురవరం సుధాకరరెడ్డి
వ్యాసాలు - లేఖలు
రూ॥200/- పేజీలు:290



నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(ఆబిడ్స్),హిమాయత్‌నగర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్ హన్మకొండ.



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★★


వెనుజులా కబళింపుకై అమెరికా యుద్ధ నౌకలు

గుజరాత్ మోడల్ 'చట్టబద్ధ అవినీతి'

06

కేంద్ర దర్యాప్తు సంస్థల కంటికి కనిపించదా?



సంపుటి 08, సంచిక: 279 | మంగళవారం | 09-09-2025 | కరీంనగర్ | Published from: Karimnagar, Hyderabad, Khammam, Mahabubnagar | పేజీలు: 12+8 | వెల రూ. 5.00




# ఎల్లంపల్లి నుంచి మూసీకి గోదావరి

## ఎవరడ్డొచ్చినా హైదరాబాద్‌కు జలాలు తీసుకొస్తాం


● మూసీ పునరుజ్జీవంతో పాటు తాగునీటి సమస్య పరిష్కారం ● నల్లగొండ ప్రజల కోసమే మూసీని ప్రక్షాళన చేస్తున్నాం ● తుమ్మిడిహట్టి వద్ద 150 మీటర్ల ఎత్తులో ప్రాజెక్టు కట్టితీరుతాం ● రంగారెడ్డి, వికారాబాద్, చేవెళ్లకు సాగునీరందిస్తాం ● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టీకరణ ● గోదావరి తాగునీటి సరఫరా పథకం ఫేజ్ 2, 3 ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన





ప్రజాపక్షం/హైదరాబాద్

ఎవరడ్డొచ్చినా శ్రీ పాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి హైదరాబాద్‌కు గోదావరి జలాలు తీసుకొస్తామ ని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. గోదావరి జలాలను హైదరాబాద్‌కు మ ల్లన్న సాగర్ నుంచి తీసుకురావడం లేదన్నారు. ఎల్లం పల్లి కట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని చెప్పారు. మూసీ పునరుజ్జీవంలో భాగంగా ఉస్మాన్ సాగర్ (గండిపేట) వద్ద చేపట్టిన గోదావరి తాగునీటి సరఫరా పథకం ఫేజ్ 2, ఫేజ్ 3 ప్రాజెక్టు పనులకు మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంఎల్‌ఎలు మల్‌రెడ్డి రంగారెడ్డి, ప్రకాష్ గౌడ్‌తో కలిసి ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. రూ. 7,360 కోట్లతో హ్యామ్ విధానంలో ఈ పనులు చేపట్టనున్నారు. రెండేళ్లలో గోదావరి ఫేజ్2, ఫేజ్ 3 పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సందర్భంగా జరిగిన స భలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ హైదరాబాద్ ప్రజల తాగునీటి సమస్యను పూర్తిగా పరిష్కరించే దిశగా తమ ప్రభుత్వం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. హైదరాబాద్ నగర దాహార్తి తీర్చడానికే ఈ ప్రాజెక్ట్ చేపట్టామన్నారు. కాంగ్రెస్ తరువాయి 2లో



# ఉపరాష్ట్రపతి ఎన్నికకు రంగం సిద్ధం

## నేడు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్
## ఎన్నికలకు బిఆర్‌ఎస్, బిజెడి దూరం

**న్యూఢిల్లీ :** ఉప రాష్ట్రతి ఎన్నికకు రంగం సిద్ధమైంది. మంగళవారం పోలింగ్ జరగనుంది. అధికార ఎన్‌డిఎ అభ్యర్థి సి.పి. రాధాకృష్ణన్, ప్రతిపక్షఉమ్మడి అభ్యర్థి బి.సుదర్శన్ రెడ్డి మధ్య ప్రత్యక్ష పోటీ జరగనుంది. ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ ఆకస్మిక రాజీనామా చేయడంతో ఎన్నిక అనివార్యమైంది. పార్లమెంట్ ఉభయ సభల సభ్యులు మంగళవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల మధ్య పార్లమెంటు హౌస్‌లో తమ ఓటు వేయనున్నారు. ఓట్ల లెక్కింపు సాయంత్రం 6 గంటలకు ప్రారంభం కానుండగా అనంతరం ఫలితం వెలువడనుంది. అయితే ఎన్‌డిఎ కూటమికి స్పష్టమైన సభ్యుల సంఖ్య ఉన్నప్పటికీ ఉపరాష్ట్రపతి ఎన్నికలకు రహస్య బ్యాలెట్ విధానంలో పోలింగ్ జరగనుందున పార్లమెంటు సభ్యులు పార్టీ విప్‌లకు కట్టుబడి ఓటు వేయకపోవచ్చు. ఎన్నికల ప్రక్రియ గురించి వారికి అవగాహన కల్పించడానికి బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ, కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్ష పార్టీలు సోమవారం సంబంధిత ఎంపిలతో వేర్వేరు సమావేశాలు నిర్వహించాయి. మాక్ పోల్స్ కూడా నిర్వహించాయి. పోటీలో ఉన్న ఇద్దరు అభ్యర్థుల పేర్లతో కూడిన బ్యాలెట్ పత్రాలను ఎంపిలకు అందజేస్తారు. వారు ఎంచుకున్న అభ్యర్థి పేరుకు ఎదురుగా '1' అంకెను రాయడం ద్వారా వారి ప్రాధాన్యతను గుర్తించాలి. సంఖ్యలను అంతర్జాతీయ భారతీయ సంఖ్యల రూపంలో లేదా రోమన్ రూపంలో లేదా ఏదైనా భారతీయ భాషలో గుర్తించవచ్చు. కానీ పదాలలో సూచించకూడదని ఉపరాష్ట్రపతి ఎన్నికల నియమాలు పేర్కొంటున్నాయి. ఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించిన ఎలక్టోరల్ కాలేజీలో మొత్తం 788 మంది సభ్యులు ఉంటారు. రాజ్యసభ నుండి 245 మంది, లోక్‌సభ నుండి 543 మంది. రాజ్యసభకు నామినేటె అయిన 12 మంది సభ్యులు తరువాయి 2లో

# మేడారం అభివృద్ధి పనులు వంద రోజుల్లో పూర్తిచేయాలి

● దేవాదాయ శాఖ అధికారులకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆదేశం
● మేడారం, బాసర ఆలయాల అభివృద్ధిపై సమీక్ష



ప్రజాపక్షం/హైదరాబాద్

వంద రోజుల్లో మేడారం అభివృద్ధి పనులు పూర్తయ్యేలా ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు. సచివాలయంలో సోమవారం సిఎం రేవంత్‌రెడ్డి మేడారం, బాసర ఆలయాల అభివృద్ధి పనులపై మంత్రులు, అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మేడారం, బాసర ఆలయాల అభివృద్ధి కి సంబంధించిన తరువాయి 2లో

# తుమ్మిడిహట్టి బ్యారేజ్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి

● డిసెంబర్ నాటికి ప్రాజెక్టుల నిర్మాణాలు వేగవంతం చేయాలి
● అధికారులకు మంత్రి ఉత్తమ్ ఆదేశం


ప్రజాపక్షం/హైదరాబాద్



ప్రాణహితచేవెళ్ల ప్రాజెక్టులో భాగంగా తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం అధికారులను ఆదేశించారు. రానున్న డిసెంబర్ నాటికి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రంలోని ప్రాజెక్టుల నిర్మాణాలను వేగవంతం చేయాలని మంత్రి సూచించారు.సోమవారం హైదరాబాద్‌లోని నీటిపారుదల తరువాయి 2లో

# తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సురవరం కృషి చిరస్మరణీయం

సిఆర్ ఫౌండేషన్‌లో సురవరం సుధాకరరెడ్డి సంస్మరణ సభ





నీలం రాజశేఖరరెడ్డి రీసెర్చ్ సెంటర్‌లో గ్రంథాలయానికి సురవరం సుధాకరరెడ్డి లైబ్రరీగా నామకరణ ఫలకాన్ని ఆవిష్కరిస్తున్న తెలంగాణ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డా॥రియాజ్

03

# హామీల అమలుకు వ్యవసాయ కార్మికులు భారీ ప్రదర్శన

● బికెఎంయు ఆధ్వర్యంలో ఖమ్మం కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన ● వయోవృద్ధులైన వ్యవసాయ కార్మిక దంపతులకు పించన్లు ఇవ్వాలి : బాగం





ప్రజాపక్షం/ ఖమ్మం

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో తెచ్చిన సవరణలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు నిర్వహించింది. ఖమ్మంలో వ్యవసాయ కార్మికులు కదం తొక్కారు. ఎస్‌ఆర్ గార్డెన్ సమీపం నుంచి కలెక్టరేట్ వరకు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన వ్యవసాయ కార్మికులు భారీ ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శన అగ్రభాగాన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ తరువాయి 12లో

# ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పాల్గొనడం లేదు

● కాంగ్రెస్, బిజెపిలు రాష్ట్ర రైతాంగాన్ని వేధిస్తున్నందువల్లే నిర్ణయం
● బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్





ప్రజాపక్షం/హైదరాబాద్

యూరియా దొరక్క ఇబ్బందులు పడుతున్న 71 లక్షల తెలంగాణ రైతుల కోసం తాము ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో పాల్గొనడం లేదని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి.రామారావు స్పష్టం చేశారు. ఉప రాష్ట్రపతి అభ్యర్థులు ఇద్దరూ ఎన్‌డిఎ, ఇండియా కూటముల ప్రతినిధులని, వారు వ్యక్తులుగా పోటీ చేయడం లేదన్నారు. కాంగ్రెస్,బిజెపి తెలంగాణ రాష్ట్ర రైతులను వేధిస్తున్నాయని, సతాయిస్తూ ప్రాణాలు తరువాయి 2లో

# ఎందుకు పాల్గొనదో బిఆర్‌ఎస్ చెప్పాలి

● జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వకపోవడంపై కారణాలు స్పష్టం చేయాలి
● ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి



ప్రజాపక్షం/హైదరాబాద్

భారత ఉపరాష్ట్రపతి ఎన్నికల ఓటింగ్‌లో బిఆర్‌ఎస్ ఎందుకు పాల్గొనడం లేదో, జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వకపోవడానికి కారణమేమిటలో స్పష్టమైన సమాధానం చెప్పాలని కాంగ్రెస్ ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. 'ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో నోటా లేదు మా వాటా లేదు' అని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అంటున్నారని, ప్రతిపక్షాల అభ్యర్థిగా పోటీ చేస్తున్న జస్టిస్ సుదర్శన్ రెడ్డి తరువాయి 2లో

# బిహార్ ఎస్‌ఐఆర్‌లో 12వ డాక్యుమెంట్‌గా ఆధార్‌ను ఆమోదించాల్సిందే

● ఎన్నికల సంఘానికి 'సుప్రీం' మార్గదర్శకాలు జారీ ● అయితే, ఆధార్ పౌరసత్వానికి ధ్రువీకరణ కాదని స్పష్టీకరణ

**న్యూఢిల్లీ :** త్వరలోనే అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న బిహార్‌లో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్‌ఐఆర్) కసరత్తులో ఓటర్ల జాబితాలో గుర్తింపును స్థాపించడానికి ఎన్నికల సంఘం (ఇసి) ప్రకటించిన ధ్రువీకరణ పత్రాల జాబితాలో ఆధార్‌ను తప్పకుండా 12వ పత్రంగా పరిగణనలోకి తీసుకోవాలని సుప్రీంకోర్టు సోమవారం ఎన్నికల సంఘానికి మార్గదర్శకాలు జారీ చేసింది. ప్రస్తుతం బిహార్‌లో ఎస్‌ఐఆర్‌కు సంబంధించి ఓటర్లు తమ గణన ఫారమ్‌లతో 11 ప్రతిపాదిత తరువాయి 12లో

# నేపాల్ యూత్ ర్యాలీ రక్తసిక్తం

## కాల్పుల్లో 19 మంది మృతి

సోషల్ మీడియా నిషేధంపై తీవ్ర వ్యతిరేకత

● దేశంలో పలు చోట్ల కర్ఫ్యూ
● 300 మందికి పైగా గాయాలు
● హోంమంత్రి రమేశ్ లేఖక్ రాజీనామా



**ఖాట్మండు:** నేపాల్ రాజధాని ఖాట్మండు న్యూ బనేశ్వర్‌లో సోమవారం సాయంత్రం వేలాదిమంది యువకులు,స్కూలు విద్యార్థులు నిర్వహించిన ర్యాలీపై పోలీసులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో మృతుల సంఖ్య 19కి చేరగా.. 300 మందికి పైగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలో అక్కడ కీలక రాజకీయ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. నేపాల్ హోంమంత్రి రమేశ్ లేఖక్ తన పదవికి రాజీనామా చేశారు. ఆ దేశ ప్రధాని కెపి శర్మ ఓలి అధికారిక నివాసంలో జరిగిన అత్యవసర భేటీలో రాజీనామా లేఖను ప్రధానికి అందజేసినట్లు సమాచారం. మరోవైపు, యువత నిరసనల నేపథ్యంలో ప్రభుత్వం పలు సోషల్ మీడియా యాప్‌లపై నిషేధం ఎత్తివేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు కూడా వార్తలు వస్తున్నాయి. సోషల్ మీడియాపై ప్రభుత్వం నిషేధం విధించడంతో జనరేషన్–జెడ్ (1990–2010మధ్యతరం) బ్యానర్‌పై విద్యార్థులు,యువకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తూ వీధుల్లోకి వచ్చారు. తక్షణం నిషేధం ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. పార్లమెంటు భవనంలోకి ప్రవేశించేందుకు విఫలయత్నం చేశారు. ఇతర నగరాలు,పట్టణాలలో కూడా ప్రదర్శకులపై పోలీసులు నీటిగొట్టాలను, బాష్పవాయువు,రబ్బరు బుల్లెట్లను ప్రయోగించారు. ఈ మరణాలపై ప్రభుత్వం ఎలాంటి అధికారిక ప్రకటనా తరువాయి 12లో





# తలసరి ఆదాయంలో తెలంగాణ అగ్రస్థానం : భట్టి

03


చలో చండీఘడ్





భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)
25వ కాంగ్రెస్
21-25 సెప్టెంబర్, 1925
చండీఘడ్ (పంజాబ్)


రాజకీయ పంథాను మలుపు తిప్పిన సిపిఐ 3కాంగ్రెస్ – 6వ పేజీలో



# ప్రపంచం
WORLD NEWS

## వాణిజ్య ఒప్పందం రద్దుచేసుకోండి

### భారత్‌–చైనాలకు నేపాల్ అధికారపార్టీ విజ్ఞప్తి

**ఖాట్మండు:** వాణిజ్యసంబంధాలను పునరుద్ధరించుకుంటూ ఇటీవల చేసుకున్న ఒప్పందాన్ని రద్దుచేసుకోవాలని భారత్‌–చైనా దేశాలకు నేపాల్ అధికారపార్టీ విజ్ఞప్తి చేసింది. లిపులేక్ కనుమ మార్గం ద్వారా భారత్‌–చైనాలు వాణిజ్యాన్ని పునరుద్ధరించుకోవాలని గతనెలలో ఒప్పందం చేసుకున్నాయి. నేపాల్ అధికారపార్టీ సిపిఎన్‌–యుఎంఎల్ దీనిని వ్యతిరేకించింది. లిపులేక్ కనుమ దారి తమదేశానికి చెందినదని నేపాల్ ప్రభుత్వం వాదించడం ప్రారంభించింది. ఐతే ఒప్పందం కుదిరిన వెంటనే నేపాల్ వ్యక్తం చేసిన అభ్యంతరాన్ని భారత్ ఖండించింది. అనేక తరాలుగా ఈ కనుమ మార్గంలో చైనా–భారత్ మధ్య వాణిజ్య సంబంధాలు కొనసాగుతున్నాయని, ఇటీవల కొన్ని కారణాలతో ఈ వాణిజ్యం ఆగిపోయిందని నేపాల్ ప్రభుత్వానికి భారత్ స్పష్టం చేసింది. ఐనప్పటికీ ఇప్పుడు నేపాల్ అధికారపార్టీ తాజాగా ఈ ప్రకటన చేసింది. 2020లో కూడా నేపాల్ ప్రభుత్వం తన రాజకీయ పటంలో లిపులేక్, కాలాపానీ,లింపియాధుర ప్రాంతాలను తనదేశ ప్రాంతాలుగా చూపించుకుని వివాదానికి తెరలేపింది.

## హమాస్‌కు ట్రంప్ తుది హెచ్చరిక



### బందీలను వదలకపోతే సమూల నిర్మూలన

**వాషింగ్టన్:** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ హమాస్ ఉగ్రవాదులకు తుది హెచ్చరిక జారీ చేశారు. మధ్యవర్తుల చర్చల ద్వారా పంపిన సందేశం ప్రకారం ఒప్పందానికి కట్టుబడాలని, అనుకున్న విధంగా బందీలను విడుదల చేయకపోతే హమాస్‌ను పూర్తిగా నిర్మూలిస్తామని ట్రంప్ సోమవారం తన సొంట్రూత్ సోషల్ మీడియా వేదికగా హెచ్చరించారు. తాము ప్రతిపాదించిన ఒప్పందాన్ని అంగీకరించడం తప్ప హమాస్‌కు మరోమార్గం లేదని ఆయన పేర్కొన్నారు. మరోవైపు ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజిమన్ నెతన్యాహూపై స్వదేశంలో తీవ్ర ఒత్తిడి పెరిగిపోవడంతో ఆయన కూడా బందీను విడుదల చేయాలని హమాస్‌కు విజ్ఞప్తి చేశారు. ఆయుధాలు వదిలిపెట్టేదిలేదని, సైన్యాన్ని వెనక్కు తరలించి రాజీ పడితేనే బందీలను విడుదల చేస్తామని హమాస్ కూడా తెగేసి చెప్పింది. ఇంకోవైపు గాజాసిటీలో ఐడిఎఫ్ దళాలు నగరంలో లోపలికి చొచ్చుకుని వెళుతున్నాయి. ప్రజలు దక్షిణప్రాంతంలోకి తరలివెళ్ళిపోవాలని సైన్యం హెచ్చరికలు చేస్తోంది. గడచిన మూడు రోజులుగా గాజాసిటీలో ఉన్న హైరైజ్ భవంతులను ఐడిఎఫ్ దళాలు క్షిపణులు, గగనతల దాడులతో నేలమట్టం చేస్తున్నాయి. హమాస్ ఇంటిలిజన్స్ విభాగం ఈ హైరైజ్ భవంతులు కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తోందని ఐడిఎఫ్ ఆరోపిస్తున్నది.

గాజాలో హమాస్‌వద్ద సజీవంగా ఉన్న ఇరవైమంది బందీలను విడుదల చేయించేందుకు ఆ సంస్థ ప్రతినిధులతో తాము చాలా ముమ్మరంగా లోతైన చర్చలు జరుపుతున్నామని డోనాల్డ్ ట్రంప్ గడచిన శుక్రవారం ప్రకటించారు. ట్రంప్ ప్రతినిధి స్టీవ్ విట్‌కాఫ్ పారిస్‌లో గురువారం ఖతార్ అధికారులను కలిశారు. హమాస్ ప్రతినిధులతో చర్చలు ఎంతవరకూ వచ్చాయో ఆ పురోగతిని సమీక్షించారు. ఖతార్,ఈజిప్టు దేశాలు హమాస్ ప్రతినిధులతో బందీల విడుదలకు మధ్యవర్తిత్వం చేస్తుండగా ట్రంప్ ఇజ్రాయెల్ తరపున మధ్యవర్తిత్వం చేస్తున్నారు.

# జెరూసలెంలో కాల్పులు :ఆరుగురు మృతి

### హమాస్ ప్రశంస : పోరు విస్తరించాలని పిలుపు... గుర్తు తెలియని వ్యక్తుల కోసం ఐడిఎఫ్ గాలింపు



**జెరూసలెం:** ఉత్తర జెరూసలెంలోని ఒక బస్‌స్టాప్ వద్ద గుర్తుతెలియని వ్యక్తులు కాల్పులు జరపడంతో ఆరుగురు మరణించారు. మరో 12 మంది తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఏడుగురి పరిస్థితి ప్రమాదకరంగా ఉందని ఇజ్రాయెల్ పోలీస్, ఎమర్జెన్సీ సహాయ సిబ్బంది తెలిపారు. అదేసమయంలో అక్కడ ఉన్న భద్రతాధికారి, మరో పౌరుడు వీరోచితంగా ఎదురు తిరిగి దాడికి పాల్పడిన వారిలో ఇద్దరిని హతమార్చారు. మిగిలినవారి కోసం సైన్యం గాలిస్తోంది. మృతుల్లో 30 ఏళ్ళ వయసువారు, 50 యేళ్ళ వయసువారు ఉన్నారు. ఘటన అనంతరం పదులసంఖ్యలో భద్రతా సిబ్బంది ఆ ప్రాంతానికి తరలివచ్చారు. ఉదయంపూట చాలా రద్దీగా ఉండే సమయంలో అదనుచూసి దుండగులు ఈ కాల్పు లు జరిపారు. ఇటీవలి నెలల్లో ఈ ప్రాంతంలో ఇలాంటి ఆకస్మిక దాడులు పెరిగాయి. గత ఏడాది అక్టోబరు నెలలో టెల్‌అవీవ్ ప్రాంతంలో భారీస్థాయిలో కాల్పులు జరిపి ఏడుగురిని చంపారు. గాజాలో యుద్ధం మొదలైనప్పటినుండీ ఇప్పటివరకూ ఈ ప్రాంతంలో 49 మంది ఇజ్రాయెలీ పౌరులు ఈ విధంగా కాల్పుల్లో మరణించారని ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. బస్‌స్టాప్‌లో రికార్డైన వీడియోలో కాల్పుల సందర్భంగా పదులసంఖ్యలో అక్కడ ఉన్న ప్రజలు తలోదిక్కుకూ భయంతో పరుగులు తీయ డం కనిపించింది. పలువురు గాయాలతో నేలకూలిపోయారు. ఆ ప్రాంతంలో తీవ్ర గందరగోళపరిస్థితి ఏర్పడింది. ఈ ఆకస్మిక ఘటనతో ప్రజలు ఉలిక్కిపడ్డారు. కాల్పుల బారిన పడినవారిలో నలుగురు అక్కడికక్కడే మరణించారు. ఇద్దరు వేరు వేరు ఆసుపత్రులలో చికిత్సపొందుతూ మరణించారు. ఇజ్రాయెల్ ప్రభుత్వం కాల్పు లు జరిపిన ఆగంతకులకోసం భారీ ఎత్తున గాలింపు చర్యలు చేపట్టింది. దీంతో హమాస్ స్పందించి హర్షం ప్రకటించింది. కాల్పులు జరిపిన వారిని వీరోచిత యోధులుగా, కథానాయకులుగా చిత్రీకరించింది. ఉత్తర జెరూసలెంలో, ఆక్రమిత ప్రాంతాలలో పాలస్తినా ప్రజలు తమ పోరాటాన్ని ఉద్ధృతం చేయాలని, మరింతగా విస్తరించాలని పిలుపు ఇచ్చింది. ఆక్రమిత జెరూసలెంలో ఇజ్రాయెల్ చేస్తున్న దారుణాలపై ప్రజలు స్వచ్ఛందంగా స్పందించారని, పోరు చేస్తున్నారని హమాస్ ఉగ్రవాద సంస్థ కొనియాడింది. ఐతే ఈ కాల్పుల ఘటనకు హమాస్ బాధ్యత వహించలేదు. గడిచిన 23 నెలలుగా గాజా వెస్ట్ బ్యాంక్, జెరూసలెం ప్రాంతాలలో ఇజ్రాయెల్ చేస్తు న్న దాడుల్లో 1200 మంది పాలస్తీనియన్లు మరణించారు. ప్రధానమంత్రి నెతన్యాహూ కాల్పులు జరిగిన రామోత్ జంక్షన్ ప్రదేశాన్ని సోమవారం మధ్యాహ్నం వెళ్ళారు. అక్కడే పాత్రికేయులతో మాట్లాడుతూ.. ఉగ్రవాదంపై సర్వశక్తులూ కూడదీసుకుని ఇజ్రాయెల్ ప్రభు త్వం అన్నిరంగాల ద్వారా బలమైన పోరాటం చేస్తోందని అన్నారు. మృతుల కుటుంబాలకు ఆయన తీవ్ర సం తాపం తెలియజేశారు. గాయపడినవారికి మంచి చికి త్స అందించాలని ఆదేశించారు. వారు త్వరగా కోలుకోవాలని ఆశించారు. కాల్పులకు పాల్పడిన ఇద్దరు వ్యక్తులకోసం ఇజ్రాయెల్ గ్రామాలను చుట్టుముడుతున్నామని, త్వరలో వారిని అరెస్టు చేస్తామని చెప్పారు. దుండగులు ఇద్దరూ రామల్లాకు ఆగ్నేయంగా ఉన్న ఖతన్నా, అల్ కుబైబా పట్టణాల నుండి వచ్చినట్లు గుర్తించామని చెప్పారు.

## రేపు ద.కొరియాకు కార్మికులు తరలింపు

**జార్జియా:** హ్యుండయ్ ప్లాంట్‌లో అరెస్టు చేసిన 300 దక్షిణ కొరియా కార్మికులు, ఉద్యోగులను బుధవారం స్వదేశానికి తిప్పిపంపుతారు. అమెరికా జార్జియా రాష్ట్రంలోని హ్యుండయ్ కంపెనీ ఎలక్ట్రిక్ వెహికిల్ బ్యాటరీ ప్లాంట్‌పై అక్రమ వలస కార్మికుల నిరోధక అధికారులు గడచిన గురువారం దాడి చేశారు. విజిటర్ వీసాలతో అక్రమంగా ప్లాంటులో పనిచేస్తున్న 475 మంది ఉద్యోగులను అరెస్టు చేశారు. వీరిలో 300 మంది దక్షిణ కొరియా దేశీయులే ఉన్నట్లు ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఐసిఇ) అధికారులు గుర్తించారు.అరెస్టుల విషయం తెలియగానే కొరియా ప్రభుత్వం రంగంలోకి దిగింది. ఆ దేశ విదేశాంగమంత్రి సోమవారం వాషింగ్టన్ చేరకున్నారు. ఇప్పటికే ఫోన్‌ద్వారా మంతనాలు జరిగాయి. ఈ సమస్యలో జోక్యం చేసుకుని పరిష్కరిస్తారని అధ్యక్షుడు ట్రంప్ కూడా హామీ ఇచ్చారు. ఫ్లోరిడాలోని అంతర్జాతీయ విమానాశ్రయం నుండి ఈనెల పదో తేదీన ఈ కార్మికులను తీసుకువెళ్ళేందుకు ఒక ఛార్టర్డ్ విమానాన్ని అక్కడి ప్రభుత్వం పంపుతోంది. అమెరికాలోని కీలక పరిశ్రమల్లో కొన్ని వందల బిలియన్ డాలర్లు పెట్టుబడులుగా పెడతామని హ్యుండయ్ కంపెనీ ట్రంప్ ప్రభుత్వానికి ఇటీవల భరోసా ఇచ్చింది. ఐతే స్వల్పకాలిక, తాత్కాలిక పర్యటనల వీసాలపై వచ్చి ఉద్యోగాలు చేయడానికి అమెరికా నిబంధనలను ఒప్పుకోవని అధికారులు చెప్పారు. స్వదేశీయులకు ఉద్యోగ రక్షణ చర్యల్లో భాగంగా ఈ దాడులు చేస్తున్నట్లు అధికారులు చెప్పారు.

## బిఆర్ఎస్ చెప్పాలి

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ బిడ్డ అని, న్యాయ కోవిదుడనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. హైదరాబాద్‌లో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీని బిఆర్ఎస్ పార్టీగా మార్చిన అనంతరం తెలంగాణకు సంబంధం లేకుండా పోయిందని, రాజకీయాలకు సంబంధం లేకుండా బిఆర్ఎస్ మారిందని విమర్శించారు. ఇంట్లో ఆడపిల్ల పంచాయితీ ఉందని, పైసల కోసం కొట్టుకుంటున్నారన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు గుండు సున్నా వచ్చిందని, తెలంగాణలో జరిగే ఎన్నికల్లోనూ ప్రజలు బి ఆర్ ఎస్‌కు ఓట్లు వేయొద్దని ఆయన ప్రజలను కోరారు.

గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీశైలం, నాగార్జునసాగర్ డ్యామ్‌లను ఏ విధంగా అయితే కట్టిందో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరో 50 నుంచి 100 ఏళ్ళు మూసీకి మంచినీళ్లకు ఇబ్బంది ఉండకూడదనే ఉద్దేశంతో మల్లన్నసాగర్ నుంచి సిఎం రేవంత్ రెడ్డి నీళ్లు తెస్తున్నారన్నారు. మల్లన్నసాగర్ నుంచి నీళ్లు తేవడం వల్లే రూ.7400 కోట్లు అయిందన్నారు. రూ.1100 కోట్లతోనే కొండపోచమ్మపల్లి నుంచి హైదరాబాద్ కు గోదావరి నీళ్లు తీసుకొద్దామని అనుకున్నామని, సిఎం రేవంత్ రెడ్డి హయంలో కొండపోచంపల్లి నుంచి కాకుండా మల్లన్న సాగర్ నుంచి రూ.7400 కోట్ల ఖర్చుతో నీల్లు తీసుకొస్తున్నారని కెసిఆర్ చెబుతున్నారని, అయితే కొండపోచంపల్లి 15 టిఎంసి సామర్థ్యం కాగా మల్లన్న సాగర్‌లో 50 టిఎంసి ల సామర్థ్యం ఉందని ఆయన స్పష్టం చేశా రు.

గతంలోనే చర్లపల్లిలో డ్రగ్స్ కంపెనీ ఉందని, గత పదేళ్లలో చర్యలు తీసుకోకపోవడం వల్ల విచ్చలవిడిగా డ్రగ్స్ దొరుకుతున్నాయన్నారు. సిఎంగా రేవంత్ రెడ్డి బాధ్యత తీసుకున్న అనంతరం డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపారన్నారు. ఆర్ ఎస్.ప్రవీణ్ కుమార్ చేసిన వాఖ్యలు ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. పోలీస్ అధికారిగా ఉండి, తన తోటి పోలీసులు నిర్వహిస్తున్న విధులను కించపరిచేలా ప్రవీణ్ కుమార్ మాట్లాడడం విచారకరమన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ స్వేచ్ఛగా దొరుకుతున్నాయని గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు బిఎస్పి నేతగా ప్రవీణ్ కుమార్ మీడియా సమావేశం పెట్టి విమర్శలు చేసిన విషయం మర్చిపోయారా? అని ప్రశ్నించారు. ఇపుడు ప్రవీణ్ కుమార్ పార్టీ మారి బిఆర్ఎస్ నాయకులను ప్రసన్నం చేసుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారన్నారు.

## వంద రోజుల్లో పూర్తిచేయాలి

(మొదటి పేజీ తరువాయి)

మాస్టర్ ప్లాన్ ను సిఎంకు అధికారులు వివరించారు. మేడారం మహాజాతర నాటికి భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఆలయాన్ని అభివృద్ధి చేయాలని సిఎం సూచించారు.

మేడారం అభివృద్ధికి సంబంధించి పలు డిజైన్లను సిఎం పరిశీలించారు.పూర్తిగా సహజసిద్ధమైన రాతి కట్టడాలతో నిర్మాణాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఎంట్రీ, ఎగ్జిట్, పార్కింగ్ వసతులు ఉండాలని అన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని జంపన్న వాగులో నీరు నిలిచేలా ఏరియాలవారీగా చెక్ డ్యామ్ ల నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులను సిఎం ఆదేశించారు. ఈ వారంలో మేడారంకు వచ్చి క్షేత్రస్థాయి పరిశీలన చేస్తానని తెలిపారు.ఇందుకు సంబంధించి ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. అలాగే బాసర జ్ఞాన సరస్వతీ దేవాలయ విస్తరణ, అభివృద్ధికి సంబంధించి కూడా పలు సూచనలు చేశారు. అన్ని దేవాలయాల అభివృద్ధికి సంబంధించి స్థానిక సెంటిమెంట్ ను వించడంతోపాటు, స్థానిక నిపుణులు, పూజారుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, దనసరి అనసూయ సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మ ణ్, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాస రాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**సంప్రదాయాలు ఉట్టిపడేలా చేయాలి: మంత్రి పొంగులేటి**

ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన గిరిజన జాతర, తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు అవసరమైన ఏర్పాట్లను యుద్ధప్రాతిపదికన చేపడతున్నామని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సిఎం సూచనల మేరకు సోమవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో పంచాయితీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కతో కలిసి మంత్రి పొంగులేటి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గిరిజన సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా గిరిజనుల మనోభావాలకు అనుగుణంగా ఆలయ ఆధునీకరణను చేపడుతున్నామని, ఈ పనులను ఈనెల 15వ తేదీ నుంచి ప్రారంభించి జనవరి మొదటి వారంలోగా పూర్తయ్యేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే మేడారం ఆలయాలకు సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పరిశీలించారని, మూడు నెలల వ్యవధిలో పనులు పూర్తయ్యేలా ఆదేశించారని తెలిపారు. వారం రోజుల్లో ముఖ్యమంత్రి గారు స్వయంగా క్షేత్రస్థాయి పరిశీలనకు వస్తున్నందున తగు ప్రణాళికలు, సమాచారంతో సిద్దంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమీక్షా సమావేశంలో సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదా య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రంగం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

కూడా ఎన్నికల్లో ఓటు వేయడానికి అర్హులు. రాజ్యసభలో ఆరు సీట్లు, లోక్‌సభలో ఒక సీటు ఖాళీగా ఉన్నందున ఎలక్టోరల్ కాలేజీ ప్రస్తుత బలం 781. దీనితో మెజారిటీ మార్కు 391గా ఉంది. ఎన్‌డిఎకు 425 మంది ఎంపిలు ఉండగా, ప్రతిపక్ష కూటమికి 324 మంది మద్దతు ఉంది. పాలక లేదా ప్రతిపక్ష కూటమిలో భాగం కాని రాజకీయ పార్టీలలో 11 మంది సభ్యులు ఉన్న వైఎస్ఆర్‌సిపి ఎన్‌డిఎ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని నిర్ణయించింది. తెలంగాణకు చెందిన బిఆర్ఎస్, ఒడిశాలోని బిజెడిలు ఓటింగ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాయి. రాధాకృష్ణన్ తమిళనాడుకు చెందిన భారతీయ జనతా పార్టీ (బిజెపి) సీనియర్ నాయకుడు. ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్‌గా ఉన్నారు. తెలంగాణకు చెందిన జస్టిస్ సుదర్శన్‌రెడ్డి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి. నక్సలైట్లను ఎదుర్కోవడానికి ప్రత్యేక పోలీసు అధికారులుగా నియమించబడిన శిక్షణ పొందిన గిరిజన యువకుల సమూహమైన సల్వా జుడుమ్‌ను చట్టవిరుద్ధం, రాజ్యాంగ విరుద్ధమని వంటి తీర్పులు సహా పలు కీలక తీర్పులిచ్చారు. అయితే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో సుదర్శన్‌రెడ్డి ఇచ్చిన సల్వా జుడుమ్ తీర్పు అంశం తీవ్రంగా ప్రచారం అయింది. 2011 తీర్పు ఛత్తీస్‌గఢ్‌లో మావోయిజంపై పోరాడటానికి చేసిన ప్రయత్నాలకు ఎదురుదెబ్బ అని హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. కాగా, ఎన్‌డిఎకు సంఖ్యా బలం ఉన్నప్పటికీ ఉప రాష్ట్రపతి ఎన్నికను ప్రతిపక్షాలు సైద్ధాంతిక యుద్ధంగా అభివర్ణించాయి. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఆదివారం ఒక వీడియో సందేశమిచ్చారు. పార్టీ విదేయతపట్ల కాకుండా దేశంపై ఉన్న ప్రేమతో తనకు ఓటు వేయాలని ఎంపిలను కోరారు. తనకు ఓటు వేయడం ద్వారా రాజ్యసభ ప్రజాస్వామ్యానికి నిజమైన దేవాలయంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇది కేవలం ఉపరాష్ట్రపతిని ఎన్నుకునే ఓటు మాత్రమే కాదని, భారతదేశ స్ఫూర్తికే ఓటు అని అన్నారు. ఆగస్టు 20న నామినేషన్ పత్రాలు దాఖలు చేసినప్పటి నుండి, రాధాకృష్ణన్ అన్ని రాష్ట్రాల ఎంపిలను బృందాలుగా కలుసుకుని ఎన్నికల్లో వారి మద్దతు కోరగా, సుదర్శన్‌రెడ్డి వివిధ రాష్ట్రాల్లో పర్యటించి ప్రతిపక్ష పార్టీల నాయకులను కలిశారు.

**ఓటింగ్‌కు బిజెడి, బిఆర్ఎస్ దూరం**

ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తమ పార్టీలకు చెందిన ఎంపిలు ఓటింగ్‌కు దూరంగా ఉంటారని బిఆర్ఎస్, బిజెడిలు సోమవారం ప్రకటించాయి. కాగా, జాతీయ స్థాయిలో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ, కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి రెండింటి నుండి 'సమాన దూరం కొనసాగించే' విధానంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని పార్టీ తెలిపింది. 'ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో పార్టీ ఎంపిలు ఓటు వేయకుండా ఉండాలని బిజెడి అధ్యక్షుడు నవీన్ పట్నాయక్ నిర్ణయించారు. పార్టీ సీనియర్ నాయకులు, రాజకీయ వ్యవహారాల కమిటీ (పిఎసి) సభ్యులు, శాసనసభ్యులను సంప్రదించిన తర్వాత ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు' అని బిజెడి ఎంపి సస్మిత్ పాత్రా భువనేశ్వర్‌లో విలేకరులకు తెలిపారు. తమ పార్టీ మొత్తం దృష్టి రాష్ట్ర అభివృద్ధి, 4.5 కోట్ల ప్రజలపైనే సారించిందని పాత్రా అన్నారు. ఈ పరిణామంపై కాంగ్రెస్, బిజెపి స్పందిస్తూ బిజెడి నిర్ణయం ఉపరాష్ట్రపతి పదవికి ఎన్‌డిఎ అభ్యర్థికి పరోక్షంగా సహాయపడుతుందని పేర్కొన్నాయి.

**యూరియ కష్టాలు బాధించినందువల్లే...**

తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతపై రైతుల 'వేదన'కు ప్రతీకగా ఉపరాష్ట్రపతి ఎన్నికలకు తమ పార్టీ దూరంగా ఉంటుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి. రామారావు చెప్పారు. కొరత సమస్యను పరిష్కరించడంలో కాంగ్రెస్, బిజెపి రెండూ విఫలమయ్యాయని ఆరోపించారు. కొరత ఎంతగా ఉందంటే, యూరియా కోసం క్యూలలో వేచి ఉన్న రైతుల మధ్య గొడవలు జరుగుతున్నాయని బిఆర్ఎస్ నాయకుడు అన్నారు. తాము ఉపరాష్ట్రపతి ఎన్నికకు దూరంగా ఉంటున్నామని, తమ ఎంపిలు ఓటింగ్‌లో పాల్గొనబోరని చెప్పారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో నోటా అందుబాటులో ఉంటే బిఆర్ఎస్ దానిని ఉపయోగించుకునే అవకాశం ఉందని ఆయన అన్నారు.

## పాల్గొనడం లేదు

(మొదటి పేజీ తరువాయి)

తీస్తున్నాయని, అందుకే ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తాము పాల్గొనడం లేదని వెల్లడించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంఎల్‌ఎలు జి.జగదీష్‌రెడ్డి, సుధీర్ రెడ్డి, కె.పి. వివేకానంద, కాలేరు వెంకటేష్, ముఠాగోపాల్, మాజీ మంత్రి సత్యవతిరాథోడ్, మాజీ ఎంపి మాలోతు కవితతో కలిసి కెటిఆర్ మాట్లాడారు. యూరియా కొరతపై 20 రోజుల క్రితమే తాము కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను అప్రమత్తం చేశామని, అయినప్పటికీ స్పందించలేదని, అందుకే ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తమ పార్టీ పాల్గొనవద్దని రైతుల పక్షాన తాము నిర్ణయం తీసుకున్నామన్నారు.

మహారాష్ట్ర పోలీసులు వచ్చి హైదరాబాద్‌లో రూ.12 వేల కోట్ల విలువ చేసే డ్రగ్స్‌ను పట్టుకుంటే తెలంగాణ పోలీసులు, ఇంటలిజెన్స్, ఈగిల్, హైడ్రాలు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. రూ.12 వేల కోట్ల డ్రగ్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌కు ముడుపులు ముట్టాయా? అందుకే తెలంగాణ పోలీసులు చూసీ చూడనట్టు వ్యవహరించారా అని ప్రశ్నించారు. పార్టీ ఫిరాయింపు ఎంఎల్‌ఎల విషయంలో పిసిసి అధ్యక్షుడు, కడియం శ్రీహరి అప్రూవర్‌లుగా మారి నేరాన్ని అంగీకరించార ని, అందుకే స్పీకర్ వెంటనే ఫిరాయింపు ఎంఎల్‌ఎలపైన వేటు వేయాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. పార్టీలో అన్ని చర్చించిన తర్వాతనే పార్టీ నుంచి సస్పెన్షన్ చేయాలని ఒక నిర్ణయం తీసుకున్నదని ఇంకా ఏముందని కవితనుద్దేశించి ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు.

**మల్లన్నసాగర్‌కు గోదావరి నీళ్లు ఎక్కడనుంచి వస్తున్నాయో చెప్పాలి**

కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగమైన మల్లన్నసాగర్ నుంచి మూసీకి గోదావరి జలాలను తీసుకువచ్చే పథకానికి శంకుస్థాపన చేసిన సిఎం రేవంత్ రెడ్డి, ఆ మల్లన్నసాగర్‌కు గోదావరి నీళ్లు ఎక్కడి నుంచే వస్తాయో చెప్పగలరా? అని ప్రశ్నించారు. కాళేశ్వరంను విఫలప్రాజెక్టుగా ప్రచారం చేసినందుకు రేవంత్‌తో సహా కాంగ్రెస్ నేతలంతా ముక్కు నేలకు రాసి తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కొండపోచమ్మ సాగర్ నుంచి హైదరాబాద్‌కు గోదావరి జలాలను తీసుకొచ్చేందుకు తమ హయాంలో రూ.1100 కోట్లతో అంచనాలను రూపొందిస్తే, ప్రస్తుతం రూ.7390 కోట్లకు అంటే ఏడు రెట్లు పెంచి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజాధనాన్ని లూటీ చేస్తోందని ఆరోపించారు.

రూ.16 వేల కోట్లతో పూర్తయ్యే మూసి సుందరీకరణ ప్రాజెక్టును కూడా రూ.1,50,000 కోట్లకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెంచితే, తాము హైదరాబాద్ ప్రజలతో కలిసి అడ్డుకున్నామని, అందుకే రూటు మార్చిన సిఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు విడతల వారీగా జనాల సొమ్మును దోచుకునేందుకే పథకాలను మొదలుపెట్టారని ఆరోపించారు. రూ.4 వేల కోట్లతో నిర్మించిన మేడిగడ్డ బరాజ్‌లో కేవలం రూ.250 కోట్లు మాత్రమే ఖర్చయ్యే ఏడవ బ్లాక్‌లోని మూడు పిల్లర్ల రిపేర్లను తమ సొంత డబ్బులతో చేస్తామని నిర్మాణ కంపెనీ ఎల్.అండ్. టి చెబుతుంటే, ఇక ప్రజాధనం ఎలా వృథా అవుతుందని కెటిఆర్ ప్రశ్నించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలోపెట్టుకుని కెసిఆర్ కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను డిజైన్ చేశారన్నారు.

హైదరాబాద్‌కు పూర్తిస్థాయిలో న్యాయం చేసేలా గోదావరి రింగ్ మేయిన్ ప్రాజెక్టును, మూసి సుందరీకరణ పూర్తి చేసేది చివరకు కెసిఆర్ ప్రభుత్వమేనని, మళ్లీ తామే అధికారంలోనికి వస్తామని కెటిఆర్ ధీమా వ్యక్తం చేశారు.

## మూసీకి గోదావరి

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వాల చొరవ వల్లే హైదరాబాద్ ప్రజల దాహం తీరుతుందన్నారు.

**మూసీ నది ప్రక్షాళన ఎందుకు జరగకూడదో చెప్పాలి..**

మూసీ నది ప్రక్షాళన ఎందుకు జరగకూడదో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. హైదరాబాద్‌కు 20 టిఎంసిల గోదావరి జలాలను తరలించబోతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇందులో 16 టిఎంసిలు హైదరాబాద్ తాగునీటి అవసరాలకు, మిగిలిన 4 టిఎంసిలు మూసీ నది ప్రక్షాళనకు వినియోగించనున్నట్లు తెలిపారు. కాలుష్యమయమైన మూసీతో నల్లగొండ జిల్లా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తన పాదయాత్ర సమయంలో ఆ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మూసీని ప్రక్షాళన చేస్తామని హామీ ఇచ్చారు. సమస్యలు ఎదురైనా సమన్వయంతో ముందుకు వెళుతున్నామని అన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతోందని ముఖ్యమంత్రి అన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా ఈ పథకాన్ని పూర్తిచేస్తామని సిఎం తెల్చి చెప్పారు.

**త్వరలో మహారాష్ట్ర సిఎంను కలిసి తుమ్మిడి హట్టి ప్రాజెక్టుపై చర్చిస్తా...**

త్వరలో మహారాష్ట్ర సిఎంను కలిసి తుమ్మిడి హట్టి దగ్గర ప్రాజెక్టు నిర్మాణంపై చర్చిస్తామని చెప్పారు. తుమ్మిడి హట్టి దగ్గర 150 మీటర్ల ఎత్తులో ప్రాజెక్టు కట్టి తీరుతామన్నారు. రంగారెడ్డి, వికారాబాద్, చేవేళ్లకు సాగునీరందిస్తామన్నారు. శ్రీపాద ఎల్లంపల్లి నుంచే గోదావరి జలాలను హైదరాబాద్‌కు తరలిస్తున్నామని, కొంద రు మల్లన్నసాగర్ అని మాట్లాడటం సరికాదని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. చేవెళ్లలో వైఎస్ రాజశేఖర రెడ్డి ప్రారంభించిన ప్రాణహితచేవెళ్ల ప్రాజెక్టును కాసుల కక్కుర్తితో ఆపేశారని విమర్శించారు. దీనివల్ల చేవెళ్ల, తాండూరు, పరిగి ప్రాంతాలకు సాగునీరు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం తమ్మిడిహెట్టి దగ్గర ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును నిర్మించి ఆదిలాబాద్, రంగారెడ్డి జిల్లాల రైతులకు సాగునీరు అందిస్తుందని హామీ ఇచ్చారు. పదేళ్లు అధికారంలో ఉన్న కెసిఆర్ హైదరాబాద్‌కు తాగునీళ్లు అందించాలని ఎందుకు ప్రయత్నించలేదని ప్రశ్నించారు.

**హైదరాబాద్‌కు తాగునీరు అందించిన ఘనత నిజాం సర్కార్, కాంగ్రెస్ ప్రభుత్వాల కృషి**

ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌లను 1908లో నాటి నిజాం ప్రభుత్వం నిర్మించిందన్నారు. హైదరాబాద్ ప్రజలను వరదల నుంచి కాపాడిందని, వందేళ్లకు పైగా ఈ నగరానికి తాగునీరు అందుతుందంటే దానికి కారణం వారి దూరదృష్టే అని కొనియాడారు. హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వాల కృషి ఎంతో ఉందని గుర్తుచేశారు. 1965లో మంజీరా నది నుంచి, 2002లో కృష్ణా నది నుంచి మూడు దశల్లో నగరానికి తాగునీరు అందించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని వివరించారు. పిజెఆర్ పోరాటంతోనే హైదరాబాద్‌కు మంజీరా నీళ్లు వచ్చాయని తెలిపారు. గోదావరి జలాల తరలింపునకు సంబంధించిన ప్రాజెక్టును కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రారంభించిందని, అయితే కొందరు దాన్ని తమ ఖాతాలో వేసుకునేందుకు ప్రయత్నించారని విమర్శించారు. వైఎస్ఆర్ హయాంలో 2002లో శ్రీపాద ఎల్లంపల్లి నుంచి కృష్ణా జలాలను హైదరాబాద్‌కు తీసుకొచ్చారన్నారు. నగరానికి మంచి నీళ్లు ఇవ్వాలన్న ఆలోచన చేసింది నిజాం తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వాలే అన్నారు.

**అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలి..**

ప్రపంచ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. డిసెంబర్ 9న తెలంగాణ రైసింగ్2047 విజన్ డాక్యుమెంట్‌ను తెలంగాణ సమాజానికి అంకితం ఇవ్వనున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ పై కోపం ఉంటే తనతో కొట్లాడాలి కానీ అభివృద్ధికి అడ్డు పడొద్దని సూచించారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా తమ ప్రభుత్వం వాటిని తిప్పికొడుతుందన్నారు. కలిసి రావాలని, కడుపుల విషయం పెట్టుకోవద్దన్నారు. ఇది ఇందిరమ్మ రాజ్యం, పేదలకు న్యాయం జరిగే రాజ్యం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శాఖ కార్యదర్శి డాక్టర్ కె.ఇలంబర్తి, జల మండలి ఎం.డి. అశోక్ రెడ్డి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

శాఖ ప్రధాన కార్యాలయం జలసౌధలో సోమవారం ప్రాజెక్టుల పురోగతిని నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం చేవెళ్లప్రాణహితను కొనసాగిస్తామన్నారు. సమ్మక్క సారక్క ప్రాజెక్టుకు సంబంధించిన ఈ నెల 23న ఢిల్లీలో జరిగే కేంద్ర జలవనరుల సంఘం సమావేశానికి హాజరై నీటి కేటాయింపులతోపాటు టెక్నికల్ అడ్వైజరీ కమిటీ (టిఎసి) అనుమతులతోపాటు ఛత్తీస్‌ఘడ్ ప్రభుత్వ అమనుమతులు కూడా తీసుకోవాలని ఆయన సూచించారు. సీతారాం సాగర్, మోడికుంట వాగు, చనాకా, కొరాట డిస్ట్రిబ్యూటరీ సిస్టంతో పాటు చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుల నిర్మాణాలకు కావాల్సిన నిధులను కేంద్రం విడుదలచేసేవిధంగా ప్రతిపాదనలు సిద్ధంచేసి పంపాలన్నారు. కృష్ణా జలాల వివిధ ట్రిబ్యునల్(కెడబ్ల్యూడిటి)కి సంబంధించి సుప్రీంకోర్టులో ఈ నెల 23,25 తేదీల్లో వాదనలు ఉన్నందున అంతకు ముందే సుప్రీంకోర్టు న్యాయవాది సి.ఎస్.వైద్యనాథ్ తో చర్చించనున్నమని తెలిపారు. మేడిగడ్డ,అన్నారం,సుందిళ్ళ బ్యారేజ్ లను పునరుద్ధరణ ఎన్‌డిఎస్ఎ సూచనాలకు అనుగుణంగా పనులు ముందుకు సాగుతాయని, అదే సమయంలో ఐఐటి వంటి సంస్థలతో నిర్మాణానికి సంబంధించిన అంశాలను పరీక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు.కొడంగల్‌నారాయణపేట ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ ను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.అదే విధంగా డిండి,ఎస్.ఎల్.బి.సి,పెండ్లి పాకల, నక్కలగండి ప్రాజెక్టుల భూసేకరణను వేగవంతం చేయాలన్నారు. జూరాల ప్రాజెక్టు బ్రిడ్జిపై రోజు రోజుకు ట్రాఫిక్ రద్దీ పెరుగుతున్న దృష్ట్యా ప్రత్యామ్నాయంగా బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి అక్కడి ప్రజాప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయాలని చెప్పారు. వచ్చే మంత్రివర్గ సమావేశానికి ముందే దేవాదుల ప్యాకేజ్3,6 పనుల పురోగతి పై నివేదిక సమర్పించాలని ఆయన చెప్పారు.

ఎస్‌ఎల్‌బిసి పను ల పునరుద్ధరణకు గాను టన్నెల్ సమీపం లో హెలిబోర్న్ ఏరియల్ మాగ్నెటిక్ సర్వే ఏర్పాట్లును మంత్రివీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. దేశంలో తెలంగాణా ప్రభుత్వం మొట్ట మొదటిసారిగా చేపట్టిన రిజర్వాయర్ లలో పూడిక తీత పనులపై పూర్తి స్థాయిలో ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.ఇప్పటికే మిడ్ మానేరు, కడెం రిజర్వావాయర్ లలో పనులు మొదలుపెట్టామని ప్రస్తుతం జూరాల, నాగార్జున సాగర్, ఎస్ఆర్ఎస్‌పి నిజాం సాగర్, హుస్సేన్ సాగర్ తదితర ప్రాజెక్టులలో పూడిక తీత పనులు ప్రారంభించ బోతున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పుడు చేపట్టిన పూడిక తీత పనుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి రూ.500 కోట్ల రాబడి ఉంటుందని రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించినట్లయితే ప్రభుత్వానికి రూ. 3వేల కోట్ల నుండి రూ.4వేల కోట్ల వరకు పెరుగుతుందన్నారు. నీటిపారుదల శాఖల్లో మూడు దశాబ్దాల సుదీర్ఘ విరామం అనంతరం పదోన్నతుల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశామని, పదోన్నతులు పొందిన వారికి ఈ నెల 14న జలసౌధ లో అభినందన సభ నిర్వహించనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.



# జనరల్
STATE & REGIONAL NEWS

## ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బిఆర్ఎస్ వైఖరి ఆత్మహత్యాసదృశ్యం
### డాక్టర్ కె.నారాయణ

హైదరాబాద్ : ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న దేశ ఉపరాష్ట్రపతి పదవికి జరుగుతున్న ఎన్నికలలో బిఆర్ఎస్ తటస్థ వైఖరి తీసుకోవడం అత్యంత విచారకరమని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ వ్యాఖ్యానించారు. ఈ నిర్ణయం తెలంగాణ ప్రజలను మోసం చేయడమే అవుతుందని విమర్శించారు. తెలంగాణ బిడ్డ జస్టిస్ సుదర్శన్ రెడ్డి ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి సహకరించిన వ్యక్తి అని, అనేక చారిత్రాత్మక తీర్పులు ఇచ్చిన న్యాయకోవిదుడు అని అన్నారు. అలాంటి వ్యక్తి ఉపరాష్ట్రపతి పదవికి పోటీ చేస్తుంటే తటస్థంగా ఉండడమంటే బిఆర్ఎస్‌కు ఆత్మహత్యాసదృశ్యమే అవుతుందని నారాయణ విమర్శించారు. ఏ తెలంగాణ పేరు చెప్పి, ప్రజల సెంటిమెంట్‌ను ఉపయోగించుకొని కెసిఆర్ రెండుసార్లు సిఎం అయ్యారని, అలాంటిది తెలంగాణ బిడ్డకు ఓటు వేయకుండా గైర్హాజరవడమంటే తెలంగాణ ప్రజల విశ్వాసాన్ని ధ్వంసం చేయడమే అవుతుందన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో
# సురవరం కృషి చిరస్మరణీయం




### తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్
### చంద్ర రాజేశ్వరరావు (సిఆర్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో సురవరం సంస్మరణ సభ
### ఎన్ఆర్ఆర్ సెంటర్‌లో లైబ్రరీకి సురవరం పేరు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమాన్ని సిపిఐ సొంతం చేసుకోవడం ద్వారా ప్రత్యేక రాష్ట్ర చరిత్ర పుట్టల్లో సిపిఐకి ఎప్పటికీ ప్రత్యేక స్థానం ఉంటుందని, ఇందులో కమ్యూనిస్టు అగ్రనాయకులు సురవరం సుధాకర్‌రెడ్డి కృషి మరవలేనిదని తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ అన్నారు. చంద్ర రాజేశ్వరరావు (సిఆర్) ఫౌండేషన్ ఫర్ సోషల్ ప్రోగ్రెస్ గౌరవ సలహాదారు సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ సిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ కొండాపూర్‌లోని నీలం రాజశేఖర రెడ్డి పరిశోధనా కేంద్రంలో గల ఇంద్రజిత్ గుప్తా హాల్‌లో జరిగింది. సిపిఐ జాతీయ కార్యదర్శి, సిఆర్ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ కె.నారాయణ అధ్యక్షతన జరిగిన సభకు డాక్టర్ రియాజ్, సిఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు ముప్పాళ నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పల్లా వెంకట రెడ్డి, మాజీ ఎంఎల్‌సి పి.జె.చంద్రశేఖర రావు, కోశాధికారి వి.చెన్నకేశవరావు, సురవరం సుధాకర్‌రెడ్డి సతీమణి డాక్టర్ బి.వి.విజయలక్ష్మి ప్రసంగించారు. ఈ సందర్భంగా నీలం రాజశేఖరరెడ్డి రిసెర్చ్ సెంటర్‌లో గ్రంథాలయానికి సురవరం గ్రంథాలయంగా నామకరణం చేస్తూ ఏర్పాటు చేసిన లోగోను సురవరం ప్రతాప రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ఆవుల మంజులత ఆవిష్కరించగా, గ్రంథాలయాన్ని డాక్టర్ రియాజ్ ప్రారంభించారు. అనంతరం డాక్టర్ రియాజ్ మాట్లాడుతూ సురవరం సుధాకర్‌రెడ్డి లాంటి గొప్ప నాయకుడి పేరుతో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని తాను ప్రారంభించే అవకాశం రావడంతో తన జీవితంలో గొప్ప మైలు రాయి అని, మరిచిపోలేని అనుభూతి అన్నారు. తన చిన్నతనంలో సిపిఐ నేత నల్లమల గిరిప్రసాద్ ఉపన్యాసం తనపై చెరగని ముద్ర వేసిందని, విద్యార్థి దశలోనే తాను ఆర్ఎస్‌యులో పనిచేశానని తెలిపారు. సిపిఐ ఆధ్వర్యంలో నాడు సోవియట్ భూమి పత్రిక వచ్చేదని దానిని చూసిన ప్రతిసారి భూతల స్వర్గమైన ఆ దేశం భూభాగంపై ఎనాటికైనా అడుగు పెట్టాలనే కోరిక బలంగా ఉండేదన్నారు. ఆలాంటి సోవియట్ యూనియన్ పతనం మానవ నాగరికతలోనే ఓ పెద్ద విషాదమని, ఆ దేశం విచ్ఛిన్నం కాకపోయి ఉంటే ప్రపంచానికే ఆదర్శంగా ఉండడంతో పాటు భారతదేశానికి ఒక స్ఫూర్తిగా నిలిచేదని ఆయన పేర్కొన్నారు. ప్రగతిశీల శక్తులే సమాజాన్ని ముందుండి నడిపిస్తాయని, అయితే వాటిని అస్థిత్వఉద్యమాలు గుర్తించడంలో పూర్తిగా విఫలమైయ్యాయన్నారు. కగార్ అపరేషన్‌కు వ్యతిరేకంగా సిపిఐ మొట్ట మొదటిగా గళమెత్తడం, ఇది దేశ వ్యాప్తంగా కొంత ప్రభావం చూపిందని ఆయన పేర్కొన్నారు. డాక్టర్ నారాయణ మాట్లాడుతూ... సురవరం సుధాకర్ రెడ్డి ఆదర్శవంతమైన కమ్యూనిస్టు నేత అని, దేశ రాజకీయాలలోనే కాకుండా విద్యార్థి, యువజన నాయకుడుగా అంతర్జాతీయ రాజకీయాల్లో సైతం ప్రత్యక్షంగా పాల్గొనడమే కాకుండా క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. సుధాకర్‌రెడ్డి ఎంత సౌమ్యుడో, రాజకీయ, సైద్ధాంతిక అంశాల్లో అంత నిక్కచ్చిగా ఉండేవారన్నారు. ముప్పాళ నాగేశ్వరరావు మాట్లాడుతూ సుధాకరరెడ్డి అంటే ఓ విజ్ఞాన గని అని కొనియాడారు. ఆయనకు ప్రతి అంశం పట్ల అవగాహన ఉండేదని, ఎప్పుడు ఏమి మాట్లాడినా వాస్తవికంగా శాస్త్రీయంగా మాత్రమే ఉండేదన్నారు. దేశవ్యాప్తంగా సురవరం సుధాకర్‌రెడ్డి తన ప్రసంగాల ద్వారా లక్షలాది మందిని ఆకట్టుకోవడం ద్వారా వేలాది మందిని కమ్యూనిస్టులను తయారు చేశారని, అందులో తాను కూడా ఒక్కడినని పేర్కొన్నారు. పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ సువరం సుధాకర్‌రెడ్డి జీవితం మొత్తం తెరిచిన పుస్తకమన్నారు. ఆయన ఓ ఆదర్శవంతుడు, మేధావులలో మేధావి, సామాన్య కార్యకర్తలలో ఓ కార్యకర్తగా ప్రతి ఒక్కరితో కలిసిపోయే మానవతావాది అని కొనియాడారు. పార్లమెంట్ సభ్యులుగా ఆయన అనేక కుంభకోణాలను వెలుగులోకి తీసుకువచ్చారన్నారు. దేశవ్యాప్తంగా జాతీయ ఉపాధి హామీ పథకం రూపకల్పనలో సురవరం సుధాకర్‌రెడ్డి కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ మాట్లాడుతూ ప్రజా సంఘాల నిర్మాణం, ఉద్యమాల్లో సురవరం సుధాకర్‌రెడ్డి కృషి ఎప్పటికీ మరవలేనిదన్నారు. ప్రజా సంఘాలే పార్టీకి పట్టు కొమ్మలని భావించే ఆయన అవి స్వతంత్రంగా బలోపేతం అయ్యేందుకు అందించే సహాయ సహకారాలు చాలా నిర్మాణాత్మకంగా ఉండేవని చెప్పారు. డాక్టర్ బి.వి.విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలతోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని సురవరం సుధాకర్‌రెడ్డి బలంగా విశ్వసించే వారన్నారు. సుధాకర్ రెడ్డి నిత్యం అధ్యయశీలుడన్నారు. అలాంటి వ్యక్తి పేరుతో గ్రంథాలయం ఏర్పాటు చేయడం సముచితమని నిర్ణయమన్నారు. జోత్సభట్ల కల్పన, డాక్టర్ కె.ప్రతిభా, డాక్టర్ కె.రజని, ఎబికె.ప్రసాద్, నర్సారెడ్డి, పూర్ణచందర్‌రావు, చంద్రకాంత్, తమ్మారెడ్డి భరద్వాజ, రమేశ్‌బాబు ఆవుల మంజులత, పి.ప్రేమ్ పావని సురవరం సుధాకర్‌రెడ్డితో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

# ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసేది కమ్యూనిస్టులే

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు
### పేదల పట్ల కమ్యూనిస్టులకు ఎంతో అంకితభావం : వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు
### హనుమకొండలో ఘనంగా సురవరం సంస్మరణ సభ




**ప్రజాపక్షం/హనుమకొండ :** ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసేది కమ్యూనిస్టులేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్‌లో సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ పార్టీ హనుమకొండ, వరంగల్ జిల్లా కార్యదర్శులు కర్రె బిక్షపతి, షేక్ బాష్ మియా అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ నిత్యం ప్రజా జీవితంలో ఉండే కమ్యూనిస్టులకు ఎలాంటి మచ్చ ఉండని నిస్వార్థ పరులని, సురవరం, సీతారాం ఏచూరి, గద్దర్ లాంటి వారు మరణించినప్పుడు ప్రజలు నీరాజనాలు పలికారని అన్నారు. త్యాగాలకు, పోరాటాలకు నిలయం కమ్యూనిస్టు పార్టీ అని, అందుకే వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్నా నేటికీ ప్రజల గుండెల్లో నిలిచి ఉందన్నారు. ఎన్నికలు ధన ప్రవాహంగా మారిపోయినా, మతోన్మాద శక్తులు ప్రజలను విభజిస్తున్నా వాటికి ఎదురొడ్డి సిపిఐ నిలబడిందన్నారు. అలాంటి వారికి ఎర్రజెండా అంటే భయమని, దేశంలో కమ్యూనిజాన్ని లేకుండా చేయాలనుకుంటున్నారని అన్నారు. ఈ నెల 11 నుండి 17 వరకు నిర్వహిస్తున్న తెలంగాణా సాయుధ పోరాట వార్షికోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ కమ్యూనిస్టులు బడుగు, బలహీన వర్గాల కోసమే పోరాడుతారని, పేద ప్రజల పట్ల కమ్యూనిస్టులకు ఎంతో అంకితభావం ఉంటుందని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం, హక్కుల సాధనలో కమ్యూనిస్టులు ముందుంటారని అన్నారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి లేని లోటు వామపక్షాలతో పాటు ప్రజలకు తీరని లోటు అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కార్పొరేట్ వర్గాల కోసమే పనిచేస్తున్నదని అన్నారు. దేశంలో భవిష్యత్తు కమ్యూనిస్టులదేనని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, సీనియర్ నాయకులు టి.వెంకట్రాములు, మేకల రవి, సిరబోయిన కరుణాకర్, పంజాల రమేష్, ఆదరి శ్రీనివాస్, సయ్యద్ వలి ఉల్లా ఖాద్రి, టి.విశ్వేశ్వర్ రావు, పల్లె నర్సింహా, మండ సదాలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, నాయకులు పనాస ప్రసాద్, దండు లక్ష్మణ్, సిపిఎం నాయకులు ఆరూరి కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి కళాకారుల పాటలు ఉత్తేజ పరిచాయి.

## పార్టీ ఫిరాయింపులకు ఆజ్యం పోసింది బిఆర్ఎస్సే
### 'మీడియా'తో కూనంనేని సాంబశివరావు

రాష్ట్రంలో పార్టీ ఫిరాయింపులకు ఆజ్యం పోసింది బిఆర్ఎస్సేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. హనుమకొండలో ఆయన మీడియాతో మాట్లాడుతూ పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాల్సిందేనని అన్నారు. ఏ పార్టీ వారయినా పార్టీ మారగానే సభ్యత్వం రద్దు చేయాలని, ఇందుకు పార్టీ ఫిరాయింపుల చట్టంలోనే మార్పులు రావాలని సూచించారు. అలాగే కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై నిష్పక్షపాతంగా విచారణ జరపాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సీబీఐపై నమ్మకం పోయిందని, కేంద్రం కనుసన్నల్లో కాకుండా సీబీఐ నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు.

# తలసరి ఆదాయంలో తెలంగాణ అగ్రస్థానం




### డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తలసరి ఆదాయంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే (ప్రతి వ్యక్తి ఆదాయంలో రూ.3.87 లక్షలతో) అగ్రస్థానంలో నిలిచిందని, కర్నాటక, హర్యానాను అధిగమించి, ఐదు సంవత్సరాల తర్వాత తొలిసారి అగ్రస్థానాన్ని సాధించిందని డిప్యూటీ సిఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. వ్యవసాయం పరిశ్రమలు, సేవా రంగం స్థిరమైన వృద్ధితో మొత్తంగా తెలంగాణ రాష్ట్రం భారతదేశంలోనే అత్యంత చురుకైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా నిలుస్తూ, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందన్నారు. వార్షిక రుణ ప్రణాళికలో మొదటి త్రైమాసికలో 33.64 శాతం సాధించడం అభినందనీయ మన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు, స్వయం ఉపాధి పథకాలకు, వ్యవసాయ అనుబంధ రంగాలకు విరివిగా రుణాలు ఇవ్వాలని బ్యాంకర్లకు సూచించారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో సోమవారం జరిగిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ రైసింగ్‌లో బ్యాంకర్ల పాత్ర ఉందన్నారు. 2025–26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో బ్యాంకులు ప్రాధాన్య రంగ రుణాల విభాగంలో మంచి ఫలితాలు సాధించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రం నిరంతరం అధిక సిడి రేషియోను కొనసాగించడం గర్వకారణమని, ఈ త్రైమాసికంలో ఇది 126.50 శాతంగా ఉన్నదన్నారు. తెలంగాణ దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఒకటిగా ఉన్నదని, పరిశ్రమలు, వ్యవసాయం, సేవా రంగాల్లో బలమైన వృద్ధితో పాటు, అనేక అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తుందని భట్టి వివరించారు. వ్యవసాయ రంగాన్ని ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా భావించి, పలు పథకాలను అమలు చేస్తోందని, అర్హులైన రైతులకు రూ.2 లక్షల వరకు పంట రుణ మాఫీ, రైతు భరోసా, కొన్ని పంటలకు బోనస్, ప్రధానమధ్య తరహా సాగునీటి ప్రాజెక్టులు, వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ లాంటివి ఉన్నాయన్నారు. తద్వారా వ్యవసాయం, అనుబంధ రంగాల వాటా పెరుగుతోందన్నారు. రైతుల కోసం ఇచ్చిన హామీని నిలబెట్టి సిఎల్‌డబ్ల్యు 2024 పథకం కింద అర్హులైన వారికి రుణమాఫీని తక్కువ సమయంలోనే అమలు చేసి చరిత్ర సృష్టించామని ఆయన తెలిపారు. గణనీయ సంఖ్యలో కిసాన్ క్రెడిట్ కార్డు ఖాతాలను పునరుద్ధరించి, రైతులకు నిధులు విడుదల చేశామని, పంట ఉత్పత్తి, ముఖ్యంగా వరి ఉత్పత్తి పెరగడంతో, తెలంగాణ ఎఫ్‌సిఐకి వరి సరఫరా చేసే ప్రధాన రాష్ట్రాలలో ఒకటిగా తెలంగాణ ఎదుగుతోందని అన్నారు. రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అవసరమైన సహకారం అందిస్తోందన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాల మహిళలను సాధికారత కల్పించేందుకు, ఆదాయ సృష్టి చేసే కార్యకలాపాలకు బ్యాంకులు మరింత రుణ సహాయం అందిచాలని సూచించారు. వ్యాపారానికి అనుకూలమైన, సృజనాత్మక విధానాలు, ప్రభుత్వ చొరవతో రాష్ట్రంలో పెట్టుబడులు పెరిగి, పరిశ్రమల వృద్ధి, ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయన్నారు. ఎంఎస్ఎంఇ రంగం రాష్ట్రంలో అత్యధిక ఉపాధి అవకాశాలు కల్పించే రంగాలలో ఒకటని, సిజిటిఎంఎస్ఇ (క్రెడిట్ గ్యారెంటీ ట్రస్ట్ ఫర్ మైక్రోస్మాల్ ఎంటర్‌ప్రైజెస్) కవరేజ్, వర్కింగ్ క్యాపిటల్ రుణాలను పెంచాలని సూచించారు.

**రైతుల రుణాల విషయంలో మానవీయ కోణంలో ఆలోచించండి :**
వ్యవసాయ రుణాలు ఇచ్చే విషయంలో బ్యాంకర్లు మానవీయ కోణంలో ఆలోచన చేయాలని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క సూచించారు. రుణం కావాలంటే ఆస్తులు తాకట్టు పెట్టాలని, బ్యాంకుల్లో డబ్బులు డిపాజిట్ చేయాలని బ్యాంకర్లు ఒత్తిడి చేయడం సరైనది కాదని సూచించారు. ప్రభుత్వ ఆలోచనలను దృష్టిలో పెట్టుకొని రైతులకు సకాలంలో, పెద్ద ఎత్తున బ్యాంకర్లు రుణాలు ఇవ్వాలన్నారు. రైతుల పక్షాన రైతు రుణమాఫీ, రైతు భరోసా పేరుతో రూ. 30 వేల కోట్లను బ్యాంకులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించడం బ్యాంకింగ్ రికవరీ చరిత్రలో ఇదొక రికార్డు అని అన్నారు. రాష్ట్రంలో మొదటి సంవత్సరంలో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నామని, ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఐదు లక్షల రూపాయాలు ఖర్చు చేస్తోందని, ఇందిరమ్మ లబ్ధిదారులకు కూడా రుణాలు ఇవ్వాలని బ్యాంకర్లను కోరారు. స్వయం ఉపాధి పథకాల ద్వారా లబ్ధి పొందాలని ఆశిస్తున్న యువకుల పట్ల బ్యాంకర్లు సానుకూల దృక్పథంతో వ్యవహరించాలన్నారు.

# కాంగ్రెస్ బిసిలను మోసం చేస్తోంది



**ప్రజాపక్షం/హైదరాబాద్:** కామారెడ్డి బిసి డిక్లరేషన్‌ను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలను మోసం చేస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. బిసిలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా మోసం చేస్తోందన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకు అనుసరించాల్సిన వ్యూహాలపై హైదరాబాద్, బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో పలు బిసి సంఘాల నాయకులతో కల్వకుంట్ల కవిత భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఇంతవరకు తెలంగాణ బిసిల రిజర్వేషన్ల అంశాన్ని పార్లమెంట్‌లో ఎందుకు ప్రస్తావించలేదో ప్రజలకు వివరణ ఇవ్వాలన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కవిత డిమాండ్ చేశారు.


తెలంగాణ ప్రభుత్వము

FORM - VII

జిల్లా కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెం

(చూడుము సబ్ రూల్ 1 రూల్-25, సెక్షన్ - 19(1) చట్టము-30/2013)

రూఢీ ప్రకటన

| | |
|---|---|
| రెవిన్యూ డివిజనల్ అధికారి, భద్రాచలం మరియు భూసేకరణ అధికారి సీతమ్మ సాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్ట్: ఆర్.సి.నెం.సి /146/2023 | తేది: /05/2025 |
| జిల్లా కలెక్టర్ భద్రాద్రి కొత్తగూడెం గారి ఉత్తర్వులు : G/1301/2023 | తేది: 23/05/2025 |
| భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాజ పత్రము నెం : B3/14/2025 | తేది: 23/05/2025 |

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం జెట్టిగూడెం (జెడ్) గ్రామ పరిధిలో, ఈ దిగువ షెడ్యూలులో నిర్దిష్ట పరిచిన సుమారు **ఎ.9.13 గుంటలు** లేదా తక్కువగా విస్తీర్ణం గల భూమి ప్రజా ప్రయోజనములకై అనగా సీతమ్మ సాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్ట్ నిర్మించడం కొరకు జిల్లా కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వారి భూ సేకరణ చట్టం, 30/2013 ప్రకారం సేకరించుటకు నిర్ణయించినారు.

పైన తెలిపిన సీతమ్మ సాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్ట్ నిర్మించడం కొరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం జెట్టిగూడెం (జెడ్) గ్రామంలో కొలతలు వేసిన సుమారు **ఎ.9.13 గుంటలు** లేదా ఎక్కువ / తక్కువ కలిగిన భూమిని తీసుకొనబడినవారి యొక్క వివరములు ఈ క్రిందనుదహరించబడినవి.

షెడ్యూల్

గ్రామం : జెట్టిగూడెం (జడ్) మండలం: చర్ల జిల్లా: భద్రాద్రి కొత్తగూడెం

| క్ర. సం. | | | | | | | ఆసక్తిగల వ్యక్తి మరియు చిరునామా: పట్టాదారుని పేరు | | అనుభవదారుని పేరు | | హద్దులు | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 |
| 1 | 1 | 1/1/A Full | 1/1/3 | పట్టా | మెట్ట | 0.06 1/2 | ఇందల కుంచి లక్ష్మణ కుమార బాబు తండ్రి రామారావు | బిసి | ఇందల కుంచి లక్ష్మణ కుమార బాబు తండ్రి రామారావు | బిసి | VB Ummadivara | 1/1/B | 16/A | 1/3B | |
| 2 | 2 | 1/1/A Full | 1/1/2 | పట్టా | మెట్ట | 0.06 1/2 | ఇందల వెంకటరమణ తండ్రి రామారావు | బిసి | ఇందల వెంకటరమణ తండ్రి రామారావు | బిసి | VB Ummadivara | 1/1/B | 16/A | 1/3B | |
| 3 | 3 | 1/1/A Full | 1/1/1 | పట్టా | మెట్ట | 0.06 1/2 | ఇందల ప్రభాకరరావు తండ్రి రామారావు | బిసి | ఇందల ప్రభాకరరావు తండ్రి రామారావు | బిసి | VB Ummadivara | 1/1/B | 16/A | 1/3B | |
| 4 | 4 | 1/1/A Full | 1/1/4 | పట్టా | మెట్ట | 0.06 1/2 | ఇందల గోపాల బుచ్చిబాబు తండ్రి రామారావు | బిసి | ఇందల గోపాల బుచ్చిబాబు తండ్రి రామారావు | బిసి | VB Ummadivara | 1/1/B | 16/A | 1/3B | |
| 5 | 5 | 1/3B | 1/3 | ప్రభుత్వ | - | 0.31 | ప్రభుత్వ భూమి | - | దొంక | - | 1/1/A | 1/1/B | 16/A | 16/B | |
| 6 | 6 | 2/4A Full | 2/4 | ప్రభుత్వ | - | 0.14 | ప్రభుత్వ భూమి | - | దొంక | - | 1/3B | 1/2 | 3B | 2/4B | |
| 7 | 7 | 3B | 3 | పట్టా | మెట్ట | 1.13 1/2 | దాట్ల శ్రీధర్ తండ్రి చిన్న వెంకటపతి రాజు | ఓసి | దాట్ల శ్రీధర్ తండ్రి చిన్న వెంకటపతి రాజు | ఓసి | 16/B | 2/4A | 3AB | 6/A/B | కొబ్బరి చెట్లు-5, తాటి చెట్టు-1 |
| 8 | 8 | 6A/B | 6/ఇ | పట్టా | మెట్ట | 0.23 | బుద్ధరాజు వెంకట శ్రీదర వర్మ తండ్రి సుబ్బరాజు | ఓసి | బుద్ధరాజు వెంకట శ్రీదర వర్మ తండ్రి సుబ్బరాజు | ఓసి | 3B | 6B | 16A/A | 7/1/A/B | మామిడి, టేకు-3 |
| | 12 | 8/2A/B | 8/2ఇ | పట్టా | మెట్ట | 0.09 1/2 | బుద్ధరాజు వెంకట శ్రీదర వర్మ తండ్రి సుబ్బరాజు | ఓసి | బుద్ధరాజు వెంకట శ్రీదర వర్మ తండ్రి సుబ్బరాజు | ఓసి | 7/1/A/1 | 8/2B | 8/2A/a | 8/3A | |
| 9 | 9 | 6A/B | 6/ఆ | పట్టా | మెట్ట | 0.22 1/2 | బుద్ధరాజు వెంకట సీతారామరాజు తండ్రి సుబ్బరాజు | ఓసి | బుద్ధరాజు వెంకట సీతారామరాజు తండ్రి సుబ్బరాజ | ఓసి | 3B | 6B | 6A/A | 7/1/A/B | |
| | 13 | 8/2A/B | 8/2ఆ | పట్టా | మెట్ట | 0.10 | బుద్ధరాజు వెంకట సీతారామరాజు తండ్రి సుబ్బరాజు | ఓసి | బుద్ధరాజు వెంకట సీతారామరాజు తండ్రి సుబ్బరాజు | ఓసి | 7/1/A/1 | 8/2B | 8/2A/a | 8/3A | |
| 10 | 9 | 6A/B | 6/అ | పట్టా | మెట్ట | 0.22 1/2 | బుద్ధరాజు వెంకట రామ నరసింహ వర్మ తండ్రి సుబ్బరాజు | ఓసి | బుద్ధరాజు వెంకట రామ నరసింహ వర్మ తండ్రి సుబ్బరాజు | ఓసి | 3B | 6B | 6A/A | 7/1/A/B | |
| | 14 | 8/2A/B | 8/2అ | పట్టా | మెట్ట | 0.09 1/2 | బుద్ధరాజు వెంకట రామ నరసింహ వర్మ తండ్రి సుబ్బరాజు | ఓసి | బుద్ధరాజు వెంకట నరసింహ వర్మ తండ్రి సుబ్బరాజు | ఓసి | 7/1/A/1 | 8/2B | 8/2A/a | 8/3A | |
| 11 | 11 | 7/1/A/B | 7/1 | పట్టా | మెట్ట | 0.31 1/2 | దాట్ల త్రినాద కృష్ణం రాజు తండ్రి ఆంజనేయ వర్మ | ఓసి | దాట్ల త్రినాద కృష్ణం రాజు తండ్రి ఆంజనేయ వర్మ | ఓసి | 6A/B | 7/1/B | 7/1A/A | 8/2A/B | తాటి చెట్లు-4 |
| 12 | 15 | 8/3A Full | 8/3 | పట్టా | మెట్ట | 0.21 | పెనుమత్స శ్రీనివాస్ తండ్రి శ్రీరామ్ మూర్తి | ఓసి | పెనుమత్స శ్రీనివాస్ తండ్రి శ్రీరామ్ మూర్తి | ఓసి | 8/2A/B | 8/3B | 9/1/A/A | 9/1A/B | |
| 13 | 16 | 9/1/A/B | 9/1 | పట్టా | మెట్ట | 1.09 | దాట్ల చిన్న రామచంద్ర రాజు తండ్రి వెంకటపతి రాజు | ఓసి | దాట్ల చిన్న రామచంద్ర రాజు తండ్రి వెంకటపతి | ఓసి | 8/3A | 8/3B | 9/1/A/A | 10/2A/B | |
| 14 | 17 | 10/2A/B | 10/2/1 | పట్టా | మెట్ట | 0.20 | యడారి లాలయ్య తండ్రి నరసయ్య | బిసి | యడారి లాలయ్య తండ్రి నరసయ్య | బిసి | 9/1/A/1 | 8/4 | 10/2A/A | 16B | తాటి చెట్లు-6 |
| 15 | 18 | 16B | 16 | పట్టా | మెట్ట | 0.30 | దాట్ల వెంకట రమణయ్య వర్మ తండ్రి వీర భద్రరాజు | ఓసి | దాట్ల వెంకట రమణయ్య వర్మ తండ్రి వీర భద్రరాజు | ఓసి | 8/3A | 8/4 | 10/2A/B | VB Kothagudem(Z) | |
| | | మొత్తం విస్తీర్ణం : 9.13 | | | | | | | | | | | | | |

సంక్షిప్తం

| క్రమ సంఖ్య | భూమి రకం | విస్తీర్ణం (య.) |
|---|---|---|
| 1 | పట్టా భూమి | 8.08 |
| 2 | ప్రభుత్వ భూమి | 1.05 |
| | మొత్తం | 9.13 |

చెట్లు, కట్టడాలు

| క్రమ సంఖ్య | చెట్లు, కట్టడముల వివరములు | కట్టడాలు | చెట్లు |
|---|---|---|---|
| 1 | కొబ్బరి చెట్లు | | 5 |
| 2 | తాటి చెట్లు | | 11 |
| 3 | మామిడి చెట్లు | | 4 |
| 4 | టేకు చెట్లు | | 3 |
| | మొత్తం చెట్లు | | 23 |

భూ సేకరణ చట్టము నెం.30/2013 లో సెక్షన్ - 15 అనుసరించి భూ సేకరణ పై ఆసక్తి గల వ్యక్తులు దాఖలు చేసిన అభ్యంతరములు / ఆక్షేపణలు విచారించిన మీదట ఈ ప్రకటన జారీ చేయడమైనది. రూల్-25 యొక్కఫారం-7 (సెకండ్ సబ్ రూల్ (1) మరియు చట్టం-30/2013 లోని సెక్షన్-19 (1) మరియు భూ సేకరణ పునరావాసం మరియు పునరావాస చట్టం, 2013లో బదిలీ (చట్టం నెం: 30/2013).

పై భూ సేకరణలో పునరావాస కుటుంబములు లేవు. బొగ్గు గనులు, ఇనుప ఖనిజ, సున్నపురాయి లేక ఇతర ఖనిజ సంపద కలిగిన భూమిని లేదా కొంత భాగముగల భూమి త్రవ్వబడిన లేదా తొలగించబడిన లేదా ప్రాజెక్ట్ నిర్మాణము కొరకు ఉపయోగించుచున్న భూమిని భూసేకరణ చేయరాదు. సబ్-కలెక్టర్, భద్రాచలం వారి కార్యాలయంలో భూ సేకరణకు సంబంధించిన భూముల ప్రణాళికను కార్యాలయము పనిచేయు దినములలో తనిఖీ చేసుకొనవచ్చును.

| సం/- | సం/- | సం/- |
|---|---|---|
| శ్రీ కె. దామోదర్ రావు, భూసేకరణ అధికారి, సీతమ్మ సాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్ట్ మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి, భద్రాచలం | శ్రీ డి. వేణు గోపాల్, అదనపు కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా | శ్రీ జితేష్ వి. పాటిల్, జిల్లా కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా |

DIPR RO NO. 584/LA/PP/Advt/Pub/2025-26



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
డిప్యూటీ కమిషనర్ కార్యాలయం, పటాన్‌చెరు & రామచంద్రాపురం సర్కిల్-22, శేరిలింగంపల్లి జోన్, జిహెచ్ఎంసి.

NIT No. 02/DC/PTC-RCP-C-22/SLPZ/GHMC/2025-26, నోటిఫికేషన్ తేదీ: 08.09.2025

జిహెచ్ఎంసి, ఎస్ఎల్‌పి జోన్, సర్కిల్-22, భారతినగర్, వార్డు 111లోని కన్యకాపరమేశ్వరి ఆలయం పక్కన ఉన్న మోడల్ రైతు బజార్‌లో వ్యాపార ప్రయోజనాల కోసం స్టాళ్లను లీజుకు తీసుకోవడానికి టెండర్ షెడ్యూళ్ల జారీ కోసం దరఖాస్తులను ఆహ్వానించడమైనది. జనరల్ & రిజర్వ్‌డ్ కేటగిరీలో అర్హత కలిగిన వ్యక్తుల నుండి సీల్డ్ టెండర్ - కమ్ - ఓపెన్ వేలం ప్రక్రియ.

| | |
|---|---|
| టెండర్ షెడ్యూళ్ల జారీ/ స్వీకరణ స్థలం: | డిప్యూటీ కమిషనర్ కార్యాలయం, పటాన్‌చెరు & రామచంద్రాపురం సర్కిల్-22, శేరిలింగంపల్లి జోన్, జిహెచ్ఎంసి. |
| అప్లికేషన్ ఫారముల స్వీకరణ | తేది: 15.09.2025 నుండి 20.09.2025న అన్ని పని దినాలలో కార్యాలయ వేళల్లో మధ్యాహ్నం 2.30 గంటల వరకు. |
| టెండర్ షెడ్యూళ్ల జారీ తేది | తేది: 22.09.2025 నుండి 23.09.2025న మ.2.30గం.ల వరకు అన్ని పని దినాలలో కార్యాలయ వేళల్లో మధ్యాహ్నం 2.30 గంటల వరకు. |
| టెండర్ షెడ్యూళ్ల దాఖలుకు ఆఖరి తేది | **తేది: 24.09.2025 నుండి 25.09.2025న మ.3.30గం.ల వరకు** |
| టెండర్ షెడ్యూల్స్ మరియు బహిరంగ వేలం ప్రారంభ తేదీ / సమయం / స్థలం మరియు పరిశీలన | డిప్యూటీ కమిషనర్ కార్యాలయం, పటాన్‌చెరు & రామచంద్రాపురం సర్కిల్-22, శేరిలింగంపల్లి జోన్, జిహెచ్ఎంసి వద్ద **26.09.2025న ఉ.10.30గం.లకు.** |

| | | |
|---|---|---|
| **దరఖాస్తు ఖర్చు:** | కమిషనర్, జిహెచ్ఎంసి, హైదరాబాద్ పేరు మీద డిడి. | రూ.500/- |
| (తిరిగి చెల్లించబడదు) | కమర్షియల్ టాక్స్ ఆఫీసర్, హైదరాబాద్ పేరు మీద డిడి. | రూ.90/- |
| దరఖాస్తుతో పాటు ఇఎండి: | | అనుబంధం-1లో జతచేయబడింది |

సం/- డిప్యూటీ కమిషనర్,
పటాన్‌చెరు & రామచంద్రాపురం సర్కిల్-22, ఎస్ఎల్‌పి జోన్, జిహెచ్ఎంసి

DIPR R.O. No. : 7735-PP/CL/ADVT/1/2025-26, Date: 08-09-2025



చీఫ్ ఇంజనీర్ కార్యాలయం, హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ
ఈస్ట్ వింగ్, 7వ అంతస్తు, స్వర్ణ జయంతి కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్ - 500038

NIT No. HMDA/DEV/CE/24/2025-26 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు తేదీ: 04.09.2025

ఈ క్రింది పనుల కోసం చెల్లుబాటు అయ్యే రిజిస్టర్డ్ కాంట్రాక్టర్ల నుండి ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్లు ఆహ్వానించడమైనవి:

| క్ర. సం. | పని పేరు | టెండర్ ఆహ్వాన అధికారం | దాఖలుకు ఆఖరి తేదీ |
|---|---|---|---|
| 24/1 | బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని అంబేద్కర్ ఎక్స్ రోడ్ నుండి బొమ్మక్ శాంతమ్మ గార్డెన్ వరకు వీధి దీపాల ఏర్పాట్లు అందించడం. (GO.Ms.No. 59 & CAD (సంస్కరణలు) ప్రకారం షెడ్యూల్ తెగ కాంట్రాక్టర్లకు రిజర్వ్ చేయబడింది) | చీఫ్ ఇంజనీర్, హెచ్ఎండిఏ | 29.09.2025న మ.03.00గం.లు |
| 24/2 | బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని చింతల్ చెరువు సాయి రెసిడెన్సీ జంక్షన్ నుండి బంగారు మైసమ్మ దేవాలయం వరకు వీధి దీపాల ఏర్పాట్లు. (GO.Ms.No. 59 & CAD (సంస్కరణలు) ప్రకారం షెడ్యూల్ కులాల కాంట్రాక్టర్లకు రిజర్వ్ చేయబడింది) | చీఫ్ ఇంజనీర్, హెచ్ఎండిఏ | 29.09.2025న మ.03.00గం.లు |
| 24/3 | లైటింగ్ ఏర్పాట్లను అందించడం - (i) రంగారెడ్డి జిల్లా, పెద్దఅంబర్‌పేట్ (వి), అబ్దుల్లాపూర్‌మెట్ (ఎం) వద్ద ఉన్న సదాశివ, హెవెన్స్‌లోని సెంట్రల్ పార్క్ పునరుద్ధరణ. (ii) రంగారెడ్డి జిల్లా, పెద్దఅంబర్‌పేట్(వి), అబ్దుల్లాపూర్‌మెట్ (ఎం) వద్ద ఉన్న సదాశివ హెవెన్స్‌లోని స్పోర్ట్స్ పార్కుల అభివృద్ధి. (iii) రంగారెడ్డి జిల్లా, పెద్దఅంబర్‌పేట్(వి), అబ్దుల్లాపూర్‌మెట్ (ఎం) వద్ద ఉన్న సదాశివ హెవెన్స్‌లోని లేక్‌వ్యూ పార్క్ అభివృద్ధి. (iv) రంగారెడ్డి జిల్లా, పెద్దఅంబర్‌పేట్(వి), అబ్దుల్లాపూర్‌మెట్(ఎం) వద్ద ఉన్న సదాశివ హెవెన్స్‌లోని కమ్యూనిటీ పార్క్ అభివృద్ధి. | చీఫ్ ఇంజనీర్, హెచ్ఎండిఏ | 29.09.2025న మ.03.00గం.లు |
| 24/4 | తూంకుంట మెయిన్ జంక్షన్ నుండి మందయిపల్లి (వి), శామీర్ పేట్ (ఎం), మేడ్చల్ మల్కాజిగిరి (జిల్లా) వరకు వీధి దీపాల ఏర్పాటు | చీఫ్ ఇంజనీర్, హెచ్ఎండిఏ | 29.09.2025న మ.03.00గం.లు |
| 24/5 | బహదూర్‌పల్లి (వి), దుండిగల్ గండిమైసమ్మ, మేడ్చల్-మల్కాజ్‌గిరి (డి) లోని సర్వేనెం. 239, 240, 247 & 249 లోని ఆమోదించబడిన HMDA లేఅవుట్‌కు అండర్ గ్రౌండ్ కేబుల్ సిస్టమ్‌తో బాహ్య విద్యుదీకరణను అందించడం. | సూపరింటెండింగ్ ఇంజనీర్-II | 29.09.2025న మ.03.00గం.లు |

మరిన్ని వివరాలకు https://tender.telangana.gov.inలో చూడవచ్చు.

సం/- చీఫ్ ఇంజనీర్, హెచ్ఎండిఏ

DIPR R.O. No. : 7728-PP/CL/ADVT/1/2025-26, Date: 08-09-2025

## కొరత లేకుండా యూరియా సరఫరా చేయాలి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: రైతులకు ఎలాంటి కొరత లేకుండా యూరియాను సరఫరా చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఖమ్మం మంత్రి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును సోమవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కలిశారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గంలో యూరియా కొరతతో రైతులు పడుతున్న ఇబ్బందులను మంత్రికి వివరించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు సంబంధిత అధికారులకు ఫోన్ చేసి రెండు, మూడు రోజుల్లో కావాల్సిన యూరియాను మిర్యాలగూడ నియోజకవర్గ రైతులకు ఎలాంటి సమస్య లేకుండా అందించాలని అధికారులను ఆదేశించారు.



## చౌటుప్పల్ ఆర్‌డిఒకు సిపిఐ వినతి



ప్రజాపక్షం/చౌటుప్పల్ : ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చౌటుప్పల్ సిపిఐ మున్సిపల్ పార్టీ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఆర్డీవో శేఖర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, ఇళ్ల నిర్మాణ బిల్లులు సకాలంలో చెల్లించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి, సర్వీస్ రోడ్ల పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పిల్లి శంకర్, కొండూరు వెంకటేష్, టంగుటూరి రాములు, ఉడుత రామలింగం, రొండి నరసింహ, అంజయ్య, సుదర్శన్, యాదయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధి హామీ పని దినాలు 200 రోజులకు పెంచాలి

### బికెఎంయు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా

ప్రజాపక్షం/చందూరు(గట్టుప్పల్): తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికెఎంయు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఎన్నికలు ఇచ్చిన హామీల అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొల్గూరి నరసింహ డిమాండ్ చేశారు.గట్టుప్పల్ మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సిపిఐ మండల కార్యదర్శి బీవనపల్లి రమేష్,వ్యవసాయ కార్మిక సంఘ మండల కార్యదర్శి వల్ల పెంటయ్య,ఉపాధ్యక్షులు గూడెపు నరసింహ, మండల నాయకులు కందాల ముత్యం,దేండే నరసింహ,రాపోలు సత్తయ్య, మాదగోని యాదయ్య, కట్ల ధర్మయ్య,అనిమల్ల శేఖర్,కట్ల చెన్నయ్య, కట్ల శేఖర్,కొల్లూరు లింగయ్య,బాలం లింగయ్య పాల్గొన్నారు.




ప్రజాపక్షం/మునుగోడు: జాతీయ ఉపాధి హామీ పథకం 100 రోజుల నుండి 200 రోజుల వరకు పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు ఎండి జానీమియా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బికెఎంయు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు.అనంతరం తాహసిల్దార్‌కు పలు డిమాండ్లతో కూడిన మెమోరాండం అందజేశారు. ఈ ధర్నాలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు గురుజ రామచంద్రం,జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి,మండల కార్యదర్శి చాపల శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షకార్యదర్శి ఉప్పునూతలరమేష్,కాగితం వెంకన్న, మాజీ జెడ్పిటిసి గోసుకొండ లింగయ్య పాల్గొన్నారు.



ప్రజాపక్షం/డిండి : వ్యవసాయ కార్మికులకు, ఉపాధి కూలీలకు సమగ్ర వ్యవసాయ కార్మిక చట్టాన్ని కేంద్రం అమలు చేయాలని సిపిఐ మండల సహాయ కార్యదర్శి బొల్లె శైలేష్, వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఎలిమినేటి హస్సేన్ లు అన్నారు. సోమవారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ మండల తహశీల్దార్ కార్యాలయంలో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ శ్రీనివాస్‌గౌడ్ కు అందజేశారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




ప్రజాపక్షం/దేవరకొండ : తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికెఎంయూ రాష్ట్ర సమితి పిలుపు మేరకు వ్యవసాయ కార్మిక సంఘం దేవరకొండ మండల సమితి ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ మధుసూధన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. వ్యవసాయ కార్మికుడు ప్రమాదవశాత్తు మరణిస్తే 25లక్షల బీమా వర్తింపచేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీను, భారీముఖ, అనిల్, బిక్షం, తిరుపతమ్మ, యాదమ్మ, సత్తయ్య, జాఫుద్దీన్ పాల్గొన్నారు.



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తుందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు సీపీఐ అనుబంధ సంఘమైన వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేసి మాట్లాడారు. కార్యక్రమంలో రామలింగం, పి.ఉదయ్‌కుమార్, బిల్లా కనకయ్య, ఎండి. సయ్యద్, వెంకన్న, లింగానాయక్, దుర్గమ్మ, పద్మ, డి.శాంతి, ఎస్‌కె.షమీ, జగన్, బజ్జి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపక్షం/నల్లగొండ(నకిరేకల్): వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర సమితి పిలుపు మేరకు నకిరేకల్ ఎండీఓ కు మెమోరాండం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పని కల్పించి రోజుకి 700 రూపాయలు చొప్పున కూలి ఇవ్వాలని, వ్యవసాయ కార్మికులకు వ్యవసాయ కూలి భరోసా పథకం నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ కొత్త పెన్షన్ ఇవ్వకుండా పాత పెన్షన్లు రెట్టింపు చేయకుండా ఆలస్యం చేయడం పేదలను మోసం చేయడం వారు పేర్కొన్నారు. ఇంటి స్థలం లేని పేదలకు ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాల్వాయి విద్యాసాగర్, ఊట్కూరి రాజు ,సిపిఐ మండల కార్యదర్శి గౌని లక్ష్మీ నరసయ్య, పల్లె వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వంతో కొట్లాడుతాం

### ట్రిపుల్‌ఆర్‌లో భూములు కోల్పోతున్న రైతుల పక్షాన

### 'దివిస్' భూములను కాపాడేందుకు అలైన్మెంట్‌లో మార్పు

### ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ఆరోపణ




ప్రజాపక్షం/మునుగోడు: ట్రిపుల్‌ఆర్ దక్షిణ భాగంలో చేపడుతున్న భూసేకరణలో దివిస్ కంపెనీ భూములను కాపాడే కుట్రలో భాగంగా పలుమార్లు అలైన్మెంట్లు మార్చారని సిపిఐ జిల్లా కార్యదర్శి,ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం ఆరోపించారు. ట్రిపుల్‌ఆర్‌లో భూములు కోల్పోతున్న రైతులకు అండగా నిలుస్తామని హామీఇచ్చారు. సోమవారం మునుగోడు సిపిఐ మండల కార్యాలయంలో జరిగిన మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అలైన్మెంట్లు మర్పు కారణంగా వచ్చిన పంట పొలాలు దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. భూములు కోల్పోతున్న రైతుల పక్షాన ప్రభుత్వంతో కొట్లాడడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. పేద రైతులు భూమిని కోలిపోతున్న బాధ వర్ణనాతీతం బాధపడ్డారు. ట్రిబుల్‌ఆర్‌లో భూములు కోల్పోతున్న రైతులకు బహిరంగ మార్కెట్ ధరకు అనుగుణంగా 10 రెట్ల ధరను ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా యూరియా కొరత తీర్చడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు. తెలంగాణ కు రావలసిన యూరియాను సరైన సమయంలో అందించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు.తెలంగాణ రైతాంగం పట్ల బిజెపి మంత్రులకు చిత్తశుద్ధి లేదని విమర్శించారు.రైతులకు ఎలాంటి షరతులు లేకుండా యూరియాను అందించాలని డిమాండ్ చేశారు.

**10న నల్లగొండలో 'సురవరం' సంస్మరణ సభ**

నల్లగొండ పట్టణంలోని జివిఎల్ గార్డెన్ లో ఈనెల 10న సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి,నల్లగొండ మాజీ పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ లో పార్టీ కార్యకర్తలు,సానుభూతిపరులు,మేధావులు పెద్ద ఎత్తున పాల్గొనాలని సిపిఐ జిల్లా కార్యదర్శి,ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం కోరారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను ఈనెల 11 నుండి 17 వరకు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని ఈ సంద ర్భంగా కోరారు. నాటి నిజాం నిరంకుశ వెట్టిచాకిరి విముక్తి కొరకు దున్నేవాడికే భూమి దక్కాలని తలంపుతూ సాగిన సాయుధ పోరాటంలో అమరుల త్యాగాలను స్మరించుకొనుటకు కమ్యూనిస్టు కార్యకర్తలు సిద్ధం కావాలని అన్నారు.ఈ సమావేశానికి మండల కార్యవర్గ సభ్యులు ఉప్పునూతల రమేష్ అధ్యక్షత వహించగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురిజా రామచంద్రం, తీర్పారి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి చాపల శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి, బి.లాలు,మండల కార్యవర్గ సభ్యులు గోసుకొండ లింగయ్య,మండుల పాండు, బండమీది యాదయ్య, వనం వెంకన్న,ఈదులకంటి కైలాస్, దుబ్బ వెంకన్న,కాగితం వెంకన్న,మాదగోని నర్సమ్మ, మునుగోటి దయాకర్,బండారు శంకర్, రమేష్, అంజయ్యలు, శంకర్, వెంకన్న, కృష్ణయ్య,ముత్తయ్య పాల్గొన్నారు.

## ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : ప్రజావాణి ఫిర్యాదులను జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదులు స్వీకరించిన అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ వివిధ అంశాలను సమీక్షిస్తూ పెండింగ్‌లో ఉన్న శాఖల అధికారులు పెండింగ్ ఫిర్యాదులపై దృష్టి సారించి త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కాగా ఈ సోమవారం 63 ఫిర్యాదులు వచ్చాయని వీటిన్నింటిని సంబంధిత శాఖల అధికారులకు పంపడం జరిగిందని, జాగ్రత్తగా అన్నిటిని పరిశీలించి ఆలస్యం చేయకుండా వేగంగా పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఆర్‌డిఒ వేణు మాధవ్, డిఆర్‌డిఒ అప్పారావు, డిపిఒ యాదగిరి, డిఏఓ శ్రీధర్ రెడ్డి, డిసిఓ పద్మ, డిఐఒ అశోక్, డిఎంహెచ్‌ఓ చంద్రశేఖర్, డిఏసిఓ మోహన్‌బాబు, ఎస్‌సి కార్పొరేషన్ ఈడి శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు.

## బిజెపి అలసత్వంతోనే యూరియా సరఫరాలో నిర్లక్ష్యం

### రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయాలి

### తహసీల్దార్ కార్యాలయం ముందు సిపిఐ ధర్నా




ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : రైతులకు సరిపడా యూరియాను వెంటనే సరఫరా చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భువనగిరి మండల సమితి ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. రైతులకు విరివిగా యూరియాను సరఫరా చేయాలని వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు కల్వర్టులు వెంటనే బాగు చేయాలని నినాదాలతో తహసీల్దార్ కార్యాలయం మారుమోగింది. ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు సరిపడే యూరియాను అందించడంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అలసత్వం చేస్తున్నదని ఇప్పటికైనా స్పందించి వెంటనే రైతాంగానికి యూరియాను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. గత వారం రోజులు క్రితం కురిసిన వర్షాల వలన ముఖ్యంగా పత్తి వరి వాణిజ్య పంటలు నష్టం జరిగాయని వెంటనే సంబంధిత అధికారులు సర్వే చేసి రైతాంగానికి నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. వర్షాల వలన రోడ్లు ముఖ్యంగా హనుమాపురం వెళ్లే రైల్వే బ్రిడ్జి పూర్తిగా దెబ్బతిన్నదని బస్వాపురం ఉపరిలో వెళ్లే వాగుపై అలాగే నాగిరెడ్డిపల్లి ప్రధాన రహదారిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ ప్రణయ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. భువనగిరి జిల్లా సమితి నిర్ణయం మేరకు జిల్లాలోని అన్ని మండలాలలో ధర్నాలు జరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, ఏఐటియూసీ జిల్లా కార్యదర్శి ఎండి ఇమ్రాన్, సిపిఐ మండల కార్యదర్శి దాసరి లక్ష్మయ్య, సహాయ కార్యదర్శి ఉడుత రాఘవులు, పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, నాయకులు చొప్పరి సత్తయ్య, ముదిగొండ దాగార్, ఘనబోయిన వెంకటేష్, రాజా, నాగపురి యాదగిరి, కూరాకుల అబ్బులు ముదుగుల ఉప్పలయ్య, బండిరాళ్ల వెంకటేశం, భాగ్యమ్మ పాల్గొన్నారు.




## తండా ప్రజలకు రోడ్డు సౌకర్యం కల్పించాలి

### పాదయాత్రలో సిపిఐ నేతల డిమాండ్

ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం : యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం నుండి మేళ్లచెరువు తండాకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని సిపిఐ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. తండా నుండి పాదయాత్ర ప్రారంభించిన వెంటనే స్కూలుకు వెళ్లే విద్యార్థులు పాదయాత్రలో పాల్గొంటామని సిపిఐ నాయకులను వెంట నడిచారు. పూర్తిగా అధ్వానంగా మారిన రోడ్డు వల్ల తమ గ్రామానికి బస్సుతో పాటు ఆటోలు కూడా రావడం లేదని ప్రతి రోజు ఐదు కిలోమీటర్ల నడిచి వెళ్లేందుకు ఇబ్బందులకు పడుతున్నామని చిన్నారులు తెలిపారు. ఈ పాదయాత్ర న తహసీల్దార్ కార్యాలయం వరకు చేపట్టి సిపిఐ నాయకులు తహసీల్దారుకు వినతి పత్రం అందజేశారు. రోడ్డుతో పాటు అంగన్వాడీ సెంటర్, మంచినీటి సౌకర్యం కూడా కల్పించాలని డిమాండ్ చేశారు. మేళ్లచెరువు తండాకు రోడ్డు సౌకర్యం కల్పించే వరకు తమ పోరాటాన్ని ఆపమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చన గోని గాలయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గిరిజన రైతుల భూ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని తహసీల్దార్‌ను కోరారు. ఎన్నికల ముందు ఓట్ల కోసం అమలు గాని హామీలు ఇచ్చి హామీలు నీటి మూటలుగానే మిగిలాయని తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కే శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, నాయకులు పొట్ట శంకరయ్య, పట్టణ కార్యదర్శి పల్లె మల్లారెడ్డి, వీరమల్ల యాదయ్య, పందుల యాదగిరి, సింగనంగ మల్లయ్య, ఎర్కోళ్ల లింగయ్య, దుబ్బాక సంజీవ, గాలయ్య, యాదగిరి, తండ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రూరల్ సర్కిల్ కార్యాలయం తనిఖీ

ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ : పోలీసు కార్యాలయాల తనిఖీలలో భాగంగా సోమవారం జిల్లా ఎస్‌పి కె నరసింహ సూర్యాపేట రూరల్ పోలీస్ కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డ్స్‌ను పరిశీలించారు. పోలీసు స్టేషన్ల పనితీరుపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని సర్కిల్ అధికారిని ఆదేశించారు. కార్యాలయం నందు రికార్డులను మంచిగా నిర్వహించాలని పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు నమోదు పక్కాగా ఉండాలని సూచించారు. అధికారులు పర్యవేక్షణ పటిష్టంగా ఉన్నప్పుడే కింది స్థాయిలో ప్రజలకు విలువైన సేవలు అందుతాయని, సిబ్బంది పటిష్టంగా పనిచేస్తే కేసుల పెండెన్సీ తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, సూర్యాపేట రూరల్ ఎస్‌ఐ బాలు, ఆత్మకూర్ ఎస్ఐ శ్రీకాంత్, చివ్వెంల ఎస్ఐ మహేశ్వర్, పెన్‌పహాడ్ ఎస్ఐ గోపికృష్ణ, డిసిఆర్‌బి ఎస్ఐ యాకూబ్ పాల్గొన్నారు.

## కేంద్రం ఉపాధి హామీ పథకానికి రూ. 2.70లక్షల కోట్లు కేటాయించాలి

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి దూళిపాళ ధనుంజయనాయుడు




ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : సమగ్ర కేంద్ర వ్యవసాయ కార్మిక చట్టాన్ని రూపొందించి సమర్థవంతంగా అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి దూళిపాళ ధనుంజయ నాయుడు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం ధర్నా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి రూ. 2లక్షల 70వేల కోట్లు కేటాయించి సంవత్సరంలో 200 రోజులకు పని కల్పించి రోజుకు రూ.700 కూలి ఇవ్వాలని, ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరింప చేయాలని, పని ప్రదేశాల్లో కనీస మౌళిక సదుపాయాలు కల్పించాలని కోరారు. బిసి, ఎస్‌సి, ఎస్‌టి, బడు గు, బలహీన వర్గాలపైన, మహిళలపైన దాడులు అరికట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయభరోసా పథకాన్ని వెంటనే అమలు జరిపి వ్యవసాయ కార్మికుల కుటుంబాలకు రూ.12 వేల ఆర్థిక సహాయం తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రెమిడాల రాజు మాట్లాడుతూ సామాజిక పెన్షన్లు రూ.4వేలకు అలాగే వికలాంగుల పెన్షన్ రూ.6వేలకు పెంచాలని, అర్హత కలిగిన వారందరికి పెన్షన్లు మంజూరి చేయాలన్నారు. 50 సంవత్సరాలు పైబడిన వ్యవసాయ కార్మికులకు నెలకు రూ.6వేల పెన్షన్ అందించాలని, పేదలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని కోరారు. ప్రమాదవశాత్తు మరణించిన వ్యవసాయ కార్మికులకు రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం, నాయకులు నీలం నాగభద్రం, పిల్లి శ్రీనివాస్, కొమ్మరాజు వెంకట్, మాతంగి సైదులు, మొల్గూరి కోటయ్య, గుండు ధనమ్మ, జయసుధ, సాయి, వెంకన్న పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ వర్క్‌తో పని ఒత్తిడి ఎదుర్కొంటున్నాం

### కలెక్టరేట్ ముందు ఎఎన్ఎంల ధర్నా

### ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: నేషనల్ హెల్త్ మిషన్ నందు ఎఎన్‌ఎంలుగా పనిచేస్తున్న వారికి ఆన్‌లైన్ యాప్ వల్ల తీవ్రమైన పని ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని తక్షణమే వాటిని రద్దు చేయాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి మెమోరాండం సమర్పించారు. ధర్నాను ఉద్దేశించి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ వాస్తవానికి గ్రామీణ ప్రాంతాలలో ప్రజల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకోవటానికి, అంటువ్యాధులు ప్రబలకుండా కావలసిన జాగ్రత్తలు తీసుకోవడానికి, ఆరోగ్యం మెరుగు పడటానికి కావలసిన ముందస్తు జాగ్రత్తలతో పాటు అవగాహన కల్పించడానికి, చిన్నపిల్లలకు టీకాలు వేయడానికి ఏఎన్ఎంలుగా ఉద్యోగంలోకి తీసుకున్నారని, మారుతున్న పరిస్థితుల రీత్యా గత కొంతకాలంగా చేసిన పనులకు సంబంధించిన కొన్ని రిపోర్టులను ఆన్‌లైన్ ద్వారా పంపించాలని 2016వ సంవత్సరంలో తెలియజేశారు. ఒకటి రెండు యాపులతో ప్రారంభమైన ఆన్లైన్ పనులు ప్రస్తుతం దాదాపు 14 మొబైల్ అప్లికేషన్లను పూర్తి చేయాల్సి వస్తుంది. ఆన్‌లైన్ వర్క్స్ నుండి మినహాయింపు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కేఎస్ రెడ్డి,దివిజన్ కార్యదర్శి విశ్వనాథుల లెనిన్, ఏఎన్ఎం14ల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ గీతారాణి,కోశాధికారి ఎస్ పద్మ, సరిత, భవాని, శారద,ఎస్ రేణుక,నాగమణి,సిహెచ్ సరిత,హైమావతి,విహారిత,ఎం నిర్మల, శిల్ప,మాధురి,అనిత పాల్గొన్నారు.





## ముసాయిదా ఓటర్ జాబితా, పోలింగ్ స్టేషన్లపై అభ్యంతరాలుంటే తెలియజేయాలి

### కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం



ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్: రానున్న జడ్‌పిటిసి, ఎంపిటిసి ఎన్నికల దృష్ట్యా ముసాయిదా ఓటర్ జాబితా, పోలింగ్ స్టేషన్లపై ఏమైనా అభ్యంతరాలుంటే తెలియజేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ రాజకీయ పార్టీ ప్రతినిధులతో కోరారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్‌లో రాష్ట్ర ఎన్నికల సంఘం సూచన మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో ముసాయిదా ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాల ప్రచురణ, తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 6వ తేదీన జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజక వర్గం, మండల పరిషత్ ప్రాదేశిక నియోజక వర్గాలకు చెందిన ముసాయిదా ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాను ప్రాదేశిక నియోజక వర్గాల వారీగా ప్రచురించడం జరిగిందని, జిల్లాలో 23 జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజక వర్గాలు, 235 మండల పరిషత్ ప్రాదేశిక నియోజక వర్గాలలో మొత్తం 6,94,815 మంది ఓటర్లు ఉన్నారని, 1272 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ విషయంలో సెప్టెంబర్ 8న జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశం నిర్వహించడం జరుగుతుందని, సెప్టెంబర్ 8 సాయంత్రం లోపు ఓటర్ జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఎంపిడిఓలకు తెలియజేయాలని, సెప్టెంబర్ 9న అభ్యంతరాలు, రాజకీయ పార్టీల సూచనలు పరిష్కరించడం జరుగుతుందని, సెప్టెంబర్ 10న తుది ఓటర్ జాబితాను పబ్లిష్ చేయటం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జడ్‌పి సిఇఒ అప్పారావు, డిపిఒ యాదగిరి, జడ్‌పి డిప్యూటీ సీఈఓ శిరీష, డివిజనల్ పి.ఓ నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుండి రాజేశ్వరరావు, బిజెపి నుండి నర్సింహ, హమీద్, సిపిఎం నుండి గోపి, బిఆర్ఎస్ నుండి బిక్షం, వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి, సత్యనారాయణ, సిపిఐ నుండి బెజవాడ వెంకటేశ్వర్లు, బూర వెంకటేశ్వర్లు, వైఎస్‌ఆర్‌సిపి నుండి రమేష్, సిపిఐ(ఎంఎల్) న్యూడెమొక్రసీ నుండి దేవిడ్ కుమార్, సైదులు, ప్రజావాణి నుండి చంద్రశేఖర్ పాల్గొన్నారు.



# జాతీయం

NATIONAL & GENERAL NEWS

## కుల్గామ్‌లో ఎన్‌కౌంటర్.. ఇద్దరు ఉగ్రవాదులు హతం..

**శ్రీనగర్ :** జమ్ముకశ్మీర్ కుల్గామ్ జిల్లాలో సోమవారం భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఎన్‌కౌంటర్‌లో ఇప్పటి వరకు ఇద్దరు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. ఈ ఘటనలో ముగ్గురు సైనికులకు గాయాలయ్యాయని అధికారులు తెలిపారు. కుల్గాంలోని గుదార్ అటవీ ప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నారనే సమాచారం మేరకు భద్రతా దళాలు వారి కోసం సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయని ఆ అధికారి పేర్కొన్నారు. భద్రతా దళాలను గమనించిన ఉగ్రవాదులు వారిపై కాల్పులు జరిపారు. దాంతో భద్రతా బలగాలు సైతం ఆత్మరక్షణగా కాల్పులు జరుపడంతో సెర్చ్ ఆపరేషన్ ఎన్‌కౌంటర్‌గా మారిందని శ్రీనగర్‌కు చెందిన చినార్ కారప్స్ ఆఫ్‌ఆర్మీ 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొంది. అప్రమత్తంగా ఉన్న దళాలు అనుమానాస్పద కదలికలను గుర్తించాయని.. ఉగ్రవాదులు కాల్పులు జరుపడంతో జూనియర్ కమిషన్డ్ అధికారితో సహా ముగ్గురికి గాయాలయ్యాయని తెలిపింది. ఎన్‌కౌంటర్‌లో ఇప్పటి వరకు ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారని, ఆపరేషన్‌లో గాయపడ్డ సైనికులను వైద్యం కహాసం తరలిస్తున్నట్లు చెప్పింది.

గ్రేట్ నికోబార్ మౌలిక సదుపాయాల ప్రాజెక్టు

## పక్కా దుస్సాహసమే?

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ



**న్యూఢిల్లీ :** గ్రేట్ నికోబార్ మౌలిక సదుపాయాల ప్రాజెక్టు 'ఒక పక్కా ప్రణాళికతో కూడిన దుస్సాహసం' అని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ అన్నారు. ఇది నికోబార్ ద్వీపంలోని ఆదివాసీ గిరిజన సమాజాలకు ఉనికికి ప్రమాదాన్ని కలిగిస్తుంది అని, 'అన్ని చట్టపరమైన, చర్చల ప్రక్రియలను అపహాస్యం చేస్తూ సున్నితత్వం లేకుండా ముందుకు తీసుకుపోబడుతోందని పేర్కొన్నారు. ఈ అంశంపై 'ది హిందూ' సోనియా గాంధీ వ్యాసం సోమవారం ప్రచురితమైంది. 'షోంపెన్, నికోబారీస్ గిరిజనుల మనుగడ ప్రశ్నార్థకంగా మారినప్పుడు సామూహిక వివేకం మౌనంగా ఉండకూడదు, ఉండబోదు.' అన్నారు. 'భవిష్యత్ తరాలకు మన నిబద్ధత, అత్యంత విశిష్టమైన పర్యావరణ వ్యవస్థను ఈ స్థాయిలో ధ్వంసం చేయడానికి అనుమతించదు. ఈ అన్యాయం, మన జాతీయ విలువలకు ఈ ద్రోహానికి వ్యతిరేకంగా మనం గళం విప్పాలి,' అని ఆమె 'ది మేకింగ్ ఆఫ్ యాన్ ఎకోలాజికల్ డిజాస్టర్ ఇన్ ది నికోబార్' అనే శీర్షికతో రాసిన తన వ్యాసంలో పేర్కొన్నారు. గ్రేట్ నికోబార్ ప్రాజెక్టుకు అనుమతులు మంజూరు చేయడంలో అటవీ హక్కుల చట్టం (ఎఫ్ఆర్ఎ) ఉల్లంఘనలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, చట్టం ప్రకారం నిర్దేశించిన ప్రక్రియను కచ్చితంగా పాటించాలని ప్రభుత్వాన్ని కోరుతూ గిరిజనవ్యవహారాల శాఖ మంత్రి జువల్ ఓరామ్‌కు లోక్‌సభలో ప్రతిపక్షనాయకుడు రాహుల్ గాంధీ లేఖ రాసిన కొద్ది రోజుల తర్వాత ఆమె ఈవ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ నాయకుడు, మాజీ పర్యావరణ మంత్రి జైరామ్ రమేష్ కూడా గ్రేట్ నికోబార్ ప్రాజెక్టుపై ఆందోళనలను హైలైట్ చేస్తూ, ఇది పర్యావరణానికి, ఆ ప్రాంతంలోని అటవీ నివాసుల, గిరిజనుల హక్కులకు ప్రతికూలమైనదన్నారు. 'ఈ పక్కా ప్రణాళికతో కూడిన దుస్సాహసాల శ్రేణిలో తాజాది గ్రేట్ నికోబార్ మెగాఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్. పూర్తిగా తప్పుదోవ పట్టించే పద్ధతుల్లో చేస్తున్న వ్యయం రూ.72,000''' అన్నారు. చర్చా ప్రక్రియలను అపహాస్యం చేస్తూ, దీనిని సున్నితత్వం లేకుండా తీసుకుపోతున్నారని సోనియాగాంధీ విమర్శించారు.

ఉపరాష్ట్రపతి ఎన్నికవేళ జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతుగా

## ప్రతిపక్ష నాయకులు, ఎంపీల ఐక్యతా సమావేశం

బిఆర్‌ఎస్, బిజెడి ఓటింగ్‌కు దూరం



**న్యూఢిల్లీ :** ఉపరాష్ట్రపతి పదవికి మంగళవారం జరిగే ఎన్నికకు అన్ని ఏర్పాట్లు సిద్ధమైన తరుణంలో జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతుగా ప్రతిపక్షాలకు చెందిన ఎంపీలు అందరూ సోమవారం పార్లమెంటు కాంప్లెక్స్‌లో ఐక్యతా సమావేశం నిర్వహించారు. పార్టీలకు కట్టుబడి ఎంపీలు ఓటు వేయొద్దనీ, దేశ ప్రజాస్వామ్య పార్లమెంటరీ వ్యవస్థను పటిష్టంగా తీర్చిదిద్దుకోవడంకోసం దేశం మీద ప్రేమతో అత్యున్నత చట్టసభల అభ్యర్థులు తమ ఓటుహక్కు ఉపయోగించుకోవాలని ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థి పిలుపు ఇవ్వడంతో ఈ ఎన్నికకు ప్రత్యేక ప్రాధాన్యత ఏర్పడింది. కాంగ్రెస్, సమాజ్‌వాదీపార్టీ, డిఎంకె, తృణమూల్ కాంగ్రెస్, ఆర్‌జెడి, జెఎంఎం, శివసేన(యుబిటి), ఎన్‌సిపి(ఎస్‌పి), సిపిఐ, సిపిఐ(ఎం)లకు చెందిన అగ్రనాయకులు హాజరయ్యారు. ఉభయ సభల ఎంపీలు పాత పార్లమెంటు భవంతి సంవిధాన్ సదన్ సెంట్రల్ హాలులో సమావేశమయ్యారు. కాంగ్రెస్‌పార్టీ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ నాయకురాలు సోనియాగాంధీ, ఎన్‌సిపి(ఎస్‌పి) నాయకుడు శరద్‌పవార్, డిఎంకె నాయకుడు టి.ఆర్.బాలు తదితరులు సమావేశంలో పాల్గొన్నవారిలో ఉన్నారు.

లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలు ఓటింగ్‌కు అర్హులే. ఈ ఎన్నికల ప్రక్రియ గురించి ఎంపీలకు వివరాలు తెలియజేశారు. సమాజ్‌వాదీపార్టీ నాయకుడు రామ్ గోపాల్‌యాదవ్ సమావేశంలో అందరికీ స్వాగతం పలికారు. కాంగ్రెస్ నాయకుడు, రాజ్యసభలో కాంగ్రెస్ చీఫ్‌విప్ జైరామ్ రమేశ్ మాట్లాడుతూ, ఎంపీలందరికీ ఉపరాష్ట్రపతి ఎన్నిక ప్రక్రియ గురించి వివరించారు. ఓటింగ్‌కు సంబంధించిన మెజార్టీసంఖ్యాబలం అధికార ఎన్‌డిఎ కూటమికి అనుకూలంగా ఉన్నప్పటికీ, ప్రతిపక్షాలు మాత్రం ఉపరాష్ట్రపతి పదవికి జరిగే ఎన్నికను సైద్ధాంతిక పోరాటంగా పేర్కొన్నాయి. తమ ఓటు వృథాకాకుండా జాగ్రత్త గా వేయాలని ప్రతిపక్ష ఎంపీలందరికీ ఈ సందర్భంగా తెలియజేశారు. గతంలో ఈ ఎన్నిక సందర్భంగా కొన్నిఓట్లు పలుకారణాలవల్ల చెల్లకుండాపోయాయి. ఓటింగ్ ప్రక్రియపై ఒక అవగాహన పొందడంకోసం ఎంపీలందరూ సామూహికంగా నమూనా బ్యాలెట్‌లో పాల్గొన్నారు. ఉపరాష్ట్రపతి పదవికి జరిగే ఎన్నికల్లో ఎంపీలు ఎవ్వరూ పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి ప్రవర్తించాల్సిన అవసరం లేదు. రహస్య బ్యాలెట్ విధానం ద్వారా ఎంపీలు ఓటు హక్కు ఉపయోగించుకుంటారు. ఈ ఎన్నికలో పాల్గొనే ఇద్దరి అభ్యర్థుల పేర్లతో కూడిన బ్యాలెట్ పత్రాలను ఎంపీలకు ఇస్తారు. ఇందులో ఎంపీలు వారి ప్రాధాన్యతలను తెలియజేయాలి. ఎవరికి మద్దతు ఇస్తున్నారో వారి పేరు ఎదురుగా నెంబర్ ఒన్ అంకె వేయాలి.

ఇదిలా ఉండగా, సంఖ్యాబలం ఉన్నప్పటికీ కూడా ఉపరాష్ట్రపతి ఎన్నిక విషయంలో ఎన్‌డిఎ కూటమి జాగ్రత్తలు పాటిస్తోంది. ఎన్‌డిఎ కూటమి కూడా తమ ఎంపీలతో ఒక సమావేశం నిర్వహించి ఎన్నిక ప్రక్రియ గురించి వారికి కూలంకషంగా తెలియజేసింది. ఎన్‌డిఎ ఎంపీలంతా కూడా నమూనా బ్యాలెట్‌ను నింపి మంగళవారం ఎన్నికల్లో ఎలా ఓటు వేయాలో నేర్చుకున్నారు.

రాజకీయ అంశాల్లో

## జోక్యం చేసుకోబోం

సిఎం రేవంత్‌రెడ్డికి 'సుప్రీం'లో ఊరట



**న్యూఢిల్లీ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా దాఖలు అయిన పరువు నష్టం దావాకేసును సుప్రీంకోర్టు కొట్టివేసింది. తెలంగాణ రాష్ట్ర బిజెపి దాఖలు చేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. గత సంవత్సరం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్నికల్లో గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారంటూ రేవంత్‌రెడ్డి ప్రచారం చేయడంపై బిజెపి నేత కాసం వెంకటేశ్వర్లు పిటిషన్ దాఖలు చేశారు. గత నెలలో ఇదే విషయమై ఆ పార్టీ వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టి వేసింది. ఈ ఉత్తర్వులను కాసం వెంకటేశ్వర్లు సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. తాజాగా వాదనలు విన్న సిజెఐ జస్టిస్ బిఆర్ గవాయ్ ధర్మాసనం పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. రాజకీయపరమైన అంశాల్లో జోక్యం చేసుకోబోమని తేల్చి చెప్పింది. రాజకీయ నాయకులకు సున్నితమైన మనసు ఉండకూడదని, కోర్టులను రాజకీయ యుద్ధ క్షేత్రాలుగా మార్చవద్దని వెల్లడించింది. గత సంవత్సరం లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెంలో కాంగ్రెస్ నిర్వహించిన సభలో రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి బిజెపిపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రసంగంపై బిజెపి నేత కాసం వెంకటేశ్వర్లు పరువు నష్టం దావా వేశారు. బిజెపికి పరువు నష్టం కలిగేలా రేవంత్‌రెడ్డి మాట్లాడారంటూ ఫిర్యాదు చేశారు. కాసం పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ప్రజాప్రతినిధుల కోర్టు విచారణలో భాగంగా సాక్షుల వాంగ్మూలం నమోదు చేసింది. బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుందని సిఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల టైంలో చెప్పారని కాసం కాసం వెంకటేశ్వర్లు పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై ప్రజాప్రతినిధుల కోర్టు విచారణ చేపట్టింది. ఈనేపథ్యంలో రేవంత్‌రెడ్డి ప్రసంగం వీడియో, ఆడియో క్లిప్పింగ్‌లను సైతం కాసం కోర్టుకు సమర్పించారు.

**కేసును కొట్టేయాలని హైకోర్టును ఆశ్రయించిన రేవంత్‌రెడ్డి :** ఈ తరుణంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణలో ఉన్న కేసు కొట్టివేయాలని పిటిషన్‌లో కోరారు. దీంతో విచారణలో ఉన్న ఈ కేసును కొట్టేయాలని సిఎం హైకోర్టును ఆశ్రయించారు. కేసు విచారణ చేపట్టవద్దని, మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. అలాగే, కోర్టు హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని సిఎం కోరారు.

**రాజకీయపరమైన అంశాల్లో జోక్యం చేసుకోం :** రేవంత్‌రెడ్డి పిటిషన్‌పై విచారణ జరిగిన హైకోర్టు బిజెపి నేత కాసం వెంకటేశ్వర్లు పరువు నష్టం దావాను కొట్టివేసింది. హైకోర్టు ఉత్తర్వులను బిజెపి సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ ధర్మాసనం పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. రాజకీయ పరమైన అంశాల్లో జోక్యం చేసుకోబోమని తెలిపింది. రాజకీయనాయకులకు సున్నితమైన మనసు ఉండకూడదని, కోర్టులను రాజకీయ యుద్ధక్షేత్రాలుగా మార్చవద్దని వెల్లడించింది.

## వరదతో సర్వం కోల్పోయిన పంజాబ్ రైతులు

రాష్ట్రానికి తక్షణం ప్రత్యేక ఆర్థిక సహాయం ఇవ్వండి... కేంద్రహోంమంత్రికి సిపిఐ ఎంపి సందోష్ కుమార్ లేఖ



**న్యూఢిల్లీ:** వరద బారినపడి అతలాకుతలమైన పంజాబ్ రాష్ట్రానికి ప్రత్యేక ఆర్థిక సహాయం ప్రకటించాలని రాజ్యసభలో భారత కమ్యూనిస్టుపార్టీ (సిపిఐ) ఎంపి సందోష్ కుమార్ కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఒక లేఖ రాశారు. ఒక సమగ్ర సహాయ పథకంతోపాటుగా తక్షణం నిధులు విడుదల చేయాలని కోరారు.గడచిన దశాబ్దాలలో ఎన్నడూలేనివిధంగా ఈసారి వరద పంజాబ్ రాష్ట్రంలో తీవ్ర విధ్వంసం సృష్టించింది. వరదలవల్ల 48 మంది ప్రాణాలు కోల్పోయారు. 1.76 లక్షల హెక్టార్లలో పంటలు తుడిచిపెట్టుకుపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు.

వరదలవల్ల తీవ్రంగా దెబ్బతిన్న గ్రామాలలో సందోష్‌కుమార్ పర్యటించారు. ముఖ్యంగా ఫజిల్కాజిల్లాలోని పలు గ్రామాలలో పర్యటించారు. ఈ గ్రామాలన్నీ నీటమునిగి తీవ్రంగా నష్టపోయాయని హోంమంత్రికి రాసిన లేఖలో పేర్కొన్నారు. వారి కుటుంబాలు కోలుకుని వచ్చే పంట సీజనుకు సిద్ధమయ్యేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. పంజాబ్‌లో జరిగిన తీవ్ర వరద నష్టానికి సాధారణ ఆర్థిక కేటాయింపులు ఏ మాత్రం సరిపోవని, రైతులు, నిరాశ్రయులైనవారందరికీ పూర్తి పంటనష్టాన్ని, పశువుల నష్టాన్ని, ఇళ్ళు కోల్పోవడంవల్ల జరిగిన నష్టాన్ని భర్తీచేసేందుకు ఒక సమగ్ర ప్యాకేజీ ప్రకటించాలని కోరారు.

''మొత్తం పంట పొలాలన్నీ నీట మునిగిపోయాయి, రైతులు పూర్తిగా పంటలను నష్టపోయారు,అనేక పశువులు మరణించాయి, నీట కొట్టుకుపోయాయి, ఇళ్ళన్నీ శిథిలాలయ్యాయి, కుటుంబాలన్నీ నీటమునిగిన ప్రాంతాలలో నిలబడిపోయారు, వారికి రోజువారీ జీవనం లేకుండాపోయింది, గ్రామాలలో చుట్టూ నీరు కదలకుండా నిలిచిపోయింది, దీనివల్ల వ్యాధులు ప్రబలే ప్రమాదం పొంచి ఉంది'' అని లేఖ ద్వారా తెలియజేశారు. ''అక్కడి వరద బీభత్స పరిస్థితులను రైతుల కళ్ళతో వీక్షిస్తే, వారు సర్వస్వం కోల్పోయారనీ, నిస్సహాయంగా మిగిలిపోయారనీ, కుటుంబాలు తలదాచుకుని, బతకడానికి ఒక చూరుకోసం వెతుక్కుంటూ నిస్సహాలుగా ఉన్నారనీ మనకు తెలుస్తుంది'' అని సంతోష్‌కుమార్ పేర్కొన్నారు. ''పైన పేర్కొన్నవిధంగా ఒక సమగ్ర ప్యాకేజీతోపాటు పంజాబ్ రాష్ట్రానికి తక్షణం తగినన్ని నిధులు విడుదల చేయాలి,సాధారణ ఆర్థిక కేటాయింపులకు భిన్నంగా అంతకుమించినస్థాయిలో నిధులు విడుదల చేయాలి'' అని అమిత్ షాను ఆ లేఖలో సందోష్ కుమార్ కోరారు. ప్రకృతి వైపరీత్యాల రాష్ట్ర ప్రతిస్పందన నిధి (ఎస్‌డిఆర్‌ఎఫ్),ప్రకృతి వైపరీత్యాల జాతీయ ప్రతిస్పందన దళం (ఎన్‌డిఆర్‌ఎఫ్),భారత సైన్యం,స్వచ్ఛంధ సేవకులుసహా భారత కమ్యూనిస్టుపార్టీకి చెందినవారంతా కలిసి నష్టపోయిన కుటుంబాలకు ఆహారం,ఔషధాలు, ఆవాసం కల్పించేందుకు ఎంతో గొప్పకృషి చేశారని ఈ సందర్భంగా ప్రశంసించారు.

ఎల్గార్ పరిషద్-భీమా కోరేగాం కేసు నిందితుడి పిటిషన్

## 15న విచారించాలని 'సుప్రీం' నిర్ణయం

**న్యూఢిల్లీ :** ఎల్గార్ పరిషద్‌భీమా కోరేగాం కేసు నిందితుడు మహేష్ రౌత్ వైద్య కారణాల మూలంగా బెయిల్ పిటిషన్‌ను సెప్టెంబరు 15న విచారించాలని సుప్రీంకోర్టు సోమవారం నిర్ణయించింది. న్యాయమూర్తులు జస్టిస్ ఎం.ఎం. సుందరేష్, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ ద్విసభ్య ధర్మాసనం రౌత్ దాఖలు చేసిన పిటిషన్ విచారణకు స్వీకరించింది. బాంబే హైకోర్టు బెయిల్ మంజూరు చేసినప్పటికీ తనను జైలులో ఉంచడాన్ని సవాల్ చేస్తూ ఆయన అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశాడు. రౌత్ బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు అనుమతించింది కానీ జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ)అభ్యర్థన మేరకు దాని విచారణను ఒక వారం పాటు నిలిపివేసింది. తర్వాత అత్యున్నత న్యాయస్థానం అతని కేసులో అతడి విడుదలకు సంబంధించిన స్టేను పొడిగించింది. సోమవారం రౌత్ న్యాయవాది మాట్లాడుతూ తన క్లయింట్ రుమటాయిడ్ ఆర్థరైటిస్‌తో బాధపడుతున్నాడని, జైలులో లేదా జె.జె హాస్పిటల్‌లోని అందుబాటులో లేని వైద్య సంరక్షణ అవసరమని అక్కడ అతడిని పరీక్షించామని చెప్పారు. 'జైలు హాస్పిటల్ ఒక స్టేటస్ రిపోర్టు దాఖలు చేయగలిగితే, మేం అతడిని వైద్య పరీక్ష కోసం తీసుకువెళతాం. జె.జె.హాస్పిటల్‌లో దీనికి అవసరమైన సదుపాయాలు అక్కడ లేవు' అని రౌత్ తరఫు న్యాయవాది ధర్మాసనానికి విన్నవించారు. 'అధికారులు అఫిడవిట్‌ను ఫైల్ చేయాలని భావిస్తే వారు అలా చేయవచ్చు' అని ధర్మాసనం చెప్పింది.'వ్యాధి చాలా తీవ్రంగా ఉండి నిరంతర చికిత్స అవసరం అయినట్లయితే , ఎటువంటి ఇబ్బంది ఉండదు. ఎందుకంటే ప్రభుత్వ వైద్యులు దానిని సురక్షితంగా తీసుకుంటారని మనందరకు తెలుసు. తీవ్రమైన చికిత్స అవసరమైతే దానిని తాకవద్దు.ఎందుకంటే ఏదైనా జరిగితే వారు బాధ్యత వహిస్తారు. మనం తెలుసుకుందాం. ఆ విషయంలో ఎలాంటి సమస్య లేదు' అని ధర్మాసనం చెప్పింది. రౌత్ దాదాపు 7సంవత్సరాలు కస్టడీలో ఉన్నాడనే విషయాన్ని న్యాయవాది ప్రస్తావించినప్పుడు జస్టిస్ సుందరేష్ మాట్లాడుతూ 'దీనిపై ఎలాంటి సమస్యలేదు. మేం దానిని పరిగణనలోనికి తీసుకుంటాం. మంగళవారం వరకు వేచిచూడండి' అని చెప్పారు.

## 17లోపు జిఆర్ అమలు చేయాలి

మహారాష్ట్ర ప్రభుత్వానికి మనోజ్ జరంగే 'అల్టిమేటం'

**ఛత్రపతి శంభాజీనగర్ :** మరాఠా రిజర్వేషన్ ఉద్యమ కార్యకర్త మనోజ్ జరంగే మహారాష్ట్ర ప్రభుత్వానికి అల్టిమేటం విధించారు. మరాఠాలకు కున్బి కుల ధృవీకరణ పత్రాలు జారీ చేయడానికి గత వారం జారీ చేసిన జిఆర్‌ను ఈనెల 17లోపు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే తాను మళ్ళీ 'కఠినమైన నిర్ణయం' తీసుకుంటానని హెచ్చరించారు. తమ డిమాండ్లలో 96 శాతం నెరవేరాయని జరంగే పేర్కొన్నారు. మరాఠా సామాజికవర్గానికి పూర్తి న్యాయం కోసం తన పోరాటం కొనసాగుతుందని ఉద్ఘాటించారు. మరాఠ్వాడ, పశ్చిమ మహారాష్ట్రకు చెందిన మరాఠా సామాజికవర్గాలకు రిజర్వేషన్లు లభిస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇతర వెనుకబడిన తరగతి (ఒబిసి)గా వర్గీకరించబడిన సామాజికవర్గమైన కున్బి కుల ధృవీకరణ పత్రాలను మరాఠాలకు జారీ చేయడానికి ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించగా, జరంగే తన ఐదు రోజుల నిరాహార దీక్షను విరమించారు. కాగా, రాష్ట్రంలోని తాలూకా స్థాయి కార్యాలయాలు జిఆర్‌పై చర్య తీసుకోవాలని ప్రభుత్వం కోరుతుందని తాము ఆశిస్తున్నామని, సెప్టెంబర్ 17లోపు పని ప్రారంభించాలని విజ్ఞప్తి చేస్తున్నామని జరంగే పేర్కొన్నారు. లేనిపక్షంలో కఠినమైన నిర్ణయాలు తీసుకోవలసి ఉంటుందని హెచ్చరించారు.

## శాంతిస్తున్న 'యమున'



**న్యూఢిల్లీ :** ఢిల్లీలోని ఓల్డ్ రైల్వే బ్రిడ్జి వద్ద యమునా నది నీటి మట్టం సోమవారం ఉదయం 205.22 మీటర్లకు తగ్గిందని అధికారులు తెలిపారు. అంతకుముందు రోజు 205.33 మీటర్లు ఉండగా, నీటిమట్టం ఈసీజన్‌లో గత గురువారం అత్యధికంగా 207.48 మీటర్లకు చేరగా, అది క్రమంగా తగ్గుతోంది. వరద నియంత్రణ బులెటిన్ ప్రకారం ఓల్డ్ రైల్వే బ్రిడ్జి నీటి మట్టం రాత్రి 205.02 మీటర్లు తగ్గనుంది. ఈనేపథ్యంలో ప్రజలు త్వరలో తమ ఇళ్లకు తిరిగి రావనున్నారు. అయితే వారికి తమ తమ ఇళ్లను శుభ్రం చేసుకోవడం సవాల్‌గా మారనుంది. నగరానికి యమున హెచ్చరిక గుర్తు 204.50 మీటర్లు కాగా, ప్రమాద గుర్తు 205.33 మీటర్లు. అయితే ప్రజలను తరలించడం 206 మీటర్ల నుండి ప్రారంభమవుతుంది. గత మంగళవారం నది ప్రమాద స్థాయిని దాటి ప్రవహించడంతో, పాత రైల్వే వంతెనపై రాకపోకలు నిలిచిపోయాయి. ఈ పరిస్థితి దాదాపు 10,000 మందిని నిరాశ్రయులను చేసింది. నది ప్రవాహాని, సంభావ్య వరద ప్రమాదాలను ట్రాక్ చేయడానికి పాత రైల్వే వంతెన కీలకమైన పరిశీలన కేంద్రం గా పనిచేస్తుంది. వరద నియంత్రణ విభాగం ప్రకారం, హత్నికుండ్ బ్యారేజీ 44,210 క్యూసెక్కుల నీటిని విడుదల చేసింది. వజీరాబాద్ బ్యారేజీ నుంచి 62,620 క్యూసెక్కుల నీరు విడుదలైంది. బ్యారేజీల నుండి విడుదలయ్యే నీరు సాధారణంగా ఢిల్లీకి చేరుకోవడానికి 48 నుండి 50 గంటలు పడుతుంది. గత కొన్ని రోజులుగా నది దాని ఒడ్డున ఉన్న అనేక ప్రాంతాలను వరద ముంచెత్తింది. నదికి సమీపంలోని లోతట్టు ప్రాం తాల నుండి తరలించబడిన ప్రజలను తాత్కాలికంగా ఉంచడానికి ఢిల్లీ—మీరట్ ఎక్స్‌ప్రెస్‌వేపై, మోరిగేట్ సమీపంలోష మయూర్ విహార్‌లో టెంట్లు ఏర్పాటు చేశారు. మొనాస్టరీ మార్కెట్, మదన్‌పూర్‌ఖాదర్, యమునా బజార్ వంటి ప్రాంతాలు వరదల్లో మునిగిపోయాయి. దీని వలన ప్రజలను సహాయ శిబిరాలకు తరలించారు. 2023లో ఢిల్లీ అత్యంత దారుణమైన వరద పరిస్థితిని ఎదుర్కొంది. ఆ సమయంలో అనేక ప్రాంతాలు మునిగిపోయాయి. దీని ఫలితంగా 25,000 మందికి పైగా ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. జూలై 13, 2023న యమునా నది ఆల్‌టైమ్ గరిష్ఠ స్థాయి 208.66 మీటర్లను తాకింది. కీలక ప్రదేశాలతో సహా ఢిల్లీలోని అనేక ప్రాంతాలలో వరదలు సంభవించాయి.

## ప్రపంచ వాణిజ్య సవాళ్లను అవకాశాలుగా మార్చుకోవాలి

ఇఇపిసి 'ప్లాటినం జూబ్లీ'ని ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగం



**న్యూఢిల్లీ :** ప్రపంచ వాణిజ్యాన్ని కొత్త అవకాశాలుగా మార్చడానికి భారతదేశం తన అసాధారణ సామర్థ్యాలను ఉపయోగించుకోవాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు. సోమవారం ఇక్కడ జరిగిన ఇంజనీరింగ్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ (ఇఇపిసి) ప్లాటినం జూబ్లీని ఉద్దేశించి ఆమె ప్రసంగించారు. గత ఏడు దశాబ్దాలుగా భారతదేశ ఇంజనీరింగ్ ఎగుమతుల గమ్యస్థానాలు గణనీయంగా మారాయని ఆమె నొక్కిచెప్పారు. ఇఇపిసి ఈ పరివర్తన ప్రక్రియను నిరవధికంగా కొనసాగించి 'నేషన్ ఫస్ట్' అనే స్ఫూర్తితో భారతదేశ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేసే దిశగా పనిచేయాలని రాష్ట్రపతి ఆకాంక్షించారు. 'దేశంలో అందుబాటులో ఉన్నటువంటి అసాధారణ సామర్థ్యాలను ఉపయోగించుకోవడం ద్వారా ప్రపంచ వాణిజ్యం యొక్క సవాళ్లను అవకాశాలుగా మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనాఉంది' అని ముర్ము చెప్పారు, తక్కువ వ్యయ ంతో అధిక నాణ్యత కలిగిన ఇంజనీరింగ్ ఉత్పత్తులు భారతదేశానికి గొప్ప బలం అన్నారు. గత 10 సంవత్సరాలలో భారతదేశ ఇంజనీరింగ్ ఎగుమతులు 70బిలియన్ అమెరికన్ డాలర్ల నుండి 115 బిలియన్ అమెరికన్ డాలర్లకు పెరిగాయన్నారు. గత దశాబ్దంలో అంతర్జాతీయ వాణిజ్యంలో అనేక సవాళ్లు ఉన్నాయని మేం పరిగణనలోనికి తీసుకున్నప్పటికీ ఎగుమతుల్లో ఈ పెరుగుదల చాలా తక్కువగా కనిపిస్తుందని ముర్ము తెలిపారు.అంతర్జాతీయ మార్కెట్, భారతీయ ఉత్పత్తుల మధ్య ఇఇపిసి ఒక వారధిగా పనిచేస్తున్నదని పేర్కొన్నారు. ప్రపంచం విలువ గొలుసులో భారతదేశం పాత్రను విస్తరించాలని రాష్ట్రపతి ఇఇపిసిని కోరారు. వాణిజ్య క్రమం, అంతర్జాతీయ క్రమంలో జరుగుతున్న మార్పుల కారణంగా ఇఇపిసి పాత్ర ముఖ్యమైనదన్నారు. ఆర్థికరంగంలో ముఖ్యమైన భాగస్వామిగా ఉన్నందువల్ల మరింత దృఢ సంకల్పంతో వ్యవహరించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నొక్కిచెప్పారు. భారతదేశంలో ప్రపంచంలోనే అతిపెద్ద గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు, ఇఇపిసి వంటి వాటాదార్లు భారతదేశాన్ని గ్లోబల్ ఇన్నోవేషన్ సెంటర్‌గా మార్చడానికి ముందుకు సాగాలని, దీనికి అనుకూలమైన ప్రోత్సాహకాల ఏర్పాటు, పర్యావరణ వ్యవస్థను అందించాలని రా ష్ట్రపతి కోరారు.

ట్రంప్ టారిఫ్‌లతో నష్టపోయిన ఎగుమతిదారులకు

## సమగ్ర ప్యాకేజీకి కసరత్తు

నిర్మలా సీతారామన్



**న్యూఢిల్లీ:** అతిభారీస్థాయిలో అమెరికా విధించిన 50 శాతం సుంకాలవల్ల తీవ్ర ప్రభావానికి గురయ్యే భారత ఎగుమతిదారులకు మద్దతుగా ఒక సమగ్ర ఆర్థిక సహాయ పథకం తయారు చేసేందుకు ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోందని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ చెప్పారు. భారతదేశం నుండి అమెరికాకు ఎగుమతయ్యే వివిధ రంగాలకు చెందిన సరుకులపై టారిఫ్‌లను మదింపు వేసే ప్రక్రియ కొనసాగుతోందని, అనేక ప్రభుత్వవిభాగాలు ఈ పనిలోనే నిమగ్నమై ఉన్నాయని చెప్పారు. రెండో విడతగా ఆగస్టు 27వ తేదీ నుండి ట్రంప్ యంత్రాంగం అమలులోకి తీసుకువచ్చిన 25 శాతం పెనాల్టీ టారిఫ్‌ల బారిన పడిన పలు పరిశ్రమలు ఆ ప్రభావం గురించి సంబంధిత శాఖలకు లేదా మంత్రులకు తమ గోడు వెళ్ళబోసుకుంటున్నాయని, ఆ సమాచారాన్ని క్రోడీకరించి ఒకచోట చేరుస్తున్నామని పిటిఐ వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మంత్రి సీతారామన్ చెప్పారు. ''మన ఎగుమతిదారులు, పరిశ్రమలు ఏ మేరకు ఈసుంకాల ప్రభావంవల్ల నష్టపోతున్నాయో ఆసమాచారాన్ని అంతటినీ వివిధ ప్రభుత్వ విభాగాలకు, శాఖలకు తెలియజేస్తున్నాయి, ఆ సమాచారం ఆధారంగా ఒక సమగ్ర ప్యాకేజీ రూపొందించి ఎగుమతిదారులకు మద్దతు ఇచ్చేందుకు వీలు కలుగుతుంది, రెండు విడతలుగా అమెరికా విధించిన 50 శాతం సుంకాలవల్ల ఎగుమతిదారులు తీవ్ర ప్రభావానికి గురవుతున్నారు'' అని మంత్రి చెప్పారు. ''ఇప్పటివరకూ ఎంత నష్టం జరిగిందనే విషయాన్ని మేం ఎలా అంచనావేయగలం? అందువల్ల ప్రతిమంత్రిత్వశాఖతోనూ సంబంధిత ఎగుమతిదారులు, పరిశ్రమలు మాట్లాడాలి, ఆ సమాచారాన్ని మంత్రులకు, సంబంధిత వివిధ విభాగాలకు తెలియజేయాలి, అప్పుడే మేం వాటిని ఒకచోట క్రోడీకరించి పరిశీలన చేయగలం'' అన్నారు. ప్రపంచంలో ఏ దేశంపైనా విధించనంత భారీ సుంకాన్ని ట్రంప్ భారత్‌పై విధించారు. బ్రెజిల్,భారత్ రెండు దేశాలపైనా 50 శాతం మేరకు సుంకాలు విధించారు. భారత్‌పై ఆగస్టు ఏడో తేదీ నుండి 25శాతం అదనపు సుంకాలు అమలులోకి తెచ్చారు. రష్యా నుండి చమురు కొనుగోలు చేస్తూ, ఆ దేశంతో వ్యాపారం చేస్తున్నందుకుగాను మరో 25 శాతం పెనాల్టీ విధించి ఆగస్టు 27వ తేదీ నుండి అమలులోకి తెచ్చారు. రష్యా నుండి ముడి చమురు దిగుమతి చేసుకుని దానిని శుద్ధిచేసి ఇతర దేశాలకు విక్రయించడం ద్వారా ఆదేశానికి భారత్ భారీ లాభాలు సమకూరుస్తోందని, ఈ ధనంతోనే పుతిన్ ఉక్రేన్‌లో యుద్ధం కొనసాగిస్తున్నారని, ఆ యుద్ధం కొనసాగడానికి పరోక్షంగా భారత్ కారణమని ట్రంప్ తీవ్ర ఆరోపణలు చేసినప్పటినుండీ భారత్—అమెరికా మధ్య సంబంధాలు క్షీణదశలో ప్రయాణిస్తున్నాయి. ఈ భారీ సుంకాలవల్ల ప్రధానంగా కార్మికులు,కార్మికశ్రమ అత్యధికంగా ఉండే టెక్స్‌టైల్స్, వస్త్రాలు, రత్నాలు, ఆభరణాలు, రొయ్యలు, తోలు ఉత్పత్తులు,చెప్పులు, పాడి ఉత్పత్తులు, రసాయనాలు,ఎలక్ట్రానిక్స్, మెకానికల్ యంత్ర విభాగాలకు నష్టం కలుగుతుంది. ఫార్మా, ఇంధన ఉత్పత్తులు, ఎలక్ట్రానిక్ వస్తువులు ఈ భారీ సుంకాల బారి నుండి తప్పించుకున్నాయి. 2024—25 ఆర్థిక సంవత్సరంలో భారత్ నుండి 437.42 బిలియన్ డాలర్లు విలువైన 20 శాతం ఎగుమతులు జరిగాయని అమెరికా లెక్కకట్టింది. 2021—22 ఆర్థిక సంవత్సరం నుండి అమెరికాకు అతిపెద్ద వాణిజ్యభాగస్వామిగా ఉంది. 2024—25 ఆర్థిక సంవత్సరంలో రెండు దేశాలమధ్యా వస్తు ఎగుమతుల వాణిజ్యం 131.8 బిలియన్ డాలర్లుగా నమోదైంది. ఇందులో 86.5 బిలియన్ డాలర్లు ఎగుమతులు ఉండగా, 45.3 బిలియన్ డాలర్ల మేరకు దిగుమతులు ఉన్నాయని నిర్మలా సీతారామన్ పిటిఐ ఇంటర్వ్యూలో చెప్పారు.

**22వ తేదీ నుండి దాదాపు 400 వస్తువుల ధరల తగ్గుదల...**

0వస్తుసేవల పన్ను (జిఎస్‌టి)లో ప్రజలకు మేలుచేసేవిధంగా మైలురాయి ఘట్టం వంటి సంస్కరణలు తీసుకువచ్చామని మంత్రి చెప్పారు. జిఎస్‌టి పన్ను రేటు హేతుబద్ధీకరణవల్ల ప్రతి కుటుంబం అనేక వస్తువుల కొనుగోళ్ళలో ఎంతో లాభపడుతుందని, దీనివల్ల వినియోగం, కొనుగోళ్ళు భారీగా పెరుగుతాయని, ఆర్థిక వ్యవస్థకు కొత్త ప్రోత్సాహం వస్తుందని నిర్మలాసీతారామన్ చెప్పా రు. ఈ విషయాలను తాను వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నానన్నారు. ఇప్పటికే కొన్ని పరిశ్రమలు కొత్త ధరలను ప్రకటించాయని, కొద్దిరోజుల వ్యవధిలోనే కార్ల కంపెనీలు, ప్రభుత్వరంగ బీమా కంపెనీఉ,చెప్పులు,వస్త్రాల బ్రాండ్స్ వారు కూడా ఇప్పటికే గణనీయంగా ధరలు తగ్గించారని మిగిలిన రంగాలవారు కూడా మెల్లిగా ధరలు తగ్గిస్తారని చెప్పారు. కొత్తగా ఆమోదించిన రెండు శ్లాబుల విధానం ఈనెల 22వ తేదీ నుండి అమలులోకి వస్తుందని, ఇక అప్పటినుండీ సబ్బుల దగ్గర నుండి కార్ల వరకూ దాదాపు 400 రకాల వస్తువుల ధరలు తగ్గుతాయని, ప్రజలకు ఎక్కువగా అందుబాటులోకి రావడంవల్ల కొనుగోళ్ళు భారీగా పెరుగుతాయని మంత్రి నిర్మలాసీతారామన్ చెప్పారు. దసరా శరన్నవరాత్రుల మొదటి రోజు నుండీ ఈ ధరలు అందుబాటులోకి వస్తాయన్నారు. వ్యక్తుల ఆరోగ్యం, జీవిత బీమాలకు పన్ను లేదు. అదేవిధంగా ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే వస్తువులపైన, బాగా విలాసవంతమైన వస్తువులపైన అత్యధికంగా 40 శాతం పన్ను విధించారు. ఈ సంస్కరణలు దేశంలోని 140 కోట్లమంది ప్రజలకు ఉపయోగపడతాయని ఆమె చెప్పారు.

# సాంప్రదాయక,శాస్త్రీయ వైద్యాల మిక్స్

వెనకటికొకడు – పిచ్చి ముదిరింది, తలకు రోకలి చుట్టండి అన్నాడట. సకల విద్యలకు, కళలకు భారతదేశమే మూలమని విశ్వసించే ఛాందసుల వ్యవహారం అలాగే ఉంది. ఆ మాట అన్నామంటే ప్రాచీన భారతదేశంలో ప్రాచుర్యం పొందిన గణితం, వైద్యం, నాట్యశాస్త్రం తదితర విద్యలను చిన్నచూపు చూడటం కానేకాదు. వేదగణితం, ఆయుర్వేదం భారతీయుల సొంతం. అయితే అవి మన చాదస్తాలు, గోప్యత, గురు–శిష్య పరంపరతో ఒకానొక దశలో అభివృద్ధిని కోల్పోయాయి. ప్రపంచమంతా శాస్త్రం(సైన్స్) అభివృద్ధి చెందుతూ ఉంటే మన విద్యలు శాస్త్రీయంగా అభివృద్ధికి నోచుకోలేదు. వేద గణితం గూర్చి మనం ఎంత గొప్పగా చెప్పుకున్నా అది శాస్త్రవిజ్ఞానం అభివృద్ధిలో భాగం కాలేకపోయింది. శాస్త్రీయంగా అభివృద్ధి చెందిన ఇంగ్లీషు వైద్యం (అల్లోపతి) ప్రజలకు గగనకుసుమంగా ఉన్నంతకాలం, అయ్యవార్లు వంశపారంపర్యంగా అలవరుచుకున్న ఆయుర్వేద వైద్యమే ప్రజలకు ఎంతో కొంత దిక్కు అయింది. స్వాతంత్ర్యానంతరం 70 ఏళ్లకైనా అత్యధిక జనాభాకు ఇంగ్లీషు వైద్యం, మందులు అందుబాటులోకి వచ్చాయి. జనరిక్ మందుల తయారీ, ఎగుమతిలో మనమే టాప్ అని ఘనంగా చెప్పుకోవచ్చు. అదే సమయంలో ఆయుర్వేదం, యునానీ, సిద్ధ, ప్రకృతి వైద్యం వంటి దేశీయ చికిత్సారీతులు ప్రభుత్వ ప్రోత్సాహంతో, కొందరు వ్యక్తుల కృషితో వర్ధిల్లుతున్నాయి. ఛాందస భావాలలో విశ్వాసం మెండుగా ఉన్న బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చాక యోగాతోపాటు, ఆయుర్వేదంకు రాజపోషణ పెరిగింది. బాబా రాందేవ్ లాంటివాళ్లు కాషాయాన్ని ఆశ్రయించి స్వల్పకాలంలోనే ఆయుర్వేద వైద్య వ్యాపారిగా గణుతికెక్కారు. తప్పుడు పబ్లిసిటీకి అప్పుడప్పుడూ కోర్టులనుంచి ఛీవాట్లు తింటుంటారు.

ప్రజాపక్షం 09-09-2025, మంగళవారం

ఏ వైద్య రీతి దాని మార్గంలో అది అభివృద్ధి చెందవచ్చు. ప్రజల ఆదరణ, వ్యామోహం బట్టి బతికి బట్టకడుతూ ఉంటాయి. ఇప్పుడు సమస్య ఏమంటే ఎంబిబిఎస్ (బ్యాచిలర్ ఆఫ్ మెడిసిన్ అండ్ సర్జరీ), బిఎఎంఎస్ (బ్యాచిలర్ ఆఫ్ ఆయుర్వేదిక్ మెడిసిన్ అండ్ సర్జరీ)లను కలగలిపి పుదుచ్చేరిలోని జిప్‌మర్‌లో ఐదేళ్లకు పైబడిన డిగ్రీ కోర్సు చేయటానికి కేంద్రప్రభుత్వం ప్రతిపాదించిందట! ఆ పైన ఒక సంవత్సరం ఇంటర్న్‌షిప్, రెండు డిగ్రీలు ఇస్తారట! అరోవిల్లో ఫౌండేషన్ సిద్ధం చేసిన ఈ ప్రతిపాదనను వైద్య, కుటుంబ సంక్షేమ, ఆయుష్ కేంద్ర సహాయమంత్రి ప్రతాపరావు జాదవ్ మే 27న అట్టహాసంగా ఈ వినూత్న ప్రయోగ ప్రకటన చేశారు. మొదటి దశకు సిలబస్ సిద్ధంగా ఉందట. దేశంలో వైద్య విద్యను నియంత్రించే నేషనల్ మెడికల్ కౌన్సిల్, వైద్యశాస్త్ర ప్రవీణులు, సంస్థలు, పరిశోధనా సంస్థలు సమర్ధత ప్రాతిపదికగా ఈ సిలబస్ తయారు చేశాయట. అయితే ఆర్‌టిఐ ప్రశ్నకు సమాధానంగా లభించిన డాక్యుమెంట్ల ప్రకారం, వైద్య విద్య కొత్త కోర్సులు, సిలబస్ నిర్ణయించే ఎన్ఎంసి, భారతీయ వైద్య రీతి మెడిసిన్ జాతీయ కమిషన్‌లకు ఈ ప్రతిపాదనలో పాత్ర లేక పోవటం హాస్యాస్పదంగా ఉంది.

వివిధ వైద్య రీతులను కలగలిపే విద్య అశాస్త్రీయం అని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఖండించింది. ప్రజల ప్రయోజనం రీత్యా ఈ 'తిరోగమన ప్రతిపాదనను' ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. కేరళకు చెందిన ఆర్‌టిఐ కార్యకర్త డాక్టర్ కె.వి.బాబు పంపిన దరఖాస్తుకు ఆ ప్రతిపాదన గూర్చి సమాచారమివ్వటానికి జిప్‌మర్ తిరస్కరించింది. కేంద్రమంత్రి అట్టహాసంగా ప్రకటించిన కషాయం కోర్సు గూర్చి దాపరికమెందుకూ? అరోవిల్లి కార్యదర్శి మాత్రం దీనిపై చర్చలు జరిగాయని ధృవీకరించారు గాని వివరాలు వెల్లడించలేదు.

ఎంబిబిఎస్, బిఎఎంఎస్ డిగ్రీలు రెండూ ఒకే కోర్సు కింద ప్రదానం చేసేందుకు అనుమతించే చట్టం ఏదీ దేశంలో లేదు. నేషనల్ మెడికల్ కౌన్సిల్‌తో చర్చించకుండా ఈ కలగూరగంప కోర్సును ఎలా ప్రవేశపెడతారో దాన్ని ప్రకటించిన మంత్రికైనా తెలుసో, లేదో! 21వ శతాబ్దంలో కూడా ఆధునిక ప్రపంచరీతులను, శాస్త్రీయ విజ్ఞానాభివృద్ధిని చూడనొల్లనివారు మంత్రులుగా ఉండటం దౌర్భాగ్యం.

# వెనుజులా కబళింపుకై అమెరికా యుద్ధ నౌకలు



బుడ్డిగ జమీందార్
9849491969

లాటిన్ అమెరికా దేశమైన వెనుజులా వామపక్ష అధ్యక్షుడు మదురో ప్రభుత్వాన్ని కూల్చి అమెరికా తన కీలుబొమ్మ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోటానికి 8 యుద్ధ నౌకలు, దాదాపు 4,500 మంది మిలిటరీ సిబ్బందితో కూడి న అమెరికా నావికా దళం వెనిజులా తీరానికి సమీపంలో మోహరించింది. న్యూస్‌వీక్ అందించిన సమాచారం ప్రకారం గైడెడ్ క్షిపణి డిస్ట్రాయరు యుఎస్ఎస్ జాసన్ డన్‌హామ్ యుఎస్ఎస్ గ్రేవీ, లిటోరల్ యుద్ధనౌకలు, యుఎస్ఎస్ మినియాపొలిస్‌లు ఇప్పటికే వెనుజులా జలాలను చుట్టుముట్టాయి. రెండు ఉభయచర రవాణా డాక్‌లు, పి8 సముద్ర పట్రోల్ విమానాలు ప్యూర్టోరికో సమీపంలో ఉండి వెనుజులాపై దాడికి సిద్ధంగా ఉన్నాయి. అణుశక్తితో నడిచే జలాంతర్గాములు కూడా వెనుజులా సమీప జలాల్లో గస్తీ తిరుగుతున్నా యి. వెనుజులాలో ప్రతిపక్ష నాయకురాలు ఫాసిస్టు మారియా కొరినా ట్రంప్‌కు మద్దతు పలికింది. ఏ దేశంపైనైనా యుద్ధం చేసి ఆ దేశంలో తన అనుకూల ప్రభుత్వాన్ని తెచ్చుకోవాలంటే ముందుగా ఒక దుష్ప్రచార నినాదాన్ని తన మీడియా ద్వారా అమెరికా సామ్రాజ్యవాదం తన మిత్ర దేశాలతో తెరమీదికి తీసుకొస్తుంది. ఈ నినాదాన్ని ప్రజాబాహుళ్యంలోకి తీసుకెళ్లి యుద్ధాన్ని చేస్తుంది అమెరికా.

''ఉగ్రవాదం పై గ్లోబల్ యుద్ధం'' పేరిట అఫ్ఘనిస్తాన్‌పైనా, 'చెడుఅక్షంపై యుద్ధం' నినాదంతో ఇరాక్‌పైనా, 'కొసావాలో జాతి ప్రక్షాళణను ఆపండి' పేరిట యుగోస్లావియాపైన, 'గరిష్ఠ ఒత్తిడి' పేరన ఇరాన్‌పైనా వ్యాప్తిలోకి తెచ్చిన నినాదాలు కొన్ని ఉదాహరణలు మాత్రమే. వీటికి తోడు 'ప్రజాస్వామ్యం కోసం', 'మానవ హక్కుల కోసం', 'నియమాల ఆధారిత ప్రపంచ నిబంధనలు మొదలగు సూత్రాలను తరచూ అమెరికా యుద్ధాల కోసం వాడుకొంటుంది. తాజాగా ఇప్పుడు వెనుజులాపై ప్రయోగించి ప్రచారం చేస్తున్న యుద్ధ నినాదం 'మాదక ద్రవ్యాల వ్యతిరేకం' గా తీసుకొచ్చింది. కానీ వాస్తవానికి చైనా, రష్యాల అనుకూల వామపక్ష ప్రభుత్వాన్ని వెనుజులాలో కూలదోయటమే ట్రంప్ ప్రధాన లక్ష్యం. 1989 లో పనామాపై కూడా ఇటువంటి మాదక ద్రవ్యాల నినాదంతో అమెరికా 27 వేల మంది సైనికులతో దాడిచేసి పనామాను వశపర్చుకొని, పనామా కాలువపై ఆధిపత్యాన్ని సాధించి, వేలాది మంది సామాన్య ప్రజలను చంపింది.

అధ్యక్షుడు మదురో మాదక ద్రవ్యాల విక్రేతేగానీ చట్టబద్ధమైన అధ్యక్షుడు కాదని, నార్కో టెర్రరిస్టు అని పేర్కొంటూ తనను అరెస్టు చేస్తే ఇది వరకు ప్రకటించిన వైట్‌హౌస్ బహుమతి 250 లక్షల డాలర్ల నుంచి ఇప్పుడు 500 లక్షల డాలర్లకు పెంచింది.

వెనుజులాపై తిరగబడటానికి యుద్ధ నౌకలు తమ సముద్ర జలాల్ని ఉపయోగించకోవచ్చునని దక్షిణ కరీబిక్ దీవుల దేశం ట్రినిడాడ్, టొబాగో లు ఈ ఆపరేషన్‌కు మద్దతు ప్రకటించాయి. తమ భూభాగంలో మిలిటరీ స్థావరాల ఏర్పాటుకు అంగీకరించాయి. అమెరికా విదేశాంగ మంత్రి రూబియో మెక్సికో, ఈక్వెడార్ దేశాల మద్దతు కోసమై వెళ్లనున్నాడు. ఇప్పటికే ఈక్వెడార్ లో ట్రంప్ మిత్రుడు ఫాసిస్టు అధ్యక్షుడు డేనియల్ నోబోవా విదేశీ సైనిక స్థావరాలను ఆహ్వానించాడు. వెనుజులాపై సైనిక దాడిని సమర్థిస్తానన్నాడు. ఫ్రెంచ్ అధ్యక్షుడు మాక్రాన్ తన మద్దతును ధృవీకరించాడు. కెనడా, ఇటలీ, యూ.కె, మద్దతు అమెరికా పొందింది. ఇక యుద్ధమే తరువాయిగా అన్నట్టు పావులు కదులుతున్నది. వెనుజులా ఆక్రమణ ద్వారా దక్షిణ సెంట్రల్ అమెరికాలో చైనా వాణిజ్య సంబంధాలను దెబ్బతీసే భాగంగా కూడా ఈ యుద్ధ ప్రయత్నాలు జరుగుతున్నాయి.

మరోవైపున వెనిజులా అధ్యక్షుడు మదురో గస్తీ కోసం సముద్ర జలాల్లోకి యుద్ధ నౌకలను పంపాడు. అనేక డ్రోన్‌లను సిద్ధం చేశాడు. కొలంబియా సరిహద్దుకు 15 వేల మంది సైనికుల్ని పంపాడు. లక్షలాది మంది సగం శిక్షణ పొందిన మిలీషియా సభ్యులను ప్రత్యామ్నాయంగా సిద్ధపరిచాడు. పాలన మార్పునకు సైనిక ఉగ్రదాడిని ప్రోత్సహిస్తున్న వాషింగ్టన్‌ను మదురో ఖండించాడు. దేశ పౌరులను మిలీషియాలో చేరమని మదురో పిలుపునిచ్చాడు. గత 20 రోజుల నుంచి మాపై ముట్టడి ప్రయత్నాలు పెరిగే కొద్దీ మేమింకా బలపడ్తున్నామని మదురో ప్రకటించాడు. వెనుజులాను రక్షించటానికి సహాయమందించవల్సిందిగా ఐరాసకు ఇతర దేశాలకు మదురో విజ్ఞప్తి చేశాడు. ఒకవేళ యుద్ధం అనివార్యమైతే ప్రజాబలం నెగ్గుతుందా లేక యుద్ధోన్మాదం నెగ్గుతుందో వేచి చూడాలి. చైనా వంటి దేశాల ఖండనే తప్ప ప్రత్యక్షంగా మద్దతు చేస్తున్న జాడ కనబడటం లేదు. కానీ కొన్ని దేశాలు సామ్రాజ్యవాదంపై ఆర్థికంగా ఆధారపడి తమ అధికారాన్ని రక్షించుకోటానికి తమ దేశ పౌరులను, కార్మికులను అమెరికాకు ఫణంగా పెడుతున్నారు.

ప్రపంచ ముడిచమురు నిల్వల్లో వెనుజులా దేశం 20 శాతంతో అగ్రభాగాన ఉంది. కానీ ప్రపంచ ముడి చమురు ఉత్పత్తిలో 1 శాతం కూడా లేదు. సామ్రాజ్యవాద దేశాలు వెనుజులాను దిగ్బంధనంచేయటం, సోషలిజం దిశగా సాగుతున్న ఆదేశాన్ని అడుగడుగునా అడ్డపడటం కోసం వెనుజులా దేశంపై రాజకీయ, ఆర్థిక ఆంక్షలు విధించటం ప్రధాన కారణాలు. ద్రవ్యోల్బణం కొంచెం తగ్గి 2025 నాటికి 400 శాతానికి ఉంది అంటే ఆర్థికంగా ఎంత వెనుకంజలో ఉందో అర్థమవుతుంది. నిరుద్యోగం 6శాతమే ఉండటం గమనార్హం. వెనుజులా జీడీపీలో అగ్రభాగం 95 శాతం వరకూ ముడిచమురు ఎగుమతులపైనే ఆధారపడింది. అటువంటి ఎగుమతులను జరగనివ్వకుండా ఆంక్షలతో వెనుజులా ఆర్థిక వ్యవస్థను అమెరికా చిదిమేస్తుంది.

వెనుజులా అంటే అమెరికాకు ఎందుకీ కక్ష, వైరం? సరళీకృత ఆర్థిక విధానాల సారాంశంలో ఒక భాగం ముడి సరుకులను కారుచౌకగా కొనటం, తద్వారా ఉత్పత్తి కాబడిన యంత్రాలు, యంత్ర పరికరాలు, యుద్ధ సామగ్రి విలువ పెంచి వర్ధమాన దేశాల ప్రజల కొనుగోలు శక్తి క్షీణింపజేయటం. బొలీవియన్ విప్లవ పార్టీ నాయకుడు హ్యూగో ఛావెజ్ నాలుగుసార్లు వెనిజులా అధ్యక్షునిగా (1999–2013) అనేక ప్రజా అనుకూల పథకాలు ప్రవేశపెట్టి ఆర్థికవ్యవస్థను గాడిన పెట్టాడు. తన మరణానంతరం మదురో అధికారంలోకి వచ్చాడు. ఛావెజ్ వెనుజులా దశదిశను మార్చాడు. 1970 దశకంనుండి చమురు ధరలు విపరీతంగా పెరగగా విదేశీ ఆదాయం ప్రైవేటు రంగ చమురు పరిశ్రమాధికారుల (ఎక్కువ అమెరికా కంపెనీలు)కు దక్కేవి. చమురు పరిశ్రమలను ఛావెజ్ జాతీయం చేశాడు.

2005 లో భూ సంస్కరణలు అమలు చేశాడు. ఇదే సంవత్సరంలో 13 లాటిన్ అమెరికా దేశాలు కలిసి వాణిజ్య సమాఖ్యగా ఏర్పడినాయి. ఈ 3 ప్రధాన కారణాల నుంచి నష్టం పొందిన కార్పొరేట్ కంపెనీలు అప్పటి నుంచి ఇప్పటిదాకా ఆంక్షల రూపంలో వెనుజులాపై దాడికి దిగటమేగాక , 2009 లో కొలంబియాను ఉసిగొల్పి వెనుజులాపై యుద్ధం చేసి పరాభవం పొందిన అమెరికా ఇప్పుడు మరలా ప్రత్యక్ష యుద్ధానికి ఎత్తుగడలు వేస్తున్నది. తిరిగి తన అనుకూల ప్రభుత్వాన్ని నియమించటం కోసం పావులు కదుపుతోంది.

# గుజరాత్ మోడల్ 'చట్టబద్ధ అవినీతి'

## కేంద్ర దర్యాప్తు సంస్థల కంటికి కనిపించదా?



ఎన్.తిర్మల్

అవినీతి అష్టాదశ రూపాలుగా విస్తరిస్తోంది. అందులో చట్టబద్ధ అవినీతి కూడా ఓ ప్రధాన రూపంగా మారిపోయింది. ఇప్పుడు పాలకులకు అదే కామధేనువు, కల్ప వృక్షం కూడానూ? ఓట్లను సరకుగా మార్చి, కొనుగోలు రూపంలోకి మార్చిన రాజకీయాలు బయటకు ఎన్ని చిలుక పలుకులు పలికినా.. లోపల అందివచ్చిన రూపం లో దండుకోవడమే లక్ష్యంగా భారీ ప్రాజెక్టులు, పథకాలు రూపకల్పన చేసుకుంటున్నారు. అప్పులు, పరోక్ష పన్నుల రూపంలో ప్రజలకు నొప్పి తెలియకుండా సొమ్ములు పోగేసుకుంటున్న ఆధునిక ప్రభుత్వాలు ప్రజలకు పేదరికం పేరుతో,నగదు బదిలీ పేరుతో కొన్ని పథకాలను ఎరవేసి, ఓట్లు కొనుగోలు పరోక్ష రూపాలుగా మార్చుకున్నారు. ఉచితానుచితాల పేరుతో సామాజిక అభివృద్ధికి మంగళం పాడుతున్నారు. ఎన్నో త్యాగాలతో కూడబెట్టిన ప్రభుత్వ రంగ ఆస్తులను, సంస్థలను నష్టాల పేరుతో తమ సన్నిహిత ఆశ్రిత పెట్టుబడిదారులకు చౌక ధరలకు అమ్మకం చేస్తున్నారు.

ప్రభుత్వ ఆస్తులు ప్రైవేటుపరం చేస్తున్నారు. పరస్పర ప్రయోజనం పేరుతో పెట్టుబడి దారులు, పాలక రాజకీయ పార్టీల మధ్య అనుబంధం రోజురోజుకు బలోపేతం అవుతుంది. చట్టబద్ధ అవినీతికి సైతం మార్గాలు అన్వేషణ జరుగుతోంది. అందులో ఒకానొక రూపమే ఎలక్టోరల్ బాండ్ల వ్యవహారం. చట్టబద్ధ అవినీతి సాక్ష్యాధారాలతో సహా బయటపడినా కేంద్ర దర్యాప్తు సంస్థలైన ఇడి, సిబిఐ, ఐటి లాంటి సంస్థలు మౌనరూపం దాల్చడం వెనుక ఆంతర్యం ఏమిటి!? చట్టబద్ధమైన అవినీతి నిగ్గు తేల్చవలసిన అవసరం లేదా? ఈ ఎలక్టోరల్ బాండ్ల వ్యవహారం కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత 2017లో రూపుదిద్దుకుంది. ఎన్నికల ఖర్చు నిధులు సమకూర్చుకోవడంలో పారదర్శకత పేరుతో ప్రజా ప్రాతినిధ్య చట్టం1951ప్రకారం, సెక్షన్ 29(ఎ) ప్రకారం 7 జాతీయ పార్టీలు, 24 గుర్తింపుపొందిన ప్రాంతీయ పార్టీలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా వెయ్యినుండి కోటిరూపాయల వరకు ఎలక్టోరల్ బాండ్లు రూపంలో చట్ట బద్ధంగా నిధుల సమీకరణకు అవకాశం కల్పించారు. 2018లో చట్టమైన ఈ ఎలక్టోరల్ బాండ్ల వ్యవహారం 2019 సాధారణ ఎన్నికల నుండి 2024 సాధారణ ఎన్నికల వరకు యథేచ్ఛగా చట్టబద్ధమైన రూపంలో రాజకీయ పక్షాలు నిధులు సమకూర్చుకున్నాయి. అయితే సమాచారహక్కు చట్టం సెక్షన్ 19(1)(ఏ) ప్రకారం సుప్రీంకోర్టు ఈ చట్ట బద్ధ అవినీతిరూపం ఎలక్టోరల్ బాండ్ల బ్యాన్ చేసేవరకు 18,299 ఎలక్టోరల్ బాండ్ల రూపంలో 9,857కోట్ల రూపాయలు ఆయా రాజకీయ పక్షాల అకౌంట్స్‌లో జమ అయ్యాయి. మెజార్టీ భాగం 6,060కోట్ల రూపాయలు అంటే 47.5శాతంతో కేంద్రంలో అధికారం లో ఉన్న బిజెపి పార్టీ అగ్రస్థానంలో నిలిచింది. ఆ తర్వాత స్థానంలో తృణమూల్ కాంగ్రెస్ 1609 కోట్లు, కాంగ్రెస్ 1421కోట్లు, ఇంకా తెలంగాణాలోని బిఆర్ఎస్, జెయంయం,యన్సిపి,ఆప్ లాంటి పార్టీలు తర్వాత స్థానంలో నిలిచాయి.

ఇక సుప్రీంకోర్టు ఈ చట్టబద్ధ పాపంలో భాగం అయిన దాతలు పేర్లు రహస్యంగా ఉంచడాన్ని తప్పు పట్టే వరకు ఈ వ్యవహారంలో జరిగిన నీకిది, నాకిది అన్న చట్టబద్ధ అవినీతి వ్యవహారం బయటపడలేదు? ఎలక్టోరల్ బాండ్లు కొనుగోలు చేసిన వారిలో సింహ భాగం ఆశ్రిత పెట్టుబడిదారులు, పెద్దపెద్ద ప్రాజెక్టులు నిర్మించిన బడా కాంట్రాక్టర్లు, సంస్థలు, టోల్ ప్లాజాల కాంట్రాక్టర్లు, మందుల తయారీ సంస్థలు, ఆయా రంగాల్లో వ్యాపారులు ప్రధానంగా ఉండడంతో ఈ ఎలక్టోరల్ బాండ్లు చట్టబద్ధ అవినీతిలో మరో కోణం బయటపడింది.

2024 ఎన్నికలముందు సుప్రీంకోర్టు తీర్పుతో కన్నంలో దొరికిన దొంగల్లా ఆయా పాలక రాజకీయ పక్షాల నీతి, రీతి ఏమిటో ప్రజలకు బహిర్గతం అయ్యింది. ఇకపోతే ఈ వ్యవహారంలో మరిన్ని చీకటి కోణాలు ఇటీవల దైనిక్ భాస్కర్ అనే వెబ్‌సైట్ బయట పెట్టింది. మన ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వంలో కీలక స్థానాల్లో ఉన్న అమిత్ షా లసొంత రాష్ట్రం గుజరాత్ మోడల్ దోపిడిని బట్టబయలు చేసింది. ఇక్కడ ఓ తొమ్మిది బినామీ పార్టీల కు 2018–2024వరకు చేకూరిన4300కోట్ల రూపాయల ఎలక్టోరల్ బాండ్లు కుంభకోణం వ్యవహారం అది. చిన్నాచితక పార్టీలకు అంతపెద్ద అమౌంట్ ఎలా చేకూరింది అనేదే పెద్ద ప్రశ్న.


అయితే ఆయా పార్టీల భౌతిక స్థితి అనేక అనుమానాలకు కారణం అవుతుంది. 1)లోక్సాహి సత్తాపార్టీ 1046కోట్లు పొందగా అది మూడు ఎన్నికల్లో 6మంది అభ్యర్థులను పోటీలో నిలిపి 3997 ఓట్లు మాత్రమే పొంది, 2.27లక్షలు మాత్రమే అధికారి గా ఎన్నికల్లో ఖర్చు పెట్టింది. 2)స్వతంత్ర అభివ్యక్తి పార్టీ 663కోట్లు పొంది మూడు ఎన్నికల్లో 6మంది అభ్యర్థులను పోటీపెట్టి 11,692ఓట్లు పొంది12.18లక్షలరూపాయలు ఖర్చు చేసింది. 3)న్యూ ఇండియా యునైటెడ్ పార్టీ 608కోట్లు పొంది మూడు ఎన్నికల్లో నలుగురు అభ్యర్థుల ను పోటీపెట్టి 9029ఓట్లు పొంది, 1.61లక్షలు ఎన్నికల్లో ఖర్చు చేసింది. 4)సత్యవాణి రక్షక్ పార్టీ 416కోట్లుపొంది ఇద్దరు అభ్యర్థులను పోటీపెట్టి 1042ఓట్లుపొంది1.43లక్షలు ఖర్చు చేసింది.5) బారతీయ జనపరిషత్ పార్టీ248 కోట్లు పొంది మూడు ఎన్నికల్లో 15మంది అభ్యర్థులను బరిలో నిలిపి14324 ఓట్లు సాధించింది. 14.08లక్షలు ఎన్నికల ఖర్చుచూపింది. 6)సౌరాష్ట్ర జనతాపక్ష్ 20కోట్లు పొందిఒక అభ్యర్థిని పోటీపెట్టి140ఓట్లుపొంది1.47లక్షలు ఎన్నికల ఖర్చు చూపింది.7 ) జన్మాల్ పార్టీ 133కోట్లు పొంది ఇద్దరు అభ్యర్థులను పోటీపెట్టి480ఓట్లు సాధించి1.31లక్షలు ఎన్నికల ఖర్చు చూపింది. 8)మానవాది కార్ నేషనల్ పార్టీ120కోట్లుపొందిఇద్దరు అభ్యర్థులను పోటీపెట్టి1887 ఓట్లుపొంది. 0.82లక్షలు ఎన్నికల ఖర్చుచూపింది. 9)గరీభ్ కళ్యాణ్ పార్టీ ముగ్గురు అభ్యర్థులు పోటీపెట్టి 3979ఓట్లుపొంది, ఎన్నికలఖర్చుగా, 3.27లక్షలు చూపించింది.

గుజరాత్ రాష్ట్రంలో గుర్తింపు పొందిన ఈ తొమ్మిది రాజకీయ పక్షాలు ఎలక్టోరల్ బాండ్లు రూపంలో 4300కోట్ల రూపాయలు పొందాయి.

అన్నిపార్టీలు అధికారికంగా మూడు ప్రధాన 2పార్లమెంటు, ఒక అసెంబ్లీ ఎన్నికల్లో 43మంది అభ్యర్థులను పోటీపెట్టి 54,069ఓట్లను మాత్రమే పొందగలిగాయి. అధికారికంగా 39.02 లక్షల ఎన్నికల ఖర్చు ఈ పార్టీలు చూపించాయి. ఈ గుజరాత్ మోడల్ రాజకీయ పక్షాలకు వచ్చిన 4300కోట్లరూపాయలు ఎలెక్టోరల్ బాండ్ల సొమ్ములు ఎవరి బొక్కసాలు నింపాయి.తేలాలసిఉంది.దైనిక్ భాస్కర్ పరిశీలనలో వీటిలో 3500కోట్లు ఖర్చు అయినట్లు ఆడిట్ నివేదికలు స్పష్టం చేశాయి. అంటే ఈ తొమ్మిది పార్టీలుఎన్నికల్లో కేవలం ఖర్చుచేసింది 39.02లక్షలు మాత్రమే మిగతా వేల కోట్లు రూపాయలు ఎవరి ఖజానాకు జమ అయ్యాయి? ఈ తొమ్మిది పార్టీలకు ఎలెక్టోరల్ బాండ్లు రూపంలో నిధులు జారీ చేసిన కంపెనీలు 24రాష్ట్రాలనుండి ఉన్నాయి. వారిలో జైదూస్, ఇన్టాస్, అలెంబిక్, అరవింద్, నిర్మాలాంటి బహుళజాతి కంపెనీలు, సంస్థలు ఉన్నాయి? అవి తమ నల్లధనాన్ని తెల్ల ధనం చేసుకోవడం తో పాటు ఆదాయపన్నురాయితీ 80సిసి,80సిసిబి ప్రకారం పొందారు. తద్వారాకూడా లబ్దిపొందారు.ఇది ఆయా సంస్థలకు దక్కిన మరో ఆయాచిత లబ్ది!ఇంతకీ ఈ రాజకీయ పక్షాలు ఏపక్షం బినామీలో నిగ్గు తేల్చాల్సి న అవసరం ఉంది? ఈ రాజకీయ పక్షాలకు అందిన 4300కోట్లరూపాయల ఎలెక్టోరల్ బాండ్లు గురించి, ఇంతపెద్ద చట్టబద్ధ అవినీతి గురించి ఎందుకు కేంద్ర దర్యాప్తు సంస్థలు పట్టించుకోవడంలేదు? ఇన్ని వేలకోట్లు రూపాయలు అతీగతీ కనుక్కోవడంలో ఎందుకు అలసత్వం ప్రదర్శిస్తున్నారు. ఈ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం ఎందుకు మౌనం దాల్చుతుంది?

ఎలక్టోరల్ బాండ్లు రూపంలో జరిగిన ఈగుజరాత్ మోడల్ చట్టబద్ధ అవినీతి కుంభకోణం గురించి సమగ్ర దర్యాప్తు జరిపించాల్సిన తక్షణ అవసరం ఉంది. నిజాలు నిగ్గు తేల్చాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది. ఆధారాలేని కేసులలో దూకుడు చూపుతున్న కేంద్ర దర్యాప్తు సంస్థలు ఈవిషయంలో ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నాయి? అన్ని లెక్కలు సరితూచాల్సిన, సరిచేయాల్సిన సమయం దగ్గర పడుతుంది. కనుక గుజరాత్ మోడల్ చట్టబద్ధ అవినీతి రూపం,బినామీ మోడల్ కుంభకోణం దర్యాప్తు సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిద్వారా జరగాలని కోరుకుందాం.

సీనియర్ జర్నలిస్టు,
9441864514
ఇమెయిల్: thirmal.1960@gmail.com





చలో చండీఘడ్ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 25వ కాంగ్రెస్ 21-25 సెప్టెంబర్, 1925 చండీఘడ్ (పంజాబ్)

# రాజకీయ పంథాను మలుపు తిప్పిన సిపిఐ మూడవ కాంగ్రెస్

## మధురై, 1953–54

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మూడవ కాంగ్రెస్ (జాతీయ మహాసభ) 1953 డిసెంబర్ 27 నుంచి 1954 జనవరి 3వరకు మధురై (తమిళనాడు)లో జరిగింది. 1952లో తొలి సార్వత్రిక ఎన్నికల్లో సిపిఐ పలు రాష్ట్ర శాసనసభల్లో ప్రాతినిధ్యంతోపాటు లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ఆవిర్భవించింది. ప్రజాసంఘాలు నెమ్మదిగా పునరుద్ధరణ పొందుతున్నాయి. తక్షణ ప్రజాసమస్యలపై ఆందోళనలతో సిపిఐ దేశంలో బలమైన ప్రజాశక్తిగా ఆవిర్భవిస్తున్నది. రాజకీయ పంథాపై కూడా మహాసభ స్పష్టతకు వచ్చింది. ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ విదేశాంగ విధానంలో ప్రగతిశీల స్వభావాన్ని రాజకీయ తీర్మానం గుర్తించింది. కాంగ్రెస్ ప్రభుత్వం స్థానంలో ప్రగతిశీల కాంగ్రెస్‌వాదులు సహా ప్రజాతంత్రశక్తులతో కూడిన ప్రభుత్వం ఏర్పాటు చేయటం కీలకమైన కర్తవ్యంగా ప్రధాన కార్యదర్శి అజయ్‌ఘోష్ వివరించారు.

ప్రధాన కార్యదర్శిగా అజయ్‌ఘోష్‌ను మహాసభ తిరిగి ఎన్నుకుంది. **పొలిట్‌బ్యూరో సభ్యులు :** అజయ్ ఘోష్ (ప్రధాన కార్యదర్శి), ఇఎంఎస్ నంబూద్రిపాద్, ఎస్ఎ డాంగే, పి.రామమూర్తి, సి.రాజేశ్వరరావు, పి. సుందరయ్య, రనేన్ సేన్, జడ్ఎ. అహ్మద్, హరికిషన్ సింగ్ సూర్జిత్, ఎం.బసవపున్నయ్య

**39 మంది సభ్యులతో కేంద్ర కమిటీః**

1. అజయ్ ఘోష్, 2. ఇఎంఎస్ నంబూద్రిపాద్, 3. ఎస్ఎ డాంగే, 4. పి.రామమూర్తి, 5. సి.రాజేశ్వరరావు, 6. పి.సుందరయ్య, 7. రనేన్ సేన్ 8. జడ్ఎ. అహ్మద్, 9. హరికిషన్ సింగ్ సూర్జిత్, 10. ఎం.బసవపున్నయ్య 11. ఎం.హనుమంతరావు, 12. ఫణి బోర, 13. ముజఫర్ అహ్మద్, 14. జ్యోతి బసు, 15. భూపేష్ గుప్త, 16.యోగేంద్ర శర్మ, 17. ఎస్ఎస్. మిరాజ్‌కర్, 18. ఎస్.జి.పాట్‌కర్, 19. ఎస్.జి.సర్దేశాయ్, 20. జి.అధికారి 21. టి.డి.శర్మ, 22. అరుణా అసిఫ్ అలి, 23. దిన్‌కర్ మెహత, 24. రావి నారాయణరెడ్డి, 25. బి.వెంకటేశ్వరరావు, 26. ఎన్.ఎల్.ఉపాధ్యాయ 27. ఎల్.ఆర్.ఖండేకర్, 28. సుదామ్ దేశ్‌ముఖ్, 29. ఎ.కె.గోపాలన్, 30.గురు చరణ్ పట్నాయక్, 31. సోహన్ సింగ్ జోష్, 32. హెచ్.కె.వ్యాస్, 33. ఎం.ఆర్.వెంకటరమణ్, 34. సి.అచ్యుత మీనన్, 35. ఎం.ఎన్.గోవిందన్ నాయర్, 36.దశరథ్ దేవ్ బర్మాన్, 37. ఎస్.ఎస్.యూసుఫ్ 38. ఎన్.ప్రసాదరావు, 39. రమేష్ చంద్ర

### 1955 జూన్ తీర్మానం

ఈ కీలకమైన పత్రం సిపిఐ ఎత్తుగడలు, వ్యూహాత్మక వైఖరులను, పార్లమెంటరీ సంస్థల సానుకూల పాత్రను వివరించింది. ప్రజాస్వామిక శక్తుల సంఘటన ప్రాముఖ్యతను వక్కాణించింది. భారత ప్రభుత్వ విదేశాంగ విధానాన్ని, దేశీయంగా ప్రభుత్వరంగ అనుకూలతతో కూడిన విధానాలను సానుకూల అంచనా వేసింది. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తూనే, మితవాద అభివృద్ధి నిరోధకులు అధికారంలోకి రాకుండా చూసేందుకు జాగ్రత్త పడాలని అది దిశానిర్దేశం చేసింది. **ప్రజాస్వామిక శక్తుల సంఘటనలో** కాంగ్రెస్‌లోని ప్రగతిశీల విభాగాలు కూడా ఉంటాయనే నిర్ధారణను ప్రకటించింది.

# పార్టీ నాల్గవ కాంగ్రెస్

## పాల్ఘాట్ (కేరళ) 1956

1956 ఏప్రిల్ 19–29 తేదీల్లో పాల్ఘాట్‌లో జరిగిన సిపిఐ నాల్గవ కాంగ్రెస్, పార్టీ రాజకీయ— భావజాల చరిత్రలో గుణాత్మక మలుపు తెచ్చింది. బిటిఆర్ హయాంలో పార్టీకి తగిలిన తీవ్రమైన దెబ్బ నుండి కోలుకుని ప్రధానస్రవంతి రాజకీయాల్లోకి పార్టీ రావటానికి అది సహాయపడింది. పార్టీ సభ్యత్వం 1,05,000లకు పెరిగింది. వారికి ప్రతినిధులుగా 407 మంది పాల్గొన్నారు. సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ చరిత్రలో కొత్త మలుపు తెచ్చిన చరిత్రాత్మక 20వ కాంగ్రెస్ నేపథ్యం కూడా పాల్ఘాట్ మహాసభ చర్చలపై, వ్యూహాత్మక విధానాల నిర్ణయంపై ప్రభావం చూపింది. రెండవ ప్రపంచ యుద్ధకాలంలో ప్రధాని, సిపిఎస్‌యు ప్రధాన కార్యదర్శి జోసఫ్ స్టాలిన్ పార్టీలోపల సాగించిన అత్యాచారాలను, వ్యక్తి ఆరాధన ధోరణులను సిపిఎస్‌యు మహాసభలో నికితా కృశ్చేవ్ బహిర్గతం చేశారు. ఆయన నివేదికను ఆ మహాసభ ఆమోదించింది; ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకుంది. అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమాన్ని ప్రభావితం చేసిన ఆ వైఖరితో సిపిఐ పూర్తిగా ఏకీభవించలేదు, నాయకత్వంలో తీవ్రమైన భిన్నాభిప్రాయాలు నెలకొన్నాయి.స్టాలిన్ వ్యక్తిపూజను పాల్ఘాట్ మహాసభ విమర్శిస్తూనే, ఆయన పాత్రను తులనాత్మకంగా అంచనా వేయాలని కోరింది.

పాల్ఘాట్ మహాసభలో అజయ్‌ఘోష్ జాతీయ, అంతర్జాతీయ పరిస్థితి ని, నూతన కర్తవ్యాలను, సిపిఎస్‌యు 20వ కాంగ్రెస్ నిర్ణయాలను వివరిస్తూ నివేదిక సమర్పించారు. నూతన ప్రపంచ వాస్తవికతలను నొక్కి చెబుతూ, పార్టీ వ్యూహం, ఎత్తుగడల్లో మార్పు అవసరాన్ని విశ్లేషించారు. పార్లమెంటరీ సంస్థల పాత్రను, శాంతియుత పరివర్తన అవకాశాలను వక్కాణించారు.

**భాష ప్రాతిపదికపై రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ**కు పాల్ఘాట్ మహాసభ సానుకూలత తెలియజేసింది. ప్రజాస్వామ్య సంఘటన కాంగ్రెస్ వ్యతిరేక సంఘటనగా ఉండబోదని రాజకీయ తీర్మానం స్పష్టం చేసింది. ''భారతదేశసమాజంలో ప్రాథమిక సంఘర్షణ ఒకవైపున సామ్రాజ్యవాదం, ఫ్యూడలిజం మధ్యన, మరోవైపున సామ్రాజ్యవాదం, జాతీయ బూర్జువావర్గంతోపాటు యావత్ భారత్ ప్రజల మధ్యన సంఘర్షణ'' అని తీర్మానం పేర్కొన్నది. మితవాద శక్తులకు ఎట్టి రాయితీలు ఇచ్చే ప్రశ్నేలేదని స్పష్టం చేసింది.

అజయ్ ఘోష్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా తిరిగి ఎన్నుకోబడినారు.

**పొలిట్‌బ్యూరో సభ్యులు :** 1.అజయ్ ఘోష్, 2. ఇఎంఎస్, 3.రామమూర్తి, 4.సి.రాజేశ్వరరావు, 5. హర్‌కిషన్ సింగ్ సూర్జిత్, 6. భూపేష్ గుప్తా, 7. ఎస్.ఎ.డాంగే, 8. డాక్టర్ జడ్ఎ.అహ్మద్, 9. సుందరయ్య

**39 మంది సభ్యులతో కేంద్ర కమిటీః**

1.అజయ్ ఘోష్, 2. ఇఎంఎస్, 3. ఎస్ఎ. డాంగే, 4. రామమూర్తి, 5. హెచ్.ఎస్. సూర్జిత్, 6.జ్యోతి బసు, 7. రనేన్ సేన్, 8. భూపేష్ గుప్త, 9. ముజఫర్ అహ్మద్, 10. భవాని సేన్, 11. సుందరయ్య, 12. సి.రాజేశ్వరరావు, 13.ఎం.బసవ పున్నయ్య, 14. ఎం.హనుమంతరావు, 15. రావి నారాయణరెడ్డి, 16. ఎల్లారెడ్డి, 17.వెంకటేశ్వర రావు, 18. ఎం.ఆర్.వెంకటరమణ, 19.ఎ.కె.గోపాలన్,20. కె.దామోదరన్, 21. అచ్యుత మీనన్, 22. ఎం.ఎన్.గోవిందన్ నాయర్, 23. ఎన్.ఎల్.ఉపాధ్యాయ, 24. జి.అధికారి,25. ఎస్.జి.సర్దేశాయి, 26.ఎస్ఎస్.యూసుఫ్, 27. పి.సి.జోషి, 28. వై.డి.శర్మ, 29. ఫణి బోర 30. దశరథ్ దేవ్, 31. సోహాన్ సింగ్ జోష్, 32. యోగిందర్ శర్మ, 33. గురుచరణ్ పట్నాయక్, 34. సుదామ్ దేశ్‌ముఖ్, 35. నండూరి ప్రసాదరావు, 36.రమేష్ చంద్ర, 37. బి.టి.రణదివె, 38. హెచ్.కె.వ్యాస్, 39. జడ్.ఎ.అహ్మద్, ఘాటె(సిసిసి).

# అజయ్‌ఘోష్ జీవిత సంగ్రహం

అజయ్ కుమార్ ఘోష్ 1909 ఫిబ్రవరి 20న మిహిజం (బెంగాల్)లో జన్మించారు. కాన్పూర్‌లో, అలహాబాద్‌లో చదువుకున్నారు. బిఎస్‌సి పాసైనారు. భగత్‌సింగ్, బటుకేశ్వర్ దత్, జితేంద్రనాథ్‌దాస్, సుఖదేవ్, రాజ్‌గురు, చంద్రశేఖర్ ఆజాద్, బిజయ్ కుమార్ సిన్హా తదితర విప్లవకారులతో పాటు ఆయన బ్రిటిష్ వ్యతిరేక టెర్రరిస్టు ఉద్యమంలో పాల్గొన్నారు. 1928లో భగత్‌సింగ్‌తో కలిసి హిందూస్థాన్ సోషలిస్టు రిపబ్లికన్ అసోసియేషన్ స్థాపించారు. 1929లో లాహోర్ కుట్రకేసులో నిందితుడిగా నిర్బంధించారు. రెండేళ్ల అనంతరం విడుదలైనా రు. 1933లో కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ సభ్యునిగా ఎన్నికైన అజయ్ ఘోష్ 1934 నుంచి 1937వరకు రహస్య జీవితం గడిపారు.



1938లో పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యునిగా ఎన్నికైనారు. 1939లో రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభంకాగానే అనేకమంది కమ్యూనిస్టు నాయకులతోపాటు ఘోష్‌ను అరెస్టు చేసి దియోలీ నిర్బంధ శిబిరంలో ఉంచారు. 1943 వరకు జైల్లో ఉన్నారు. క్షయవ్యాధి కారణంగా విడుదలైనారు. 1945లో పంజాబ్‌లో పార్టీ నిర్మాణం చేపట్టారు. 1948–50 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పూనా జైల్లో బంధించింది. తెలంగాణ సాయుధ పోరాటం సమస్యపై 1950–51లో మాస్కోలో స్టాలిన్‌ను కలిసిన నలుగురిలో అజయ్ ఘోష్ ఒకరు. మిగతా సభ్యులు డాంగే, రాజేశ్వరరావు, బసవపున్నయ్య. 1951లో ఆయన సిపిఐ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనారు. తీవ్రమైన భిన్నాభిప్రాయాలను సమన్వయ పరుస్తూ పార్టీ ఐక్యత పరిరక్షణకు తీవ్రంగా కృషి చేశారు. 1956లో మాస్కోలో జరిగిన 64 దేశాల కమ్యూనిస్టు పార్టీల మహాసభకు సిపిఐ ప్రతినిధివర్గానికి ఆయన నాయకత్వం వహించారు. 1960 చివరలో మాస్కోలో 81దేశాల కమ్యూనిస్టుపార్టీల అంతర్జాతీయ మహాసభకు ముసాయిదా పత్రం రచనా సంఘంలో సభ్యులు. 1962 జనవరి 13వ తేదీన కన్నుమూసేవరకు పార్టీ ప్రధాన కార్యదర్శిగా కొనసాగారు.

## నిబద్ధత గల కమ్యునిస్టు బక్కిరెడ్డి

సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్

**ప్రజాపక్షం/చింతకాని :** పార్టీ ఇచ్చిన పిలుపు తూ.చ తప్పకుండా అమలు చేసే అవులూరి బక్కిరెడ్డి నిబ్బద్ధత గల కమ్యునిస్టు అని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు. కోమట్లగూడెం గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు అవులూరి బక్కిరెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా బక్కిరెడ్డి స్మాకరక స్థూపంకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా దండి మాట్లాడుతూ కోమట్లగూడెం అభివృద్ధిలో బక్కిరెడ్డి పాత్ర ఎనలేనిదన్నారు. నిత్యం ప్రజాసమస్యలే ఎజెండాగా పనిచేసేవాడన్నారు. పార్టీ కార్యకర్తలు ఎవరైనా ఇబ్బందుల్లో ఉంటే వారిని వెంటబెట్టుకుని నాయకుల వద్దకు తీసుకువచ్చి వారి సమస్యలు పరిష్కరించేవాడన్నారు. మాజీ సర్పంచ్ వేమిరెడ్డి వెంకటేశ్వరరెడ్డికి ప్రధాన అనుచరుడిగా ఉంటూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి చురుగ్గా తీసుకెళ్ళేవాడన్నారు. నివాళులర్పించిన వారిలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి జుమ్ముల జితేందర్ రెడ్డి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు, పావులూరి మల్లిఖార్జునరావు, మండల కార్యదర్శి దూసరి గోపాలరావు , సహాయ కార్యర్శులు అబ్బూరి మహేష్ ఉన్నారు.

## సిఎస్‌సి కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** కామన్ సర్వీస్ సెంటర్ (సిఎస్‌సి) కేంద్రాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. వి. వెంకటాయపాలెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిఎస్‌సి కేంద్రాన్ని సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ సొసైటీ ఆధ్వర్యంలో రైతులకు సేవలు అందించడంతో పాటు ప్రజలకు ఉపయోగపడేవిధంగా సిఎస్‌సి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్లు ఉషశ్రీ, ఉషారాణి, అనంతలక్ష్మి , డిజిఎం వసంతరావు, ఏఎంసి ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు సొసైటీ ఛైర్మన్ రావూరి సైదబాబు, వైస్ ఛైర్మన్ రావెళ్ల శ్రీనివాస్, ఏజిఎం కళ్యాణి, మేనేజర్ ఇందు, డైరెక్టర్లు, సొసైటీ కార్యదర్శి ఐతగాని తిరుపతి రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## యూనిట్ అధికారులు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

ఐటిడిఎ పిఒ రాహుల్

**ప్రజాపక్షం/భద్రాచలం :** వివిధ సమస్యలపై గిరిజన దర్బారుకు వచ్చే గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి ఆయా యూనిట్ల అధికారులు కృషి చేయాలని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. సోమవారం నిర్వహించిన గిరిజన దర్బారుకు హాజరైన ఆయన పలు ప్రాంతాల నుండి వచ్చిన గిరిజనుల నుండి విన్నపాలు స్వీకరించారు. వాటిని పరిశీలించిన పిఓ ఆయా యూనిట్ల అధికారులకు బట్వాడా చేశారు. అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలు పరిష్కరించాలని, పరిష్కారానికి నోచుకోని వాటిపై సమగ్ర నివేదికలు అందించాలన్నారు. వచ్చిన ప్రతి అర్జీని ప్రత్యేక రిజిష్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ జనరల్ డేవిడ్ రాజ్, ఏడిఎం హెచ్ సైదులు, ఏఓ సున్నం రాంబాబు, ఎస్ఓ ఉదయ్ భాస్కర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## నిజాయితీ నిబద్ధత కలిగిన నాయకుడిని కోల్పోయాం : ఎమ్మెల్యే కూనంనేని

**ప్రజాపక్షం/జూలూరుపాడు :** పాపకొల్లు మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రోకటి సురేష్ మరణం పట్ల సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. వారు అంతిమ యాత్రలో ఆయన పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాపకొల్లు అభివృద్ధి కోసం ఆయన కృషి చేశాడని, పేద ప్రజల పక్షాన నిలబడే నిబద్ధత నిజాయితీ కలిగిన నాయకుడిని కోల్పోయామని వారి కుటుంబంతో నాకు అనుబంధం ఉందని, ఆయన మరణం పట్ల సిపిఐ పక్షాన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. వారి వెంట వైరా శాసన సభ్యులు రాందాస్ నాయక్, తదితరులు అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## సురేష్ మరణం బాధాకరం

ఎస్‌కే సాబీర్ పాషా

**ప్రజాపక్షం/జూలూరుపాడు :** పాపకొల్లు మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రోకటి సురేష్ మరణం బాధాకరమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా అన్నారు. సోమవారం సురేష్ భౌతికగాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ ప్రాంతంలో పేద ప్రజల పక్షాన నిలబడే నిబద్ధత నిజాయితీ కలిగిన నాయకుడిని కోల్పోయామని, అనునిత్యం పేదల పక్షాన ఉండే ప్రజా ఆదరణ పొందిన రోకటి సురేష్ మరణం ఈ ప్రాంత ప్రజలకు తీరని లోటని వారి కుటుంబానికి సిపిఐ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఆయన వెంట సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్, సిపిఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి ఎస్‌కే నాగుల్ మీరా, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్‌కే చాంద్ పాషా, సిపిఐ నాయకులు ఎల్లంకి మధు, యాస రోశయ్య, సిరిపురపు వెంకటేశ్వర్లు, గుడిమెట్ల సీతయ్య, ఊడల సుధా, అప్పికట్ల ప్రసాద్ వెంకటప్పయ్య, పాలెపు ప్రభాకర్, తదితరులు నివాళులర్పించారు.

## సెక్యూరిటీ సిబ్బందికి ఫస్ట్‌ఎయిడ్ ఫైర్ ఫైటింగ్ శిక్షణ

**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** వారం రోజులపాటు జరుగనున్న యస్ పిసి సెక్యూరిటీ సిబ్బంది 36 వ బ్యాచ్ ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్ శిక్షణా తరగతుల ప్రారంభం యస్ పి.సి. ట్రైనింగ్ సెంటర్, కొత్తగూడెం నందు జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి సి.హెచ్. లక్ష్మి నారాయణ, జనరల్ మేనేజర్ సెక్యూరిటీ మాట్లాడుతూ. ప్రతి యూనిఫాం సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్‌పై పూర్తి స్థాయి అవగాహన అవసరమని, అందులో భాగంగా యస్ పి.సి. విభాగములో ప్రతి సెక్యూరిటీ సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్‌పై శిక్షణనివ్వడం జరుగుతుందని తెలిపారు. తద్వారా సెక్యూరిటీ సిబ్బంది పనితీరు గణనీయంగా మెరుగు పడిందని తెలిపారు. అన్ని గనులు, డిపార్టుమెంట్ల వద్ద సెక్యూరిటీ సిబ్బంది ఉంటారని, ఎవరైనా ఉద్యోగులు ప్రమాదానికి గురైనపుడు కాని, ఆకస్మిక వ్యాధులకు గురైనపుడు కాని, వారిని ఆసుపత్రికి తరలించేలోపు అతనికి ప్రథమ చికిత్సను అందించి అతని ప్రాణాలు కాపాడవచ్చునని చెప్పారు. ఎక్కడైనా అగ్ని ప్రమాదము సంభవించినపుడు ఇక్కడ నేర్చుకున్న శిక్షణ ద్వారా దాన్ని సమర్ధవంతంగా ఎదుర్కొని, వాటిని ఆర్పివేయాలని, ఈ శిక్షణ ద్వారా నేర్చుకున్న అంశాల ద్వారా సేవ చేస్తూ, యస్‌పిసి విభాగము ప్రతిష్ఠను ఇనుమడింపజేసేలా విధులు నిర్వర్తించాలని అన్నారు.

సమాజములో ఎవరికైనా ప్రథమ చికిత్స అవసరమైనపుడు వారికి కూడా సేవలనందించి సమాజములో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. సెక్యూరిటీ సిబ్బంది అందరూ ప్రతి రోజు శారీరక వ్యాయామం చేస్తూ, మంచి ఆహారపు అలవాట్లు కలిగి, దుర్వ్యసనాలకు దూరంగా ఉంటూ అందరికీ ఆదర్శప్రాయంగా ఉండాలని కోరారు. శిక్షణా కాలంలో నేర్చుకున్న దాని ద్వారా మన నడవడిక, విధులు నిర్వర్తించు విధానంలో మంచి మార్పు కనబడినపుడే ఆ శిక్షణ సఫలీకృతమవుతుందని కావున, ఈ శిక్షణ ద్వారా మెరుగైన వృత్తి నైపుణ్యంతో, క్రమశిక్షణతో, నీతినిజాయితీతో, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ, సింగరేణి ఆస్తులు పరిరక్షించాలని, సమాజాభివృద్ధికై సెక్యూరిటీ సిబ్బంది అంతా పాటు పడాలని పేర్కొన్నారు. ట్రైనింగ్ అధికారి యం.డి జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ, వారం రోజుల శిక్షణా కాలంలో ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్‌లోని అన్ని అంశాలపై అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీచే బోధించడం జరుగుతుంది అని, ఇందుకోసం మెయిల్ హాస్పిటల్, మైన్స్ రెస్క్యూ స్టేషన్ సిబ్బంది తెలంగాణ ప్రభుత్వ అగ్ని మాపక కేంద్ర సిబ్బంది సేవలను వినియోగించుకోవడం జరుగుతుందని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త సిలబస్ చేర్చి బోధించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమములో కార్పోరేట్ జమేదార్లు, ఇన్ స్ట్రక్టర్లు, ట్రైనింగ్ సిబ్బంది అన్ని ఏరియాల నుండి వచ్చిన సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

వచ్చే జూన్ నాటికి రిటైనింగ్ వాల్ పూర్తి చేయాలి

పనుల పురోగతిపై మంత్రి తుమ్మల సమీక్ష





**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** అభివృద్ధి పనుల్లో వేగం పెంచి నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సోమవారం వీడియోస్ కాలనీలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డితో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మున్నేరు రిటైనింగ్ వాల్, కేబుల్ బ్రిడ్జి, ఖిల్లా రోప్ వే పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ మున్నేరు వరదల నుండి నగరవాసులకు ఇబ్బందులు తలెత్తకుండా మున్నేరుకు ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టామన్నారు. రూ.690కోట్లతో మున్నేరుకు ఇరువైపులా 17 కిలోమీటర్ల మేర రిటైనింగ్ వాల్ నిర్మాణానికి గాను ఇప్పటి వరకు 6.4 కిలో మీటర్ల మేర పనులు పూర్తి అయినట్లు తెలిపారు. మిగులు భూసేకరణ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలని మంత్రి తెలిపారు. ఇరువైపులా పనులు సమాంతరంగా పూర్తయ్యేలా చూడాలన్నారు. గత వరదల్లో జరిగిన నష్టం మరల జరగొద్దని వచ్చే జూన్ లోపే నిర్మాణం పూర్తయ్యేలా కార్యాచరణ చేయాలన్నారు. కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనులు నిర్ణీత సమయంలోగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. రూ.180కోట్లతో చేపడుతున్న పనులు ఇప్పటి వరకు 53 శాతం పూర్తయినట్లు మంత్రి తెలిపారు. ఈ సమీక్షలో ఇరిగేషన్ ఎస్ఇ ఎం.వెంకటేశ్వర్లు, ఆర్అండ్‌బి ఎస్ఇ యాకూబ్, ఖమ్మం ఆర్డీఓ నర్సింహారావు, జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**వివి పాలెంలో అభివృద్ధి పనులకు మంత్రి తుమ్మల శంకుస్థాపన**

**రఘునాథపాలెం :** లాభసాటి పంటలు సాగు చేస్తూ రైతులు అధిక ఆదాయాన్ని సంపాదించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం రఘునాథపాలెం మండల పరిధిలోని వి.వెంకటాయపాలెం గ్రామంలో అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజతో కలిసి పలు అభివృద్ధి పనులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. మూడు కోట్ల రూపాయలతో నిర్మించనున్న బిసి బాలుర వసతి గృహ నిర్మాణ పనులకు, రూ.30లక్షలతో నిర్మించనున్న పశు వైద్యశాల భవనం, ప్రహరీ గోడ నిర్మాణ పనులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులు వరి కాకుండా ఆయిల్ పాం, వక్క, జాజి, జాజిపత్రి వంటి లాభదాయ పంటలు సాగు చేసి అధిక ఆదాయాన్ని పొందాలన్నారు. పిల్లలను బాగా చదివించాలని చదువుతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డివో సన్యాసయ్య, ఆర్అండ్‌బి ఎస్ఇ యాకూబ్, జిల్లా బిసి సంక్షేమ అధికారి జ్యోతి, జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి డాక్టర్ పురందర్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఎంపిడివో అశోక్‌కుమార్, తహసీల్దార్ శ్వేత, ఆత్మ ఛైర్మన్ దిరిశాల చిన్నవెంకటేశ్వర్లు, సొసైటీ ఛైర్మన్లు రావూరి సైదబాబు, తాతా రఘురాం, వైస్ ఛైర్మన్ రావెళ్ల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కాపా ఆదినారాయణ, కాంగ్రెస్ మండల కన్వీనర్ వాంకుడోత్ దీప్లానాయక్, గ్రామశాఖ అధ్యక్షులు బానోత్ కిషోర్ నాయక్, కిలారు వెంకటరమణ, కుతుంబాక సీతారాం, కుతుంబాక రాము, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## యూరియా కోసం తోపులాట

'క్యూ'లో పట్టాదారు పాసు పుస్తకాలు

సొమ్మసిల్లి పడిపోయిన మహిళ రైతు

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** యూరియా కోసం రైతులు బారులు తీరారు. వచ్చిన కొద్దిపాటి యూరియా కోసం వందలాది మంది రైతులు బారులు తీరారు. ఆరుపులు, కేకల మధ్య.... తోపులాటలో ఓ మహిళ రైతు సొమ్మసిల్లి పడిపోయింది. నేలకొండపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద సోమవారం స్థానిక సోసైటీ ఆధ్వర్యంలో యూరియా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నారు. కాగా విషయం తెలుసుకున్న రైతులు పెద్ద ఎత్తున రైతు వేదిక వద్దకు చేరుకున్నారు. ఉదయం నుంచే రైతులు రైతు వేదిక వద్ద జాతర ను తలపించే విధంగా తండోపతండాలు గా వచ్చారు. రైతులను వరస క్రమంలో రావాలని సూచించటంతో ఎక్కువ సేపు ఉండటం ఇబ్బందిగా ఉంటుందని భావించిన రైతులు వారి వెంటతీసుకొచ్చిన పట్టాదారు పాసు పుస్తకాలు జిరాక్స్ లను క్యూలో పెట్టారు. మండల వ్యవసాయాధికారి యం.రాధ వరస క్రమంలో రైతులకు కూపన్లు జారీ చేస్తుండుగా ఒక్కసారిగా రైతులు తోపులాట జరిగింది. అంతే అరుపులు, కేకల నడుమ గందరగోళంగా మారింది. దీంతో తొపులాట, ఆరుపుల కేకల వలన నేలకొండపల్లి కి చెందిన కె.మల్లమ్మ అనే మహిళ రైతు కు ఊపిరాడక ఒక్కసారిగా సొమ్మసిల్లి పడిపోయింది. సహచర రైతులు వెంటనే స్పందించి స్థానిక ప్రభుత్వ హస్పిటల్ కు తరలించి ప్రథమ చికిత్స చేయించారు. ఒకే చోట ఇవ్వటం సాధ్యంకాకపోవటంతో గ్రామాల వారీగా ప్రత్యేక కౌంటర్ల ను ఏర్పాటు చేశారు. రైతులకు కూపన్లు వ్యవసాయాధికారులు, సోసైటీ అధికారులు, పోలీసు శాఖ అధికారులు కూపన్లు జారీ చేశారు. కాగా ప్రస్తుతం వచ్చిన యూరియా కే కాకుండా రానున్న యూరియా కు కూడ ముందుగానే కూపన్లు జారీ చేశారు.



## సుంకం రద్దును ఉపసంహరించుకోవాలి

10న జరిగే రైతు సదస్సును జయప్రదం చేయండి : దొండపాటి

**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** దిగుమతుల సుంకాన్ని రద్దు చేసి మోడీ ప్రభుత్వం దేశ రైతాంగానికి ఉరి బిగిస్తుందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మంజిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ తెలిపారు. దిగుమతి సుంకం రద్దును వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని వి. వెంకటాయపాలెం గ్రామంలో శ్రీరామినేని కృష్ణమోహన్ అధ్యక్షతన రైతు సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ మాట్లాడుతూ యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సంపూర్ణంగా యూరియాను అందించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా ప్రభుత్వం పెసలను కొనుగోలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ జాప్యం వల్ల పెసర రైతులు దళారుల చేతిలో మోసపోతున్నారన్నారు. దిగుమతి సుంకాన్ని రద్దు చేయడంతో దేశంలోని రైతులకు ఇబ్బందిగా మారిందన్నారు. వెంటనే దానిని ఉపసంహరించుకోవాలని కోరారు. ఈనెల 10న సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జరిగే రైతు సదస్సును జయప్రదం చేయాలని రమేష్ కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, నాయకులు శాఖమూరి శ్రీనివాసరావు, దొబ్బల వెంగళరావు, బానోత్ సోమ్లా, శివరామకృష్ణ, బానోత్ రంగ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 'ఎటిసి' ద్వారా విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**ప్రజాపక్షం/మణుగూరు :** ప్రభుత్వం కల్పించే అవకాశాలను యువత అందిపుచ్చుకొని తమ భవిష్యత్తును బలోపేతం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం కలెక్టర్ మణుగూరు ప్రభుత్వ ఐటిఐ కళాశాల, ఏటీసీ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన ఏటీసీ భవన సముదాయాన్ని పరిశీలించారు. ఐటిఐ లను ఆధునీకరించే క్రమంలో ఏటీసీలను ఏర్పాటు చేశామని, వీటిలో శిక్షణ పొందిన విద్యార్థులకు పారిశ్రామిక రంగంలో ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఏటీసీ శిక్షణ పూర్తి చేసిన ప్రతి విద్యార్థికి వివిధ పరిశ్రమంలో ఉద్యోగ అవకాశాలను కల్పించేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. విద్యార్థులు శిక్షణ కాలంలో కష్టపడి చదివి సంపూర్ణ నైపుణ్యాన్ని పొందాలని, వారికి కావలసిన పుస్తకాలను ఉచితంగా అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలు పరికరాలు కల్పించాలని దానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించి నివేదికలు అందజేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మణుగూరు తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో తెలంగాణ 11వ ఎన్ సి సి ఖమ్మం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎన్సిసి క్యాంపును సందర్శించారు. ఈరోజు ప్రారంభమైన ఈ ఎన్ సి సి క్యాంపు 17వ తారీఖు వరకు పది రోజులు పాటు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 700 మందితో ఈ క్యాంపు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్యాంప్ కమాండెంట్ కల్నల్ సంజయ్ కుమార్ భద్ర, క్యాంప్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కల్నల్ నవీన్ యాదవులను కలిసి క్యాంపు వివరాలు, శిక్షణ, శిక్షణానంతరం ఉద్యోగ అవకాశాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్యాంపు సజావుగా నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. క్యాంపు ప్రదేశంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్సిసి శిక్షణ ద్వారా క్రమశిక్షణ, నాయకత్వం దేశ సేవ వంటి విలువలు పెరుగుతాయన్నారు. జిల్లాలో రథం గుట్ట వంటి సహజ సౌందర్య ప్రదేశాలను ఎన్సిసి అడ్వెంచర్ క్యాంపులకు వినియోగించుకోవచ్చని, దీని ద్వారా జిల్లా పర్యాటక రంగంలో మరింత ప్రాధాన్యతను పొందుతుందని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీఓ వెంకటేశ్వరరావు ఐటిఐ సూపరెంటెంట్ జ్యోతిరాణి, ఏటీవోలు జీ.వీ కృష్ణారావు, వేణుగోపాల్, ఏటీసీ సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్‌జిల్లా దొంగల ముఠా సభ్యులు అరెస్ట్

రూ.12 లక్షలు విలువ చేసే సొత్తు రికవరీ

వివరాలు వెల్లడించిన ఎసిపి రమణమూర్తి



**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్‌జిల్లా దొంగల మూఠా సభ్యులను ఖమ్మం పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి పన్నేడు లక్షల రూపాయల విలువ చేసే బంగారు, వెండి ఆభరణలను స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంభందించి ఖమ్మం టౌన్ ఎసిపి ఎస్‌వి రమణ మూర్తి సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. అన్నపురెడ్డిపల్లి గ్రామానికి చెందిన చల్లా వెంకటేశ్వర్లు కారు డ్రైవర్‌గా పని చేస్తూ ఖమ్మ ముస్తాఫానగర్‌లో నివాసం ఉంటున్నాడు. ఇతనికి భద్రాచలం శ్రీరాంనగర్ కాలనికి చెందిన దేవనబోయిన మహేష్ అలియాస్ బాతు ఖమ్మంలోని ఓ బట్టల దుకాణంలో సెల్స్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. వారి ఇద్దరి మద్యం పరిచయం ఏర్పాడింది. అవసరాలకు ఖర్చుల నిమిత్తం దొంగతనాలు చేయడం మొదలు పెట్టారు. ద్విచక్రవాహనంపై తిరుగుతూ ఒంటరిగా ఉన్న మహిళలను టార్గెట్ చేసి వారు నడిచి వెళ్లే వారిని వెంబడించి మహిళల మెడలో బంగారు అభరణాలు తస్కరించి ఉడాయించేవారు.

అంతేకాకుండా తాళం వెసిన ఉన్న ఇళ్లను గుర్తించి ఎవరూలేని సమయంలో వాటిని పగుల గొట్టి ఇళ్లలోని విలువైన బంగారు, వెండి అభరణాలు దొంగిలించి ఇతర ప్రాంతాలకు తరలించి వాటిని అమ్మి వచ్చిన సొమ్ముతో ఇద్దరూ జల్సాలు చేసేవారని ఏసిపి తెలిపారు. ఇలా ఈ ఏడాది మార్చి నుంచి ఇప్పటి వరకూ ఖమ్మం టూటౌన్, వన్‌టౌన్ పరిధిలోని సహకార్‌నగర్, ఎన్ఎస్‌టి రోడ్డు, బైపాస్‌రోడ్డు , మామిళ్లగూడెం, సంభానీనగర్ ప్రాంతాల్లో వాహనాలపై తిరుగుతూ నడిచివెళ్లే మహిళల మెడలో బంగారు గొలుసులు తస్కరించడమే కాకుండా రోటరీనగర్, బ్యాంక్‌కాలనీ, సంభానినగర్ లోని పలు ఇళ్లల్లో వరుస చోరీలకు పాల్పడి బంగారు అభరాణాలు దొంగిలించారని ఎసిపి తెలిపారు. ఖమ్మం నగరమే కాకుండా ఖమ్మం అర్బన్, రూరల్, కామేపల్లి, బోనకల్, వేంసూర్, సత్తుపల్లి, ఏన్కూర్ పోలీసుస్టేషన్లతో పాటు కొత్తగూడెం త్రీటౌన్ పోలీసు స్టేషన్ల పరిధిలో వీరిపై మొత్తం 26 చోరీ కేసులు నమోదైయాయని ఏసిపి రమణ మూర్తి తెలిపారు. వీరి నుంచి మొత్తం 16 లక్షల విలువచేసే 127 గ్రాముల బంగారు, 500 గ్రాముల వెండి అభరణాలు, మూడు ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకుని నిందితులను కోర్టుకు రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఏసిపి తెలిపారు. ఈ సమావేశంలో సిసిఎస్ ఏసిపి సర్వర్, వన్‌టౌన్, టూటౌన్, అర్బన్, సిసిఎస్ సిఐలు కరుణాకర్, బాలకృష్ణ, భానుప్రకాశ్, రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## 'నేడు' సిపిఐ అగ్రనేత సురవరం సంస్మరణ సభ

హాజరుకానున్న వామపక్ష, ప్రజాతంత్ర రాష్ట్ర, జిల్లా నేతలు

**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు, దివంగత సిపిఐ అగ్రనేత సురవరం సుధాకర్ రెడ్డి జిల్లా స్థాయి సంస్మరణ సభ మంగళవారం కొత్తగూడెం క్లబ్బులో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా తెలిపారు. సంస్మరణ సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు హాజరవుతున్నట్లు తెలిపారు. జిల్లాలోని వామపక్ష, ప్రజాతంత్ర రాష్ట్ర, జిల్లా నాయకులను, ప్రజాప్రతినిధులను సంస్మరణ సభకు ఆహ్వానించామని తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే సభకు జిల్లాలోని పార్టీ, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## మండల విద్యాశాఖ అధికారి జయరాజు సేవలు అభినందనీయం

**ప్రజాపక్షం/కారేపల్లి :** సింగరేణి మండలంలో మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు నిరంతరం విద్యార్థుల యొక్క అభివృద్ధి కోసం శ్రమిస్తూ వారి అభివృద్ధి బాటలో తోడ్పాటు ఇస్తున్నారు. ప్రతి రోజు ఏదో ఒక పాఠశాలను సందర్శించి అక్కడున్న విద్యార్థులతో మాట్లాడి సమాజంలో విద్యార్థులు ఏ విధంగా ఉండాలి, పై చదువులు చదవాలంటే విద్యార్థి ఏ విధంగా కష్టపడాలి సమాజం పట్ల విద్యార్థులు ఏ విధంగా బాధ్యత కలిగి ఉండాలని, పెద్దవారిని ఏ విధంగా గౌరవించాలని విద్యార్థులకు సూచనలను చేస్తున్నారు. సింగరేణి మండలంలో 2023లో బదిలీపై వచ్చిన మండల విద్యాశాఖ అధికారి 2023 నుండి నేటి వరకు పదో తరగతిలో ఉత్తీర్ణతలో మండలంలో అందరు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడంలో ఆయన పాత్ర కీలకం. ఎందుకంటే విద్యార్థులకు పరీక్షలు జరిగే సమయంలో ప్రతి ఉన్నత పాఠశాలను సందర్శించి 10వ తరగతి చదువుతున్న ప్రతి విద్యార్థితో క్షుణ్ణంగా మాట్లాడి, పరీక్షలు ఏ విధంగా రాయాలి అనే విషయాలను వివరణాత్మకంగా వివరించి, పరీక్షలు వాసే సమయంలో ఎటువంటి భయానికి గురికాకుండా వారికి సైకాలజీ క్లాసులు నిర్వహించి, ప్రతి విద్యార్థి కూడా పై తరగతులు చదివేందుకు అన్ని విధాలుగా సహకరించే వారు. కొంత మంది పేద విద్యార్థులకు ఉన్నత చదువులు చదవడానికి ఆర్థికంగా ఇబ్బంది ఉంటే విద్యార్థులకు ఆర్థిక సాయం చేసిన ఘటన ఆయనకే సొంతం. ఆయన ఏ మండలంలో పని చేసిన ఆ మండలాన్ని జిల్లాలో మొదటి స్థాయిలో నిలబదంలో ముందంజలో ఉంటారు. అదేవిధంగా ఏన్కూర్ మండలంలో ఏన్కూర్ మండల విద్యాశాఖ అధికారిగా ఐదు సంవత్సరాలు పని చేసిన సమయంలో కూడా ఏన్కూర్ మండలాన్ని జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిపిన వ్యక్తిగా మంచి గుర్తింపు ఆయన పొందారు.

## వైల్డ్ లైఫ్ అధికారుల తీరు మార్చుకోవాలి

అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

ఎస్‌కె.సాబీర్‌పాషా

**ప్రజాపక్షం/పాల్వంచ :** కొత్త పోడును నరికేది లేదని పాత భూములను వదిలిపెట్టే సమస్య లేదని ఉంటే భూమిలో లేదంటే జైలులో ఉంటామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే. సాబీర్‌పాషా అన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (బికేఎంయు) ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు రైతాంగ సమస్యలను పరిష్కరించాలంటూ ఆందోళన, ధర్నా నిర్వహించారు. ముందుగా నవభారత్ వెంటేశ్వరస్వామి దేవస్థానం దగ్గర నుండి వందలాది మంది రైతులు ర్యాలీగా కలెక్టర్ కార్యాలయానికి చేరుకొన్నారు. రైతాంగ సమస్యలు పరిష్కరించాలంటూ, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు వితంతు, వృద్దాప్య పించన్‌లను పెంచాలని, మిగిలిపోయిన రైతులకు రైతు భరోసా ఇవ్వాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్రజా నాట్య మండల కళాకారులు పాటలను పాడి రైతులను ఉత్తేజ పరిచారు. అనంతరం సిపిఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్‌రావు అధ్యక్షతన జరిగిన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ పోడు భూములకు పట్టాలు ఇవ్వాలంటూ సిపిఐ ఆధ్వర్యంలో సాగిన పోరాట ఫలితంగానే పోడు రైతులకు ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసిందని గుర్తు చేశారు. ఇది ఎవరి దయాదాక్షిణ్యాలతో ఇచ్చింది కాదని పునరుద్ఘాటించారు. కేవలం భారత కమ్యూనిస్టు పార్టీ చేసిన పోరాట ఫలితమే నని అన్నారు. పోడు రైతులకు, అశ్వారావుపేట గుడిసేవాసులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ పేద గిరిజన, గిరిజనేతరులు సాగు చేసుకొంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు.

## నీటిని విడుదల చేసిన తుంగతుర్తి ఎమ్మెల్యే సామేలు



ప్రజాపక్షం/కొడకండ్ల: మండలంలోని బయ్యనవాగు రిజర్వాయర్ స్టేజ్2 దగ్గర ఎస్ఆర్ఎస్పీ కాలువల ద్వారా గోదావరి సాగునీటి విడుదల కార్యక్రమానికి నీటి పారుదల శాఖ అధికారులతో కలిసి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ముఖ్య అతిథిగా హాజరై నీటిని విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామేలు మాట్లాడుతూ ఈ నీటితో తుంగతుర్తి నియోజకవర్గంలో 94 వేల ఎకరాలకు నీళ్లు అందుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



ప్రజాపక్షం/పాలకుర్తి: నియోజకవర్గంలోని గిరిజన తండాలు, గూడాలకు నిధులు కెటాయించాలని మంత్రి లక్ష్మణ్‌కు ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి వినతిపత్రం అందజేశారు. సోమవారం హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో మైనార్టీల సంక్షేమ, షెడ్యూల్ కులాల అభివృద్ధి, గిరిజన సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి రహదారుల మరమ్మత్తులకు తక్షణం నిధులు కెటాయించాలని మంత్రిని కోరగా వెంటనే స్పందించి రూ.21కోట్లు మంజూరుకు హామీ ఇచ్చారని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి తెలిపారు. ఈ నిధులతో తండాలు, గూడాలకు రోడ్లు ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు. నిధుల మంజూరుకు కృషి చేసిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## రైతుల సౌలభ్యం కోసం అదనపు యూరియా కేంద్రాలు



ప్రజాపక్షం /జనగామ: ప్రస్తుత వానాకాలం పంటల సాగు కోసం రైతులు అవసరమైన యూరియాను సకాలంలో, పారదర్శకంగా అందించడం కోసం జిల్లా వ్యాప్తంగా రైతు వేధికలతో పాటు పిఎసిఎస్‌లలో అదనపు విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ తెలిపారు. విక్రయ కేంద్రాల అవసరమైన ఈ పాస్ యంత్రాల తదితర వాటిపై సమీక్షించి ఈ పాస్ కేంద్రాలను డీలక్లరు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యూరియా సరఫరా పెరుగుతున్న నేపధ్యంలో రైతు వేదికల వద్ద అదనపు యూరియా సేల్ కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. దీనిలో రైతులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తదని, వారు సామాఫీగా యూరియా కొనుగోలు చేయవచ్చున్యానరు. యూరియా పంపిణీలో బాధ్యత వహించే సిబ్బందికి హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్ కూడా అందిస్తామన్నారు. రైతులు తమ గ్రామాలకు కేటాయించిన రైతు వేదికలు, అదనపు విక్రయ కేంద్రాల్లోనే యూరియా కొనుగోలు చేయాలన్నారు. యూరియా పంపిణీ వ్యవసాయ విస్తరణ అధికారుల పర్యవేక్షణలో పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందన్నారు. రైతులు తప్పనిసరిగా తమ ఆధార్‌కార్డు, పంట నమోదు పత్రాలు తీసుకువచ్చి యూరియా కొనుగోలు చేయాలన్నారు. అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్ వంటి ఘటనలు చోటు చేసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అవసరానికి మించి యూరియా వాడొద్దని, శాస్త్రీయ పద్దతిలో మాత్రమే యూరియా వాడాలన్నారు. జిల్లాలో అదనపు పిఎసిఎస్ కట్కూర్, కొన్నె, కోడ్వటూర్, నాగిరెడ్డిపల్లె, లింగంపల్లి, పిఎసిఎస్ పాలకుర్తి రైతు వేదిక చెన్నూరు, విస్నూర్, ముత్తారం, గూడూరు, ఇరవెన్ను, చిల్పూర్, స్టేషన్‌ఘనపూరంలో లింగంపల్లి, జనగామలో పెంబర్తి, ఓబుల్ కేశ్వాపూర్‌లో అదనపు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## 13న జాతీయ మెగాలోక్ అదాలత్

వరంగల్ పోలీస్‌కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :ఈ నెల 13వ తేదీన జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్‌కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ఈ నెల 14న జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ మొదలగు కేసుల్లో కక్షిదారులు రాజీ పడే అవకాశం ఉంటుంది అని తెలిపారు. రాజీయే రాజ మార్గమన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దన్నారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లాలోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు, ఇతర పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించడం జరుగుతుందని, కావున ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలి అనుకున్నవారు పోలీస్ అధికారులకు సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుంది అని పోలీస్ కమిషనర్ తెలియజేశారు.


## కామాఖ్య దేవిని దర్శించుకున్న చల్లా దంపతులు



ప్రజాపక్షం/పరకాల : అస్సాంలోని గౌహతిలో నీలాచల్ పర్వతంపై కొలువైన కామాఖ్య దేవి అమ్మవారిని పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆయన పుట్టినరోజు సందర్భంగా కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆ అమ్మవారిని వేడుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. తన పుట్టినరోజు శక్తిపీఠాలలో ఒకటైన, స్త్రీ శక్తి స్వరూపమైన కామాఖ్య వరదాయిని అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు.ఆ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు వారు తెలిపారు.

## అన్నారం సరస్వతీ బ్యారేజిలో నాటుపడవ బోల్తా.. ఒకరు గల్లంతు

బ్యారేజి 11వ గేటు వద్ద ఘటన



ప్రజాపక్షం/కాళేశ్వరం:జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అన్నారం సరస్వతీ బ్యారేజి వద్ద గోదావరిలో విషాదం చోటుచేసుకుంది. గోదావరి తీరం అవతలి వైపున గల చెన్నూర్ మండలం పొక్కూర్‌లో సోమవారం మహారాష్ట్రలోని సిరొంచా తాలూకా మండలపురం గ్రామానికి చెందిన ఇద్దరు మత్స్యకారులు నాటుపడవ కొనుగోలు చేసి తీసుకొస్తుండగా అన్నారం సరస్వతీ బ్యారేజిలోని 11వ గేటు వద్దకు రాగానే ప్రమాదవశాత్తు బ్యారేజి గేటును బలంగా ఢీకొనడంతో ఒక్కసారిగా నాటు పడవ గోదావరి ప్రవాహంలో బోల్తా కొట్టింది. దీంతో నాటుపడవలో ప్రయాణిస్తున్న ఇద్దరిలో ఒకరు తూనూరి కిష్టస్వామి ప్రవాహంలో ఈత కొట్టి సురక్షితంగా బయటపడగా మరొకరు గడ్డం వెంకటేష్ (48) గోదావరి ప్రవాహంలో గల్లంతయ్యాడు. సమాచారం అందుకున్న చెన్నూర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని బ్యారేజి వద్ద గల్లంతైన వ్యక్తి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## వికలాంగులు, వృద్ధులు, వితంతువుల పెన్షన్ పెంచాలి

ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా

కలెక్టరేట్ ముట్టడికి ప్రయత్నించడంతో అడ్డుకోబోయిన పోలీసులు





ప్రజాపక్షం/భూపాలపల్లి :వికలాంగులు, వృద్ధులు, వితంతువుల పెన్షన్లను పెంచాలని డిమాండ్ చేస్తూ, సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ ఎదుట సుమారు 200 మందితో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పీఎస్) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా జరిగింది.పెన్షన్ పెంపుతో పాటు, ప్రభుత్వం నుంచి తమకు రావాల్సిన ఇతర బకాయిలను వెంటనే చెల్లించాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. నిరసనలో భాగంగా కలెక్టరేట్ ముట్టడికి ప్రయత్నించగా, పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. పరిస్థితి అదుపు తప్పడంతో పోలీసులు లాఠీచార్జి చేశారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది.లాఠీచార్జిని తీవ్రంగా ఖండిస్తూ, ఎంఆర్‌పిఎస్ నాయకులు పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ముఖ్యంగా, లాఠీచార్జి చేసిన సి ఐ నరేష్ ను వెంటనే సస్పెండ్ చేయాలని, అతనిపై ఎస్‌సి, ఎస్‌టి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మాదిగలపై లాఠీచార్జి చేయడం దుర్మార్గమని, పోలీసుల జులం నశించాలని నినాదాలు చేశారు. కలెక్టరేట్ ముట్టడిని ఉద్దేశించి మడిపల్లి శ్యాంబాబు మాదిగ అంబాల చంద్రమౌళి మాదిగలు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రాకముందు వికలాంగులకు 6000 వృద్ధులకు 4000 వితంతువులకు 4000 చేనేత కార్మికులకు 4000 కల్లు గీత కార్మికులకు రూ.4000 ఒంటరి మహిళల కు రూ.4000 కండరాల క్షీణత రక్తహీనత వ్యాధిగ్రస్తులకు రూ.15000 ఇస్తామని ప్రతి నెల చెల్లిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచి బహిరంగ సభలో వాగ్దానం చేసి గద్దెనెక్కి 21 నెలలు గడుస్తున్నా ఆ దిశగా ఆలోచన చేయని పక్షంలో భారత దేశ మహాజన సోషలిస్టు రాజ్యాధికార పోరాటాల వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగన్న ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టరేట్లను వికలాంగుల హక్కుల పోరాట సమితి చేయూత పెన్షన్ దారులు హక్కుల పోరాట సమితి నేతృత్వంలో ముట్టడించాలని ఆదేశాల మేరకు వేలాదిమంది వికలాంగులు చేయూత పెన్షన్దారుల హక్కుల పోరా సమితి ప్రజలతో విజయవంతం కావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వికలాంగులకు వృద్ధులకు వితంతువులకు చేయూత పెన్షన్దారులకు అందరికీ ఏ వాగ్దానం చేసిందో ఆ వాగ్దానం నిలబెట్టకపోతే ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బొంద పెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా వికలాంగుల హక్కులపొడు జిల్లా అధ్యక్షులు మాచర్ల వంశీకృష్ణ గౌడ్, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు బొల్లి బాబు మాదిగ, నోముల శ్రీనివాస్ మాదిగ,దోర్నాలరాజేందర్‌మాదిగతదితరులు పాల్గొన్నారు.

## మోదీ పాలనలో వ్యవసాయ కార్మికులకు జరిగిందేమీ లేదు

బికెఎంయు జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు




ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : రెక్కాడితే కానీ డొక్కాడని శ్రమజీవులైన వ్యవసాయ కార్మికులను కేంద్ర, రాష్ట్ర పాలకులు చిన్నచూపు చూస్తు తీరని అన్యాయం చేస్తున్నారని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. సోమవారం హనుమకొండలో వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు .కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వెంకట్రాములు ప్రసంగిస్తూ మోడీ ప్రభుత్వం దేశ సంపదను దోచుకుంటున్న కార్పొరేట్ శక్తులకు ఊడిగంచేస్తూ వ్యవసాయ ఉత్పత్తులలో కీలక పాత్ర పోషిస్తున్న వ్యవసాయ కూలీల జీవితాలతో చెలగాటమాడుతున్నదన్నారు. ఉపాధి హామీ పనులకు నిధులు పెంచి సంవత్సరంలో 200 రోజులు పనులు కలిగించి రోజుకు రూ.700 కూలి ఇవ్వాలన్నారు. సమగ్ర కేంద్ర వ్యవసాయ కార్మిక సంక్షేమ చట్టాన్ని చేయాలన్నారు. ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలు రాష్ట్ర ప్రభుత్వం అమలు పరచడంలో విఫలమైందన్నారు. సాగు భూములకు, పేదల ఇండ్లకు పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, సామాజిక పెన్షన్లు 4 వేలకు వికలాంగుల పెన్షన్ 6 వేలకుపెంచాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద కూలీలకు 12వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని వెంకట్రాములు హెచ్చరించారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు మోతె లింగారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కపల్లి రమేష్, అధ్యక్షురాలు సిలువేరు విజయ, ఆరెల్లి ప్రభాకర్,బొడ్డుపల్లి సాయిలు, లొంక ఐలయ్య, మేరుగు ఆనందం, కందిక పుష్ప,బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలి

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి



ప్రజాపక్షం /మరిపెడ : బిసి రిజర్వేషన్లు రాకుం డా, తమ రాజకీయ అవకాశ వాదంతో కేంద్ర బిజెపి ప్రభుత్వం మోకలడ్డుతుందని ఆత్మ కమిటీ చైర్మన్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి విమర్శించారు. సిపిఐ మరిపెడ మండలం కార్యవర్గ సమావేశం మరిపెడ మున్సిప ల్ కేంద్రంలోముఖ్య అతిథిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బిసి రిజర్వేషన్లకు శాసనసభలో బిల్లు ఆమోదించినా రాజ్యాంగ సంస్థలను తమ జేబు సంస్థలుగా వాడుకుంటూ బిల్లు ఆమోదం కాకుండా అడ్డుకుంటున్న బిజెపికి బుద్ధి చెప్పాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చిన పార్టీ శ్రేణులు తగురీతిలో సమాయత్తం కావలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన భారీ అవకతవకలపై విచారణ జరిపిన పిసి ఘోష్ నివేదిక బిఆర్ఎస్ అవినీతిని తేటతెల్లం తో చర్యలు తీసుకునే అవకాశం ఉన్నా మరింత పారదర్శకత కోసం సిబిఐ విచారణకు రాష్ట్ర ప్ర భుత్వం కోరడం స్వాగతించవలసిన విషయమని అన్నారు. రైతులు యూరియా దొరకక తీవ్ర ఇ బ్బందులు పడుతున్న క్రమంలోకేంద్రం ప్రభుత్వం రాష్ట్రాన్ని అభాసపాలు చేయాలని కుయుక్తుల్ని, లాలూచీ రాజకీయాలను మానుకొని ,రాష్ట్రానికి న్యాయంగా కేటాయించాల్సిన యూరియా వెంట నే విడుదల చేసి తెలంగాణ రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు అబ్దుల్ రషీద్, మల్లెపాక యాకన్న, రాసాల యు గేందర్, జి ఎల్లయ్యా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి


ములుగు కలెక్టర్ దివాకర టిఎస్



ప్రజాపక్షం/ములుగు: ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్‌రావులతో కలిసి ఆర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో 49 దరఖాస్తులు రాగా అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 13, భూ సమస్యలు 10, పెన్షన్ 9, ఉపాధి కల్పనకు 2, ఇతర శాఖలకు సంబంధించినవి 15 దరఖాస్తులు స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఆర్‌డిఓ వెంకటేష్, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ముసాయిదా ఓటర్ల జాబితాపై 'అభ్యంతరాలు' తెలపండి

హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరీష్



ప్రజాపక్షం/హనుమకొండ: హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్‌హాల్‌లో జిల్లాలో ముసాయిదా ఓటర్లు, పోలింగ్ కేంద్రాల జాబితాపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలోని 12మండలాల్లో గ్రామపంచాయతీల వారీగా ముసాయిదా ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాను ఇప్పటికే ప్రచురించడం జరిగిందని అన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా పై ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే రాజకీయ పార్టీల ప్రతినిధులు తెలియజేయాలన్నారు. సోమవారం 12మండలాల్లో ఎంపీడీవోలు మండల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ముసాయిదా ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాపై అభ్యంతరాలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సమావేశానికి హాజరైన రాజకీయ పార్టీల ప్రతినిధులు మండలాల్లో ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే వాటి సమాచారాన్ని అందజేయాలన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధుల నుండి ముసాయిదా ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాపై అభ్యంతరాలను స్వీకరించి 9వ తేదీన సవరించిన అనంతరం పదో తేదీన ప్రాదేశిక నియోజకవర్గాల వారీగా తుది ఓటర్ల జాబితాను ప్రదర్శించడం జరుగుతుందని పేర్కొన్నారు. హనుమకొండ జిల్లాలో రెండు రెవెన్యూ డివిజన్లు ఉన్నాయని, 12 మండల ప్రజా పరిషత్, 12 జిల్లా ప్రజా పరిషత్‌లు ఉన్నాయి అని పేర్కొన్నారు. జిల్లాలో 370871 మంది ఓటర్లు ఉండగా, ఇందులో మహిళా ఓటర్లు 190201 ఉండగా, పురుష ఓటర్లు 180 666, ఇతరులు నలుగురు ఓటర్లు ఉన్నారని తెలియజేశారు. హనుమకొండ జిల్లాలో 631 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా పరిషత్ ఇన్చార్జి సీఈవో రవి సమాధానమిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇ.వి.శ్రీనివాసరావు, శ్యాంసుందర్, ప్రభాకర్ రెడ్డి, సయ్యద్ ఫైజుల్లా, నిశాంత్, రజనీకాంత్, ఎండి. నేహాల్, డాక్టర్ ఇండ్ల నాగేశ్వరరావు, ప్రవీణ్ కుమార్, జయంత్ లాల్, తదితరులతోపాటు అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో136 ఫిర్యాదులు

వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద



ప్రజాపక్షం/ వరంగల్ : ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల ఫిర్యాదులను కలెక్టర్ స్వయంగా స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా శాఖల అధికారులకు అందజేశారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 136 ఫిర్యాదులు రాగా, అధికంగా రెవెన్యూ సమస్యలు 60, జిడబ్ల్యుఎంసి 21, విద్యాశాఖ 11, సహకార శాఖ 9, గృహ నిర్మాణ శాఖ 7, వైద్య ఆరోగ్య శాఖ, ఉపాధి కల్పన శాఖలకు 3 చొప్పున, ఇతర శాఖలకు సంబంధించిన 22 ఫిర్యాదులు వచ్చాయి. అర్జీదారుల దరఖాస్తులలో పేర్కొన్న సమస్యలపై క్షుణ్ణంగా పరిశీలించి, మానవతా దృక్పథంతో పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదుదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్‌లు సంధ్యారాణి, డిఆర్ ఒ విజయలక్ష్మి, జెడ్పిసిఇఒ రామిరెడ్డి, డిఎఒ అనురాధ, డిఎంహెచ్‌ఓ డాక్టర్ సాంబశివరావు, హౌసింగ్ పిడి గణపతి, డిసిఓ రాజమణి, ఆర్డీఒలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, ఆర్సిఒ అపర్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, విభాగాల పర్యవేక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

## సమ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా. రామచంద్రనాయక్



ప్రజాపక్షం/ మరిపెడ :సమాజ నిర్మాణం లో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమ ని, దేశ రక్షణలో జవాన్లు పోరాడుతుంటే నాణ్యమైన సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయులు కృషి చేస్తారని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రనాయక్ అన్నారు. సోమవారం ఆయన మరిపెడ ము న్సిపల్ కేంద్రంలోని సీతారాంపురం ఉన్నత పాఠశాలలో రాష్ట్ర విద్యాశాఖ గుర్తించిన ఉపాధ్యాయులు ఏం అర్జునమ్మ, నివేదిత, సంతోష్ కుమార్, వెంకన్న, శ్రీనివాస్, హేమ్లా, సృజన, రజిత, నిజాం పాషా, లింగయ్య, రామచంద్ర, సందీప్ కుమార్, భ రత్, మా రెడ్డి, జానకి రాములు, పద్మ, ఎం జానకి రామ్ లను సత్కరించారు. సత్కరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణవేణి, ఎంపిడిఒ వేణుగోపాల్ రెడ్డి, ఎంఈఓ అనితాదేవి, జిల్లా యువ నాయకులు నూకల అభినవ్ రెడ్డి, మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, పట్టణ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్, మా ర్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలమల్లు, మాజీ సర్పంచ్ పానుగోతి రాంలాల్, నాయకులు గంధసిరి అంబరీ శా, షేక్ అఫ్జల్, బోర గంగయ్య, నల్లు శ్రీకాంత్ రెడ్డి, పి ఆర్ టి ఓ మండల అధ్యక్షుడు కీసర రమేష్ రెడ్డి, కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్, యుటిఎఫ్ జనార్ధన చారి, కార్యదర్శి ప్రభాకర్, పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ




ప్రజాపక్షం/భూపాలపల్లి :ప్రజాస్వామ్యంలో నీ ఓటు హక్కు అనేది వజ్రాయుధం లాంటిదని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పోలింగ్ కేంద్రాల ముసాయిదాలో అభ్యంతరాలు ఉంటే తెలియచేయాలని తెలిపారు. జిల్లాలో 12 జడ్పిటిసి, 109 ఎంపిటిసి స్థానాలకు జరగనున్న ఎన్నికలు సజావుగా జరిగేలా 580 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలో ఎంపిటిసి, జడ్పిటిసి ఓటర్లు పురుషులు 1,47,388 మంది, మహిళలు 1,54,744 మంది, ఇతరులు 15 మంది, మొత్తం 3,02,147 మంది ఓటర్లున్నారని తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఖచ్చితంగా ఉండాలని తెలిపారు. ముసాయిదా ఓటరు, పోలింగ్ కేంద్రాల జాబితా జిల్లాలోని అన్ని ఎంపిడిఓ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచినట్లు ఆయన చెప్పారు. వాటిని పరిశీలించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే 6వ తేదీ నుండి 8 వ తేదీలలోపు లిఖితపూర్వకంగా ఎంపిడివోలకు అందచేయాలని సూచించారు. అందిన అభ్యంతరాలను 9వ తేదీన పరిష్కరించి, తుది ఓటరు, పోలింగ్ కేంద్రాల జాభితాను ఈ 10వ తేదీన ప్రకటిస్తామని స్పష్టం చేశారు. 600 మంది ఓటర్లును ప్రామాణికంగా తీసుకుని పో లింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. జడ్పి సిఇఒ, ఇన్‌చార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం ఉక్కు పరిశ్రమ సాధించేవరకూ పోరాటం ఆగదు

సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి



ప్రజాపక్షం/మహబూబాబాద్: నాడు బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని జరిగిన ఉద్యమాలలో భాగంగా నేడు జిల్లా కోర్టుకు సిపిఐ, కాం గ్రెస్ నేతలు హాజరవడం జరిగింది. నేడు కోర్టు కేసులు కొట్టివేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ 2014 ఉమ్మడి విభజన చట్టంలో ఉన్న బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ప్రారంభించి ఈ ప్రాంతంలో నిరుద్యోగులకు ఆదుకోవాలని ఉద్యమాలు నిర్వహించిన గత 11ఏళ్లుగా బిజెపి బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ప్రారంభించకుండా కాలయాపన చేస్తుందన్నారు. వెంటనే బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ప్రారంభించాలన్నారు.ఎన్ని కేసులు పెట్టినా బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ప్రారంభించేంతవరకు పోరాటం ఆగదని తెలిపారు కేసుల చుట్టూ ఏళ్ల కొద్దీ తిరిగామని అన్నారు హాజరైన వారిలో సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి కాంగ్రెస్ నాయకుడు రామరాజు సిపిఐ నాయకుడు మిరియాల మల్లికార్జున్ ఉన్నారు.

# క్రీడ



## మారిన రూల్స్ వల్ల..
# మ్యాచ్‌లు మరింత ఆసక్తిగా మారాయి

అషు మాలిక్

ప్రో కబడ్డీ లీగ్ 12వ సీజన్ ప్రారంభమైంది. ఈ సీజన్‌లో దబాంగ్ ఢిల్లీ జట్టు అదిరే ఆరంభాన్ని సొంతం చేసుకుంది. ఇప్పటి వరకు మూడు మ్యాచ్‌లు ఆడిన ఆ టీమ్, అన్నింటిలోనూ విజయకేతనం ఎగుర వేసింది. ఈ విజయంలో కెప్టెన్ అషు మాలిక్ కీలక పాత్ర పోషించాడు. 45 రైడ్ పాయింట్లను సాధించాడు. ఇందులో మూడు సూపర్ టెన్స్ ఉన్నాయి. సోనీపట్ ప్రాంతానికి చెందిన అషు మాలిక్ ఎనిమిదో సీజన్ నుంచి పీకేఎల్‌లో ఆడుతున్నాడు. ఇంటర్వ్యూలో అతడు ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశాడు.



సోనీపట్‌కు చెందిన యువ కబడ్డీ ఆటగాళ్లు సత్తా చాటుతున్నారని అతడు వివరించాడు. నూతనంగా చేసిన మార్పులు టోర్నమెంట్‌ను మరింత ఆసక్తికరంగా మార్చాయని అషు మాలిక్ పేర్కొన్నాడు. 'నియమ నిబంధనల్లో కొత్త మార్పుల వల్ల ప్రేక్షకులు మ్యాచ్‌లను మరింత ఆసక్తికరంగా వీక్షిస్తున్నారు. దీంతో వీక్షకుల సంఖ్య కూడా పెరిగింది. పుణెరి పల్టాన్స్‌తో జరిగిన మా చివరి మ్యాచ్ ఫలితాన్ని గోల్డెన్ రైడ్‌తో నిర్ణయించారు. ఇది చాలా ఆసక్తికరంగా జరిగింది. ప్రేక్షకులు కనీసం రెప్పకూడా వాల్చకుండా వీక్షించారు' అని అతడు వివరించాడు. ఈ కొత్త సీజన్‌లో టైబ్రేక్‌ల కోసం గోల్డెన్ రైడ్ ప్రవేశపెట్టారు. పాయింట్ల వ్యవస్థలో మార్పులు చేశారు. కొత్త ప్లేఆఫ్ అమల్లోకి వచ్చింది.

అలాగే హరియాణాలోని సోనిపట్ కబడ్డీ క్రీడాకారులకు ఎలా కేంద్రంగా మారుతుందో కూడా అతడు వివరించాడు. 'మా సోనిపట్ జిల్లాలో 1990 నుంచే మంచి కబడ్డీ జట్లు న్నాయి. నాణ్యమైన క్రీడాకారులు పరిచయమయ్యారు. హరియాణాలో జరిగే స్థానిక టోర్నమెంట్‌లో 50 జట్లు పాల్గొంటే అందులో 35 నుంచి 40 జట్ల వరకు సోనిపట్ నుంచే వస్తాయి. అక్కడ కబడ్డీకి చాలా క్రేజ్ ఉంది' అని అషు మాలిక్ వెల్లడించాడు.

ఇంకా యువ కబడ్డీ సిరీస్, పికెఎల్‌లో ఆడటం గురించి అతడు మాట్లాడాడు. 'యువ కబడ్డీ సిరీస్‌లో ఆడటం మంచి అనుభవాన్ని ఇచ్చింది. పీకేఎల్, యువ కబడ్డీ సిరీస్‌లో 40 నుంచి 45 మంది ఆటగాళ్లు ఆడుతున్నారు. ఇది యువ కబడ్డీలో అత్యుత్తమ ఎడిషన్. అన్ని జట్లు బాగున్నాయి' అని అషు మాలిక్ అన్నాడు. అలాగే దబాంగ్ ఢిల్లీ కెప్టెన్‌గా తన అనుభవాలను పంచుకున్నాడు. 'కెప్టెన్‌గా నా పై కాస్త ఒత్తిడి ఉంది. నేను మరింత బాధ్యతగా ఆడాల్సి ఉంటుందని గ్రహించాను. మ్యాచ్‌లు జరుగుతున్న కొద్దీ.. క్రమంగా నాపై ఒత్తిడి తగ్గింది. ప్రస్తుతం మేం లయను అందుకున్నాం. మా కోచ్ మాలో స్ఫూర్తిని రగిలించాడు' అని అతడు వివరించాడు.

సీజన్ 8 నుంచి అషు మాలిక్.. దబాంగ్ ఢిల్లీ తరఫున ఆడుతున్నాడు. స్టార్ రైడర్ నవీన్ కుమార్ గైర్హాజరీతో సీజన్ 10లో అతడు జట్టు కెప్టెన్సీని దక్కించుకున్నాడు. అలాగే తొమ్మిది సూపర్ రైడ్‌లతో అత్యధిక రైడ్ పాయింట్లు సాధించిన ఆటగాడిగా నిలిచాడు. ఇంకా 15 సూపర్ టెన్స్‌తో సహా మొత్తం 276 పాయింట్లు సాధించాడు.

## కుంబ్లే ముందు
# ఏడ్చేశా
### 'ఇంటర్వ్యూ'లో క్రిస్ గేల్ వెల్లడి

ప్రపంచ టీ20 క్రికెట్‌లో బౌలర్లపై ఆధిపత్యం ప్రదర్శించడంలో క్రిస్ గేల్ ముందుంటాడు. అతడి ఎటాకింగ్ గేమ్‌ను తట్టుకోవడం ప్రత్యర్థులకు పెద్ద సవాల్. అలాంటి క్రికెటర్ కూడా బాధపడిన రోజులు ఉన్నాయంటే నమ్ముతారా? కాకపోతే అది అతడి ఫామ్ కోసం కాదు. ఓ ఫ్రాంచైజీ తనను అవమానించిందని తాజాగా ఓ ఇంటర్వ్యూలో క్రిస్ గేల్ వెల్లడించాడు. అప్పటి కోచ్ అనిల్ కుంబ్లే తీరుతోనూ బాధపడినట్లు గుర్తు చేశాడు. ఐపీఎల్‌లో తన చివరి మ్యాచ్‌ను పంజాబ్ కింగ్స్ తరఫున ముంబయి ఇండియన్స్‌పై ఆడాడు.

'నా ఐపీఎల్ ప్రయాణం ముందే ముగిసింది. పంజాబ్ కింగ్స్ వల్లే ఇదంతా. ఆ మేనేజ్‌మెంట్ నన్ను చాలా అవమానించింది. సీనియర్ ప్లేయర్‌గా నాకు దక్కాల్సిన గౌరవం దక్కలేదు. లీగ్‌తోపాటు ఫ్రాంచైజీకి ఎంతో విలువ తీసుకొచ్చా. నా జీవితంలో తొలిసారి డిప్రెషన్‌కు గురైనట్లు భావించా. సంపద కంటే మానసిక ఆరోగ్యం చాలా విలువైంది.



నేను ఫ్రాంచైజీని వదిలి వెళ్లిపోతానని సీజన్ మధ్యలోనే అనిల్ కుంబ్లేతో చెప్పా. అప్పుడు టీ20 ప్రపంచ కప్ కూడా ఉంది. కానీ, ఇక్కడ బయోబబుల్‌లో ఇరుక్కుపోయినట్లు భావించా. ఇక ముంబయితో మ్యాచ్ తర్వాత ఇక్కడ ఉంటే నన్ను నేను ఇంకా నాశనం చేసుకున్నట్లేగా ఫీలయ్యా. మా సారథి కేఎల్ రాహుల్ మాత్రం జట్టుతోపాటు ఉండమని చెప్పాడు. కానీ, నేను అప్పటికే బ్యాగ్‌ను సర్దేశా. ఆల్ ది బెస్ట్ చెప్పేసి బయటకు వచ్చేశా. కుంబ్లే ముందే నేను ఏడ్చేసిన సందర్భాలున్నాయి' అని గేల్ వ్యాఖ్యానించాడు. 2021 సీజన్‌లో 10 మ్యాచులు ఆడిన క్రిస్ గేల్ 193 పరుగులు మాత్రమే చేశాడు. అతడి ఫామ్ కూడా పేలవంగా మారింది.


# ఫోకస్ యువతరంగం



## సాంకేతిక నైపుణ్యాలకు
# యువత దూరం!

విద్యావ్యవస్థ రోజురోజుకూ అధ్వాన్నంగా మారుతున్న తరుణంలో సాంకేతిక నైపుణ్యాలకు యువత దూరమవుతున్నది. జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి) 2020 ప్రకారం, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా విద్యా పాఠ్యమాల్లో అమలవుతున్న ముఖ్యమైన మార్పులను గమనిస్తే, ఈ విషయం స్పష్టమవుతుంది. ఎన్ఇపి ప్రకారం ఆరో తరగతి నుంచి సాంకేతిక విద్యా కోర్సులను విద్యార్థులకు అందించాలి. వాటిలో ప్రధానంగా కృత్రిమ మేధస్సు (ఎఐ), డేటా సైన్స్, అధునాతన సాంకేతికతపై అవగాహన, రోబోటిక్స్, మెకాట్రానిక్స్ వంటి కోర్సులను ప్రవేశపెట్టాలి. తద్వారా 2025 నాటికి కనీసం 50 శాతం మంది విద్యార్థులను సాంకేతిక నిపుణులుగా తీర్చిదిద్దాలన్నది ఎన్ఇపి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 2024–25 విద్యా సంవత్సరం ముగిసింది. 2025–26 విద్యాసంవత్సరంలో దాదాపు సగం పూర్తయింది. పరిస్థితి ఇప్పటికీ, 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అన్న చందంగానే ఉంది. నైపుణ్య ఆధారిత విద్య ఒక ప్రహసనంగానే మిగిలిపోయింది. ఇక బహుళ విద్యా విధానం కింద అంతర్విభాగాల మధ్య ప్రాజెక్ట్ ఆధారిత పద్ధతుల్లో శిక్షణ ఇవ్వాలి. ఇందులో వివిధ రకాల సమస్యలను ఆధునిక సాంకేతికత ఆధారంగా పరిష్కరించడం కీలకమైన అంశం. పరిశ్రమలతో పాఠ్యాంశాలను అనుసంధానం చేయాల్సిన అవసరం కూడా ఉందని ఎన్ఎపి గురించి వివరిస్తూ కేంద్రం ఘనంగా ప్రకటించింది. ఇందులో అప్రెంటిస్‌షిప్, పరిశ్రమల_భాగస్వామ్యం (ఉత్పత్తి, ఐటి, ఆరోగ్యం, ఆర్థికం, ఇ–కామర్స్) ద్వారా విద్యార్థులకు వివిధ కంపెనీలు లేదా సంస్థలు లేదా ఉత్పత్తి కేంద్రాలపై పూర్తి అవగాహన కల్పించాల్సి ఉంది. కానీ, ఆ దిశగా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని, ఈ పథకం అమలైన తర్వాత పాఠశాల విద్యను పూర్తి చేసుకొని, కళాశాల్లో చేరిన విద్యార్థుల పరిస్థితులు స్పష్టం చేస్తున్నాయి. ఉపాధి కల్పన, వృత్తి నైపుణ్యం లక్ష్యాలుగా విద్యా విధానం ఉండాలని, అందుకే సంపూర్ణ ప్రక్షాళన అవసరం అంటూ ఊదరగొట్టిన మోదీ సర్కారు, అందుకు విరుద్ధంగా విద్యను తిరోగమన బాట పట్టించింది. సాంకేతిక రంగంలో చోటు చేసుకుంటున్న మార్పులు, వాటికి అనుగుణంగా మారాల్సిన నైపుణ్యాలు మన దేశంలో అభివృద్ధి చెందడం లేదు. విద్యా విధానం ఈ కోణంలో ఆలోచించడం లేదు. నిజానికి నైపుణ్య, సాంకేతిక విద్యలతో ఉపాధి అవకాశాలు, మానవ వనరుల నాణ్యత, ఉద్యోగ మేధో విలువ పెంచుతాయి. డిజిటల్, టెక్నాలజీ రంగాల్లో విద్యార్థులకు సమర్థమైన అవకాశాలు, సాంఘికఆర్థిక మార్పులకు దారితీసే మార్గాలు అందుబాటులోకి వస్తున్నాయి. ఈ మార్పులతో విద్యార్థులు పరిశ్రమలకు సిద్ధంగా, దేశంలో నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యంగా విద్యా విధానం ప్రస్తుతావసరం. అందుకే, నేటి విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులు రావాలి.

# ఒక సలహా.. ఒక నిర్ణయం..



'ప్రపంచానికి మహమ్మద్ అలీని బాక్సింగ్ పరిచయం చేయలేదు... అలీయే ప్రపంచానికి బాక్సింగ్‌ను పరిచయం చేశాడు' అనడంలో అతిశయోక్తి ఎంతమాత్రం లేదు. అప్పటి వరకూ బాక్సింగ్ పట్ల పెద్దగా ఆసక్తిలేని దేశాల్లోనూ లక్షలాది మంది అభిమానులను సంపాదించుకున్న అలీ తనను తాను 'ది గ్రేటెస్ట్' అని ప్రకటించుకోవడంలో గర్వంకాదు.. అంతులేని ఆత్మవిశ్వాసం కనిపిస్తుంది. బాక్సింగ్‌లో అత్యున్నత శిఖరాలకు చేర్చిన అతని ప్రయాణం చాలా యాదృచ్ఛికంగా జరిగింది. ఒక సలహా.. దానిని అంగీకరించాలన్న నిర్ణయం అతనిని బాక్సింగ్ రింగ్‌లో తిరుగులేని వీరుడిగా మలచింది. వివరాల్లోకి వెళితే, 1960లో అలీ (అప్పట్లో అతని పేరు కాసియస్ క్లే) వద్ద ఉన్న కొత్త సైకిల్‌ను ఎవరో దొంగిలించారు. దాని కోసం తీవ్రంగా గాలించిన అతను, ఒక చోట సైకిల్‌ను గుర్తించి, దానిని తిరిగి తీసుకుంటూ, 'ఒక్క దెబ్బతో మట్టికరిపిస్తాను జాగ్రత్త' అని హెచ్చరించాడు. ఒక 12 ఏళ్ల బాలుడు తనకంటే వయసులో, ఆకృతిలో ఎంతో పెద్దవాడిని ఆ విధంగా బెదిరించడాన్ని మార్టిన్ జో అనే పోలీస్ అధికారి గమనించాడు. ఆ పిల్లవాడిలో, స్వయంగా బాక్సింగ్ ట్రైనరైన అతనికి అపారమైన ధైర్యం... ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొంటాననే మొండితనం కనిపించాయి. 'ఒక్క దెబ్బతో చిత్తుచేయాలంటే, పోరాటంలో మెళకువలు తెలుసుకోవాలి' అని అలీకి సలహా ఇచ్చాడు. క్షణం కూడా ఆలోచించకుండా అతనితో వెళ్లి బాక్సింగ్ నేర్చుకోవాలని నిర్ణయించుకున్నాడు. తండ్రి బిల్‌బోర్డ్‌లపై పెయింటింగ్ వేసేవాడుకాగా, తల్లి గృహిణి. మధ్య తరగతి కుటుంబం. పెద్దగా సమస్యలు లేవు. చదువుకునే వయసు. అలీకి ఏ రకంగా చూసినా బాక్సింగ్ రింగ్‌లోకి దిగాల్సిన అవసరం లేదు. కానీ, మార్టిన్ జో సూచన అతనికి నచ్చింది. బాక్సింగ్ శిక్షణను తీసుకోవడం ప్రారంభించాడు. ఆ తర్వాత కాలంలో బాక్సింగ్‌కు పర్యాయపదంగా మారాడు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం, సమయానుకూల నిర్ణయాలు తీసుకోవడం యువతకు ఎంత కీలకమో ఈ ఘటన చెప్తుంది.

# రాలిన ఆకులతో పేపర్



రాలిపోయే ఆకులను పునరుత్పాక ముడిసరుకుగా మార్చవచ్చన్న ఆలోచన రావడం, దానిని అమలు చేయడం, విజయం సాధించడం వలెంటైన్ ప్రెచా జీవితంలో చకచకా జరిగిపోయాయి. ఉక్రేన్‌కు చెందిన అతను పర్యావరణ పరిరక్షణ కోసం తపించేవాడు. పేపర్ తయారీ కోసం ఏటా లక్షలాది చెట్లను కొట్టివేస్తున్నరన్న వాస్తవం అతనిని కలచివేసింది. వృక్ష సంపదకు ఎలాంటి నష్టం లేకుండా రాలిన ఆకులను ఉపయోగించి పేపర్ తయారీ సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేశాడు. ప్రయోగాలు జరిపాడు. ఈలోగా రష్యాతో యుద్ధం రావడంతో ఫ్రాన్స్‌కు వెళ్లాడు. అక్కడ తన ప్రయోగాలు కొనసాగించి, అనుకున్నది సాధించాడు. రాలిపోయిన ఆకులతో అతను తయారు చేసిన ప్రతి టన్ను పేపర్ గుజ్జు కనీసం 17 చెట్లను కాపాడుతున్నది. పర్యావరణ హితమైన ఈ పేపర్ తయారీకి తర్వాత, మిగిలిన వ్యర్థాన్ని పొలాల్లో ఎరువుగా కూడా ఉపయోగించుకోవచ్చు. ఈ రి'లీఫ్' పేపర్‌ను చెత్తగా మారినప్పుడు భూమిలో కలిసిపోతుంది. నేల సారాన్ని పెంచుతుంది. తద్వారా మొక్కల పెరుగుదలకు ఉపయోగపడుతుంది. 23 సంవత్సరాల్లో అపూర్వ విజయాన్ని సాధించిన ప్రెచా 'యూత్ ఐకాన్'గా ప్రశంసలకు అర్హుడు.

**యూత్ ఐకాన్స్**

ఎంతో మంది యువతీయువకులు దేశ కీర్తిప్రతిష లను ఇనుమడింపచేశారు. చిన్న వయసులోనే అత్యున్నత శిఖరాలను అధిరోహించారు. యువతకు మార్గదర్శకులుగా నిలిచారు. అలాంటి అద్వితీయ ప్రతిభావంతుల గురించి క్లుప్తంగా తెలుసుకుందాం..

---

# 'ఎఎన్‌ఎం'లపై పనిభారం తగ్గించాలి

### ఎన్‌సిడి ఇతర ఆన్‌లైన్ యాప్‌లను తక్షణమే రద్దు చేయాలి
### రెండో ఎఎన్‌ఎంల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు రామాంజనేయులు
### కలెక్టరేట్ ఎదుట ధర్నాలు



ఖమ్మం..



మంచిర్యాల..

**ప్రజాపక్షం/ఖమ్మం :** రాష్ట్రంలో వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఎఎన్‌ఎంలపై పని భారాన్ని మోపి వారి ప్రాణాలను హరించవద్దని తెలంగాణ రాష్ట్ర రెండవ ఎఎన్‌ఎంల సంఘం (ఎఐటియుసి) రాష్ట్ర గౌరవాధ్యక్షులు తోట రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎఐటియుసి అనుబంధం నేషనల్ హెల్త్ మిషన్ ఎఎన్‌ఎం ఉద్యోగుల సంఘం రాష్ట్ర నమితి పిలుపు మేరకు సోమవారం వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఫస్ట్ ఎఎన్‌ఎం, సెకండ్ ఎఎన్‌ఎం, అవుట్ సోర్సింగ్ ఎఎన్‌ఎం, కాంట్రాక్ట్ ఎఎన్‌ఎంలు ఖమ్మం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో పేపర్‌లెస్ ప్రోగ్రామ్స్ అంటూ మొబైల్ అప్లికేషన్స్‌ను(యాప్స్) తీసుకువచ్చి ఉద్యోగులను నానా ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. 32 రకాల మొబైల్ అప్లికేషన్స్ అప్‌లోడ్ చేయాలంటే సుమారు 16 గంటల సమయం పడుతుందన్నారు. ఒక వైపు ప్రజల ఆరోగ్యం గురించి సర్వేలు, స్క్రీనింగ్ చేస్తూనే మరోవైపు ఆన్‌లైన్‌లో పనులు చేయాలంటే ఎఎన్‌ఎంలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఆన్‌లైన్ కార్యక్రమాల్లో సాంకేతిక లోపంతో జాప్యం జరిగినా అధికారులు వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. ఎఎన్‌ఎంలపై పని ఒత్తిడి తగ్గించడం, వేధింపులు మానకపోతే ఎఐటియుసి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజి క్లెమెంట్, జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మి నారాయణ, కార్యనిర్వాహక అధ్యక్షులు రావి శివరామకృష్ణ, ఫస్ట్ ఎఎన్‌ఎం నాయకులు కృష్ణకుమారి, నాగమణి, సరోజ, విజయలక్ష్మి, సరస్వతి, సీత, ముంతాజ్, జ్యోతి, రెండవ ఎఎన్‌ఎం సంఘం జిల్లా అధ్యక్షురాలు జయమ్మ, శైలజ, హేమ, సుగుణ, మంగమ్మ, భవాని, నిర్మల, శోభ, స్వాతిరెడ్డి, అబేదా, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

**మహబూబ్ నగర్:** నేషనల్ హెల్త్ మిషన్‌లో పనిచేస్తున్న ఎఎన్‌ఎం ఉద్యోగులపై పని భారాన్ని పెంచుతున్న ఎన్సిడి, యుడబ్ల్యుఐఎన్, ఎంసిహెచ్ లాంటి ఆన్‌లైన్ యాప్‌లను తక్షణమే రద్దు చేయాలని ఎఐటియుసి జిల్లా కార్యదర్శి పి.సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఎఐటియుసి అనుబంధం నేషనల్ హెల్త్ మిషన్ ఎఎన్‌ఎం ఉద్యోగుల సంఘం రాష్ట్ర నమితి పిలుపు మేరకు మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్ ఎదుట ఎఎన్‌ఎం ఉద్యోగులు ఆందోళన చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు, డిఎంహెచ్ఒకు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎఎన్‌ఎం ఉద్యోగులు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయమ్మ నేతలు ఎఎన్‌ఎంలు నజ్మతులాల, లలిత, అంజమ్మ, పద్మజ, అన్నపూర్ణ, వెంకటేశ్వరమ్మ, గౌరీ, రేణుక, సునీత, విజయలక్ష్మి, కళావతి, సరిత, సుజాత, సుగుణ, పద్మావతి, మౌనిక, జానకమ్మ, సత్యమ్మ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

**సంగారెడ్డి :** ఎఐటియుసి అనుబంధం నేషనల్ హెల్త్ మిషన్ ఎఎన్‌ఎం ఉద్యోగుల సంఘం రాష్ట్ర నమితి పిలుపు మేరకు సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎంఏ రహమాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వెంకటరాజ, ఎఎన్‌ఎంల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోయిని ప్రసాద్ , ఎఎన్‌ఎంల సంఘం జిల్లా నాయకులు శ్యామల, శారద, రోజా, మేఘన, సునీత, పుష్పలత, స్వప్న, శ్రీలత, మీనా, తదితరులు పాల్గొన్నారు.

**ములుగు :** రెండవ ఎఎన్‌ఎంలకు పనిభారాన్ని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ డిమాండ్ చేశారు. సోమవారం సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎఐటియుసి ఆధ్వర్యంలో ములుగు జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అంద జేశారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు ముత్యాల రాజు, రెండవ ఎఎన్‌ఎంల అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు పి.సరోజన, ప్రధాన కార్యదర్శి కోడి సుజాత, ఆదిలక్ష్మి , రజిత, సూర్యకాంతం, సబిత, ఉమ, ఊర్మిళ, లక్ష్మి , పుణ్యవతి, సమ్మక్క, వెంకటరమణ, శకుంతల, రాజేశ్వరి, లలిత, కన్యాకుమారి పాల్గొన్నారు.

**ఆసిఫాబాద్ :** ఎన్‌సిడి ప్రోగ్రాంలో ఆన్లైన్ పనుల నుంచి ఎఎన్‌ఎంలను విముక్తి కల్పించాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి భోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ఎఐటియుసి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, అనంతరం కలెక్టర్ వెంకటేష్ ధోత్రేకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు టి.దివాకర్, ఉపాధ్యక్షుడు చిరంజీవి, ఎఎన్‌ఎం యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సంతోషి, ప్రధాన కార్యదర్శి పుణ్యవతి, కోశాధికారి సునీత, ప్రచార కార్యదర్శి ప్రమీలతో పాటు ఎఎన్‌ఎంలు పాల్గొన్నారు.



సంగారెడ్డి...


మహబూబ్‌నగర్...


ములుగు...

---

# సాగులో ఉన్న ప్రతీ ఎకరాకూ పోడుపట్టాలు ఇవ్వాలి

### సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా డిమాండ్
### బికెఎంయు, సిపిఐ కలెక్టరేట్ ముట్టడి




**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** పోడు సాగుచేసుకొని బుక్కెడన్నం తింటున్న గిరిజన, గిరిజనేతర పోడు సాగుదారులపై అటవీ శాఖ అధికారులు జరుపుతున్న దాడులు, దౌర్జన్యాలకు స్వస్తి చెప్పి, వారు స్వేచ్ఛగా సాగుచేసుకొనే వెసులుబాటు కల్పించాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్‌పాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, వలస ఆదివాసీలకు కుల ధృవీకరణ పాత్రలు అందించాలని డిమాండ్ చేస్తూ బికెఎంయు రాష్ట్ర శాఖ పిలుపులో భాగంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, సిపిఐ భద్రాద్రి జిల్లా ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సాబీర్‌పాషా మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలో పేదలు పోడుసాగు చేసుకొని పట్టెడు మెతుకులు తింటున్నారని, వీరి భూములు లాక్కొని మళ్లి అడవిలో దుంపలు తినే స్థితికి తీసుకురావద్దన్నారు. సాగు చేసుకుంటున్న పోడు భూముల్లో కందకాలు తవ్వి, సాగులో ఉన్న పంటలను ధ్వంసం చేస్తూ, మొక్కలు నాటి బలవంతంగా భూములు లాక్కునే చర్యలు మానుకోవాలన్నారు. పోడు వ్యవసాయం గిరిజనుల హక్కని, ఈ హక్కును లాక్కునే చర్యలు మానుకొని అటవీ హక్కుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ద్వారా ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు అందుకున్న పోడు రైతుల భూములను సైతం లాక్కుంటూ అమాయక గిరిజనులను భయభ్రాంతులకు గిరి చేస్తున్నారని, ఈ విధానం సరైంది కాదన్నారు. ఉపాధి పథకాన్ని 200 రోజులకు పెంచి రోజుకు రూ.700ల కూలీ చెల్లించాలన్నారు. సమగ్ర కేంద్ర వ్యవసాయ కార్మిక చట్టాన్ని ఏర్పాటు చేయాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయాలని, మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలని, ఇండ్లు లేని పేదలకు పక్కా గృహాలు మంజూరు చేయాలనే కార్మికుల డిమాండ్ న్యాయమైందని తక్షణమే వాటి అమలుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవాలని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి దశాబ్దాల క్రితం ఈ జిల్లాకు వచ్చి స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకున్న ఆదివాసీలకు ఎస్టీ ధ్రువపత్రాలు మంజూరు చేసి, సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. అనంతరం సమస్యల వినతి పత్రాన్ని అధికారులకు అందించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వీసంశెట్టి పూర్ణచందర్ రావు, రేసు ఎల్లయ్య అధ్యక్షతన జరిగిన సభ, ధర్నా కార్యక్రమంలో నాయకులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరరావు, నరాటి ప్రసాద్, ఎస్ డి సలీం, సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, మువ్వా వెంకటేశ్వరరావు, బంధం నాగయ్య, ఎండి యూసుఫ్, పేరాల శ్రీనివాస్, అనంతనేని సురేష్, జి.రామకృష్ణ, సాప్క నాగేశ్వరరావు, సుంకిపాక ధర్మ, విజయ్, కొమరం హన్మంతరావు, బొర్రా కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ భరోసా రూ.12వేలు ఇవ్వాలి



### బికెఎంయు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్

**ప్రజాపక్షం/కరీంనగర్ సిటీ :** సమగ్ర కేంద్ర వ్యవసాయ కార్మిక చట్టాన్ని అమలు చేయాలని బికెఎంయు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బికెఎంయు రాష్ట్ర సమితి పిలుపు మేరకు కలెక్టరేట్ ఎదుట దర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సృజన్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్ర చేస్తోందన్నారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ భరోసా పథకం కింద 12 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సామాజిక పెన్షన్ రూ.4 వేలు, దివ్యాంగుల పెన్షన్ రూ.6 వేలు, రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బోయిని అశోక్, నాయకులు గంటె రాజేశం, విలాసాగరం అంజయ్య, కూనరవి, చందు, ఐలయ్య, రాజేందర్, లచ్చవ్వ, కనుకవ్వ పాల్గొన్నారు.



# స్థానికం
REGIONAL NEWS
కరీంనగర్, మెదక్ ఆదిలాబాద్, నిజామాబాద్


## నేటి ప్రజావాణి కార్యక్రమానికి 61 పిర్యాదులు

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన పిర్యాదులు పెండింగ్‌లో పెట్టకుండా తక్షణమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖాధికారులకు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. కలెక్టరేట సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 61 పిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు అదనపు కలక్టర్ చంద్రశేఖర్, నారాయణఖేడ్, సబ్ కలెక్టర్ ఉమా హారతిలకు నిన్న విస్తూ ఆర్జీలు సమర్పించారు. కాగా పిర్యాదులను పండింగ్‌లో పెట్టకుండా ఎప్పటి కప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజావాణి కి పెంచన్లు సంక్షేమ పథకాలు భూ వివాదాలు ,ఆరోగ్యం ,విద్య ,తదితర అంశాలకు సంబందించిన పిర్యాదులు వచ్చాయి. ప్రజలు తమ సమస్యలకు అధికారుల నుండి స్పందిన లభించడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పల్లెల ప్రగతికి సర్కార్ ప్రాధాన్యత

రూ. 28.45కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

మంత్రి దామోదర్ రాజనర్సింహ



**ప్రజాపక్షం/టేక్మాల్ :** పల్లెల ప్రగతికి ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యతనిస్తూ కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు కొనసాగిస్తుందని, పేద విద్యార్థులకు మోడల్ పాఠశాల, కళాశాలకు మౌలిక వసతులు కల్పిస్తూ నాణ్యమైన గుణాత్మక విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటామని, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ అన్నారు. సోమవారం టేమవారం మండలంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా మండలంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా దనుర గ్రామంలో రూ.4కోట్ల అంచనా వ్యయంతో మెదక్ జిల్లాలో కొత్తపల్లి నుండి చింతకుంట వరకు రోడ్డును, ధనురా రోడ్డు 3 కోట్ల వ్యయంతో బీటీ రోడ్డు పటిష్ట పరుచుటకు శంఖుస్థాపన అనంతరం గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ ఎన్‌టిఎఫ్‌డిఎఫ్ నిధులతో 5.19 కోట్ల రూపాయల వ్యయంతో ఆర్‌అండ్‌బి రోడ్డు నుండి ఎల్లుపేట ఎక్స్ రోడ్ వరకు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మోడల్ స్కూల్ ను పరిశీలించారు. మోడల్ స్కూల్ మౌలిక వసతులపై సంబంధిత జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఉపాధ్యాయులతో సంప్రదింపులు జరిపి, కంప్యూటర్ ల్యాబ్ వెంటనే ప్రారంభించాలని, కావాల్సిన అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. తదుపరి గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 3 కోట్ల 26 లక్షల రూపాయల వ్యయంతో ఆర్ అండ్ బి రోడ్డు నుండి వెంకటాపూర్ తండా వరకు బిటి రోడ్డు, రహదారులు మరియు భవనాల శాఖ ఆధ్వర్యంలో నార్సింగి నుండి శంకరంపేట వరకు 13 కోట్ల రూపాయల వ్యయంతో బీటీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ డీఎస్పీ ప్రసన్నకుమార్, సర్దార్ సింగ్, పంచాయతీరాజ్ నరసింహులు, గిరిజన సంక్షేమ శాఖ అధికారి నీలిమ, వివిధ ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**ఫీవర్ సర్వే పటిష్టంగా అమలు చేయాలి**

సోమవారం రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహా మండలంలో పర్యటనలో భాగంగా ఎల్లుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ వివిధ వైద్యాధికారులు సిబ్బందితో కలిసి మంత్రి పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనితీరు ఆదర్శంగా ఉందని , నాణ్యమైన వైద్య సేవలు ఆరోగ్య కేంద్రాల ద్వారానే సాధ్యమవుతుందని తెలిపారు. ప్రజారోగ్య పరిరక్షణ ధ్యేయంగా హెల్త్ క్యాంపులు నిర్వహించుకుంటూ ఫీవర్ సర్వే పటిష్టంగా అమలు కావాలని సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా వ్యవహరించాలని. వైద్యాధికారులు సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మలేరియా ప్రోగ్రాం అధికారి డాక్టర్ నవ్య, పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ హర్షిత, సంబంధిత వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 2వ ఎఎన్ఎంల సమస్యలపై సిఐటియు ధర్నా



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** నిర్మల్ జిల్లాలో 2వ ఏఎన్ఎంల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో బంగాళపేట్ పీహెచ్‌సీ ముందు ధర్నా నిర్వహించి, మెడికల్ ఆఫీసర్‌కు వినతిపత్రం సమర్పించారు. అలాగే, గత ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న 104 ఉద్యోగుల జీతాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి బొమ్మెన సరేష్ మాట్లాడుతూ, ప్రస్తుతం 2వ ఏఎన్ఎంలకు అమలు చేస్తున్న ఎన్‌సీడీ ఆన్‌లైన్ విధానం వలన అదనపు పనిభారం పెరిగిందని, దీనిని వెంటనే రద్దు చేయాలని కోరారు. అలాగే 2024 డిసెంబర్ 29న రెగ్యులర్ ఏఎన్ఎంలుగా ప్రమోట్ చేసేందుకు నిర్వహించిన రాత పరీక్ష ఫలితాలను పది నెలల కాలం గడిచినా ఇంతవరకు విడుదల చేయాలేదని వెంటనే ఫలితాలను విడుదల చేసి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా,ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి, సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని ఆయన అన్నారు. 104 ఉద్యోగులను కూడా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జె.పద్మ,ఎస్.రాధా,సిహెచ్,శంకరమ్మ, ఎస్.భూదేవి, టి.లక్ష్మి బాయ్, బి.సుమలత, రోజా, 104 యూనియన్ అధ్యక్షుడు రాజేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటస్వామి, కోశాధికారి భాస్కర్, కార్యదర్శి పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహాలు

'డబుల్' ఓటర్లు ఉండకుండా చర్యలు: కలెక్టర్



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా పారదర్శకంగా నిర్వహించేందుకు ఇప్పటికే సన్నాహాలు ప్రారంభమయ్యాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.

ఓటర్ల జాబితాలో డబుల్ ఓటర్లు లేకుండా చర్యలు తీసుకుంటామని, ఒకరు ఒకటి కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాల్లో ఓటరుగా ఉన్నట్లయితే వెంటనే వారి పేరును తొలగిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.జిల్లాలో మొత్తం 4,49,302 మంది ఓటర్లు ఉన్నారని, వారి సౌలభ్యం కోసం 892 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒక పోలింగ్ బూత్‌లో 700800 మంది కంటే ఎక్కువ ఓటర్లు ఉంటే,అదనపు పోలింగ్ బూత్‌ను ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు.ఓటర్ల జాబితా,పోలింగ్ కేంద్రాలపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు.సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన అంశాలపై అధికారులు వివరణ ఇచ్చారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ)కిషోర్ కుమార్,ఆర్డీఓ రత్నకళ్యాణి,జెడ్పీ సీఈఓ గోవింద్,డీపీఓ శ్రీనివాస్,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు.

## పెన్షన్ పెంపుకై మహా గర్జన సదస్సు



**ప్రజాపక్షం/పటాన్ చెరు :** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో పటాన్ చెరువు నియోజకవర్గం లోని తెల్లాపూర్ మున్సిపాలిటీ ఆర్‌సి పురం మండలం కొల్లూరు గ్రామంలోని బిఆర్‌జీ ఫంక్షన్ హాల్‌లో వికలాంగుల వృద్దుల వింతతువుల మహా గర్జన సన్నాహక సదస్సు నిర్వహించడం జరిగింది.వికలాంగులకు 6 వేలు పెన్షన్ చేయూత పెన్షన్ దారులకు 4 వేలు పెంచుతామని ఎలక్షన్ మేనిఫెసోటలో పెట్టి మాట ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెన్షన్ పెంచాలని డిమాండ్ చేసారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా గుండె జబ్బు పిల్లల ప్రాణదాత ,వికలాంగుల ఆత్మ బందువు ,వృద్దులు వితంతువుల పెద్ద కొడకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో వై ప్రమోద మాదిగ అద్యక్షుడు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కొల్లూరు గ్రామం వివిఎస్ రాజు మాదిగ ,ఇంచార్జ్, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎంఎస్ పి సంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. పటాన్ చెరువు నియోజకవర్గం లోని ఉన్న వికలాంగులు చేయూత పెన్షన్ దారులు ఒంటరి మహిళలు ,పెన్షన్, పెంపుకై వేలాదిగా తరలి వచ్చారు.

## వ్యవసాయ విస్తరణ అధికారుల ఖాళీల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

**ప్రజాపక్షం/అసిఫాబాద్:** జిల్లా వ్యవసాయ శాఖలో ఖాళీగా ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారుల స్థానాలను భర్తీ చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానించడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన తరువాత అర్హుల జాబితా, తిరస్కరించిన దరఖాస్తుదారుల వివరాలు జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో ప్రదర్శించబడనున్నట్లు ఆయన పేర్కొన్నారు. స్థానికులు కాని వారిని, ఐసిఎఆర్ గుర్తింపు లేని విశ్వవిద్యాలయాలలో చదువుకున్న అభ్యర్థులను తిరస్కరించిన జాబితాలో చేర్చనున్నట్లు తెలిపారు. ఎవరైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే నేరుగా లేదా ఫోన్ ద్వారా ఈ నెల 10లోపు 7995565603లో సంప్రదించవచ్చని శ్రీనివాస్ పేర్కొన్నారు.

## 10న తుది ఓటరు జాబితా : కలెక్టర్



**ప్రజాపక్షం/నిజామాబాద్:** జడ్‌పిటీసీ, ఎంపీటీసీ స్థానాల తుది ఓటరు జాబితాను ఈనెల 10న వెలుపరించటం జరుగుతుందని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. సమీకృత జిల్లా కార్యాయల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సోమవారం కలెక్టర్ అధ్యక్షతన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకనుగుణంగా ఇప్పటికే ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేశామన్నారు. ముసాయిదా జాబితా, పోలింగ్ కేంద్రాలకు సంబంధింఇ ఏమైనా అభ్యంతరాలుంటే తెలియజేయాలని సూచించారు. వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి అవసరమైన మార్పులు, చేర్పులు జరిపిన మీదట ఈనెల 10న తుది జాబితా వెలువరిస్తామని సూచించారు. మండల స్థాయిలో నిర్వహించిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కూడా అభ్యంతరాలుంటే తెలియజేయాలన్నారు. తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, జడ్పీ సీఈఓ సాయగౌడ్, డిప్యూటీ సీఈఓ సాయన్న, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నష్టనివారణ చర్యలపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** జుక్కల్ నియోజకవర్గంలో ఇటీవల కురిసిన కుండపోత వర్షాల కారణంగా పలు ప్రాంతాలు నీట మునిగి పంట నష్టం ఆస్తినష్టం సంభవించిందింది. ఈ మేరకు సోమవారం జుక్కల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ నష్టపోయిన పంట పొలాల్లో పూర్తిస్థాయి అంచనాలతో నివేదిక సిద్ధం చేయాలని, పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందించే దిశగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. వరదల వలన పంటపొలాల్లో ఏర్పడిన ఇసుక మేటలను తొలగించి రైతులు సాగు చేసుకోవడానికి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. దెబ్బతిన్న రోడ్లు, బ్రిడ్జిలు, కల్వర్టులు, చెరువుకట్టలు, కాలువల మరమ్మతులు, పునఃనిర్మాణం కోసం అంచనాలతో కూడిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

## కార్మికుల హక్కుల కోసం నిరవధిక పోరాటం

వాసిరెడ్డి సీతారామయ్య



**ప్రజాపక్షం/కాసిపేట:** కార్మికుల న్యాయమైన హక్కుల సాధన కోసం పోరాటం కొనసాగుతుందని వాసిరెడ్డి సీతారామయ్య స్పష్టం చేశారు. కాసిపేట 1వ గనిలో ఎఐటియుసి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన గేట్ మీటింగ్‌లో గుర్తింపు సంఘం వేజ్ బోర్డు సభ్యుడు వాసిరెడ్డి సీతారామయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాల్లో 35 శాతం వాటా కార్మికులకు ఇవ్వాలని, కార్మికుల సొంతింటి పథకం అమలు చేయాలని గతంలో సిఅండ్ఎండి సమావేశంలో సూచించగా, యాజమాన్యం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. కార్మికులపై పడుతున్న ఇన్కకం టాక్స్ భారాన్ని యాజమాన్యం భరించాలన్నారు. కొలిండియాలో అమలులో ఉన్న విధానాన్ని సింగరేణిలో కూడా అమలు చేయాలని, అక్టోబర్ 2న గాంధీ జయంతి, దసరా ఒకే రోజు రావడంతో కార్మికులు పండుగ జరుపుకోలేరని, అందుకే అక్టోబర్ 3న దసరా సెలవులు ఇవ్వాలని యాజమాన్యానికి సూచించామని వివరించారు. డిస్మిస్ అయిన జిఎంటిలు, ఉద్యోగులకు పునరుద్ధరణ ఇవ్వడంపై యాజమాన్యం అంగీకరించిందని తెలిపారు. మరణించిన కార్మికుల కుటుంబాలకు సూటబుల్ జాబ్ ఇవ్వడానికి ఒప్పందం కుదిరిందని పేర్కొన్నారు. సూపర్వైజర్లు, ఎలక్ట్రిషియన్లు, ట్విట్టర్స్, ఈపి ఆపరేటర్స్‌కు మెడికల్ ఇన్వాల్యుయేషన్ ఆధారంగా సూటబుల్ జాబ్‌లు కల్పిస్తామని వెల్లడించారు. సింగరేణిలో ఖాళీగా ఉన్న క్లర్క్ పోస్టులు, ఏరియా హాస్పిటల్, పారామెడికల్ సిబ్బంది నియామకాలను త్వరలోనే పూర్తి చేస్తామని యాజమాన్యం హామీ ఇచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సెక్రటరీ ఎండి అక్బర్ అలీ, బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, చిప్ప నరసయ్య, సాలేంద్ర సత్యనారాయణ, మీను లక్ష్మీ నారాయణ, నాగేశ్వరరావు, రాజేందర్, చౌడ లింగయ్య, రఘురాం బాలెడ్డి, ఆడేపు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## 13న అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా మహాసభలు

ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎస్. విలాస్



**ప్రజాపక్షం/ఆదిలాబాద్:** ఈ నెల 13న నిర్వహించనున్న అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఏఐటియూసి రాష్ట్ర కార్యదర్శి ఎస్. విలాస్ పిలుపునిచ్చారు. శనివారం అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ బజార్‌హత్నూర్ మండల మహాసభ కార్యక్రమానికి ఎఐటీయుసి రాష్ట్ర కార్యదర్శి ఎస్ విలాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అంగన్ వాడీ కార్యకర్తలకు, ఆయాలకు కనీస వేతనాలు చెల్లించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, అయాలు ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని అన్నారు. తమ వెంట ఏఐటియూసి వెన్నంటి ఉంటుందని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ అధిక సంఖ్యలో పాల్గొని జిల్లా మహా సభలను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం సెక్టర్, బజార్‌హత్నూర్ మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బజార్‌హత్నూర్ సెక్టర్ ఇంచార్జీలుగా రాధి, సావిత్రీ, సువర్ణ, గోకోండా సెక్టర్ ఇంచార్జులుగా పుష్ప, సెవంతా, దేగామా సెక్టర్ ఇంచార్జీలుగా అనసూయ, పుష్పలత, రాణి, బజార్‌హత్నూర్ మండల గౌరవ అధ్యక్షులుగా డి. హెమలత, అధ్యక్షులుగా రుక్మిని, ప్రధాన కార్యదర్శిగా దుర్గబాయి, సహాయ కార్యదర్శిగా మంజుల, ఉపాధ్యక్షులుగా లక్ష్మి , కోశాధికారి సంగీత, పద్మ, సలహాదారులుగా సుశీల జాదవ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రకళ, టిప్యూటి ప్రధాన కార్యదర్శి గాజంగుల రాజు పాల్గొన్నారు.

## ఇవిఎం భద్రతకు పటిష్ఠ చర్యలు

కలెక్టర్ వెంకటేశ్ దోత్రే



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:** ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రతకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేశ్ దోత్రే తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఇవిఎం గోదామును త్రైమాసిక తనిఖీలలో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్‌తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గోదాము వద్ద సీలు తెరిచి భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల బాక్సులను పరిశీలించినట్లు తెలిపారు. గోదాంలో 24 గంటల సిసి కెమెరా పర్యవేక్షణ, పటిష్టమైన పోలీస్ భద్రత ఏర్పాటు చేయబడిందని, అవసరమైన అన్ని రక్షణ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

**ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖ అధికారులు తక్షణమే పరిష్కరించాల్సిందని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.కలెక్టర్, అధికారుల సమన్వయంతో ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించనున్నట్లు తెలిపారు.

**తపాలా శాఖ ద్వారా కేంద్ర పథకాల సద్వినియోగం**

తపాలా శాఖ ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ భవనంలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజేశ్వర్ జోషి, ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ సీనియర్ మేనేజర్ కొట్టే శ్రీనివాస్ పాల్గొని పోస్టల్ శాఖ సేవలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల నివారణకు అప్రమత్తతే ప్రధాన ఆయుధం: ఎస్‌పి

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:** ఆన్‌లైన్ ఆఫర్లు, డిస్కౌంట్లు అంటూ పంపే నకిలీ లింకులు, వాట్సాప్‌లో షేర్ చేసే నకిలీ ఎపికె ఫైళ్ల వంటి సైబర్ మోసాల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్‌పి కాంతిలాల్ పాటిల్ హెచ్చరించారు. సోషల్ మీడియాలో కనిపించే ఆఫర్, డిస్కౌంట్ లింకులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయరాదని, ఇలాంటి లింకులు లేదా ఫైళ్లను ఇతరులకు పంపరాదని, ముఖ్యంగా వాట్సాప్‌లో వచ్చే ఏవైనా ఎపికె ఫైళ్లను తెరవకూడదని సూచించారు. ట్రాఫిక్ చలాన్. ఎపికె, ఆధార్, ఎస్‌బిఐ, ఎస్‌బిఐ రివార్డ్స్, పిఎం కిసాన్, యూనియన్ బ్యాంక్, సిఎస్‌ఇ, స్టేట్ బ్యాంక్, ఇకెవైసి వంటి ఎపికె ఫైళ్లు ఓపెన్ చేసిన వెంటనే ఫోన్ పూర్తిగా హ్యాక్ అవుతుందని, ఫోన్‌లోని డేటా, ఫోటోలు, బ్యాంకు ఖాతాల్లోని డబ్బులు మోసగాళ్లు దోచుకుంటారని హెచ్చరించారు. ఎవరైనా మోసపూరిత లింకులు లేదా ఎపికె ఫైళ్లు గమనించిన వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని, లేదా సైబర్ క్రైమ్ వెబ్‌సైట్ www.cybercrime.gov.inలో ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి ఇలాంటి సైబర్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# యూరియా కోసం రైతులు పడిగాపులు



చెన్నూరు, కోటపల్లిలో రోడ్డెక్కి ఆందోళనలు

**ప్రజాపక్షం/చెన్నూరు:** పంటలకు అవసరమైన యూరియా కోసం రైతులు రోజంతా పడిగాపులు కాయాల్సిన దుస్థితి చెన్నూరు నియోజకవర్గంలో నెలకొంది. అధికారులు సరిపడా ఎరువులు అందిస్తున్నామని చెబుతున్నా, రైతుల ఆర్తనాదాలు ఆగడం లేదు. సోమవారం చెన్నూరు, కోటపల్లి మండల కేంద్రాల్లో రైతులు గంటల తరబడి యూరియా కోసం ఎదురు చూసి విసిగిపోయారు. చివరికి రోడ్డెక్కి ఆందోళనలు చేపట్టారు. ఎరువుల సరఫరా జరుగుతున్నప్పటికీ సామాన్య రైతన్నలకు మాత్రం ఒక్క యూరియా బస్తా కూడా అందని పరిస్థితి నెలకొందని వారు వాపోయారు. దీంతో పంటల ఎదుగుదల ఆగిపోగా, ఇప్పటికే భారీ నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. స్థానిక మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, అధికారులు సమస్య పరిష్కారంలో శ్రద్ధ చూపకపోవడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రైతులకు సరిపడా ఎరువులు అందించాలని వారు డిమాండ్ చేశారు.

నర్సాపూర్-తూప్రాన్ ప్రధాన రహదారిపై రాస్తారోకో


**శివ్వంపేట:** యూరియా కోసం ఇంత గోస ఎప్పుడు తీయలేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం యూరియా కోసం శివ్వంపేట పీఏసీఎస్ ముందు రైతులు ధర్నా నిర్వహించారు. రోజుల తరబడి యూరియా కోసం కాళ్లరిగేలా తిరిగినా యూరియా దొరకడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ నర్సాపూర్ తూప్రాన్ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వానికి, అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు నిర్వహించారు. రైతులు శివ్వంపేట కోఆపరేటివ్ ముందు ధర్నా చేస్తున్న విషయం తెలుసుకొని తన సిబ్బందితో అక్కడికి చేరుకున్న ఎస్సై మధుకర్‌రెడ్డి రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికి ససేమిరా అన్నారు. ఆందోళన విరమించాలని ఎస్సై రైతులను సముదాయించే ప్రయత్నం చేస్తే పోలీసులు యూరియా ఇప్పిస్తే ఇక్కడి నుంచి వెళ్లిపోతామని యూరియా ఇచ్చినం మేకిక్కడెందుకు ఉంటాం అంటూ కూర్చోవడంతో రోడ్డుపై వాహనాలన్ని భారీగా నిలిచిపోయాయి. రైతులను అదుపుచేయలేక అధికారులు చేతులెత్తేసే పరిస్థితి ఏర్పడింది. వారం పదిరోజుల నుంచి పనిమానుకొని తిరిగినా ఒక యూరియా సంచి దొరకడం లేదని పలువురు మహిళా రైతులు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాలలో యూరియా కోసం ఇంత గోస తీయలేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.





యూరియా కోసం రైతులకు తప్పని తిప్పలు

**గుమ్మడిదల:** దుక్కిదున్ని పొలాన్ని పాగు చేసి దేశానికి అన్నం పెట్టే రైతన్నలకు రోజు రోజుకి కష్టాలు తప్పడం లేదు. ప్రభుత్వం ఇస్తున్నటువంటి 2 యూరియా బస్తాలు రైతులకు అందడం లేందంటూ తీసుకున్న వారు 5 నుండి 10 బస్తాలు తీసుకొని మళ్లి వారే యూరియా బస్తాలు వచ్చినప్పుడు తీసుకుంటున్నారని ఉదయం నుండి లైన్‌లో నిలబడి ఉన్న వచ్చిన బస్తాలు మా వరకు అందడం లేదంటూ రైతులు కష్టాలను వెల్లడించారు. సోమవారం గుమడిదల మండల రైతు కేంద్రాలలో పోలీసుల ప్రహారీలో ఎన్ని ఎకరాలు ఉన్న రెండు బస్తాలు మాత్రమే ఇవ్వడంతో అని కూడా ముందు వచ్చిన వారికి అందడంలో చుట్టు పక్కల ఉన్న వ్యవసాయదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మేం ఏంపాపం చేశామని మాకు ఈ కష్టాలు తప్పడం లేదని కేవలం రెండు బస్తాలు ఇవ్వడంతో ఎన్ని ఎకరాలకు ఈ యూరియా బస్తాలను వాడుతామని ఇలాంటి పరిస్థితుల్లో రైతులు రావడం తప్ప మరి ఇంకేం చేస్తామని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# స్థానికం
REGIONAL NEWS
కరీంనగర్, మెదక్ ఆదిలాబాద్, నిజామాబాద్

## ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత

**సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ప్రజావాణిలో ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్వీకరించి.. పరిష్కారానికి ఆదేశించారు. జిల్లా సిరిసిల్ల సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా దరఖాస్తులు స్వీకరించి, త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. మొత్తం దరఖాస్తులు 154 వచ్చాయి. గడ్డం నగేష్, వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, జెడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బకాయిలు విడుదల చేయాలి




**ప్రజాపక్షం/జగిత్యాలః** పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయడంలో తెలంగాణ ప్రభుత్వం జాప్యం చేస్తుందని అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ నాయకులు అన్నారు. సుమారుగా 8500 కోట్ల రూపాయల బకాయిలు పేద విద్యార్థులకు అందించకుండా గత మూడు సంవత్సరాల నుండి కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా చేస్తుందని బకాయిలు విడుదల చేయకపోతే కాంగ్రెస్‌కు కూడా అదే గతి పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రేవంత్, గణేష్, యశస్వి, మణిదీప్ , నిఖిల్ , తౌఫిక్ పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపు ఓటములు సహజం




**ప్రజాపక్షం/వీణవంకః** వీణవంక జడ్‌పిహెచ్‌ఎస్ హైస్కూల్ గ్రౌండ్ ఆవరణలో సోమవారం మండల స్థాయి ఎస్‌జిఎఫ్ ఆటల పోటీలను ఎంఈవో శోభారాణి ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ మండండల స్థాయి పోటీలు నిర్వహించడం జరుగుతుందని, మంచి క్రీడా ప్రదర్శన చేసిన వారిని జిల్లా స్థాయికి ఎంపిక చేయడం ఆనవాయితీనేనని తెలియజేశారు. గెలుపు ఓటములు సహజమని క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని కోరారు. అన్ని పాఠశాలల పిఇటిలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## క్రీడాకారిణి చికితకు సిఎం అభినందన



**ప్రజాపక్షం/పెద్దపల్లిః** పెద్దపల్లి నియోజకవర్గం ఎలిగేడు మండలం, సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన నర్సరీ క్రీడాకారిణి తానిపర్తి చికిత కెనడాలో జరిగిన మహిళా ఆర్చరీ 25 యూత్ వరల్డ్ ఆర్చరీ ఛాంపియన్ షిప్ లో భారత దేశం తరపున బంగారు పతకం గెలుచుకున్న తొలి మహిళా గా రికార్డు సృష్టించిన సందర్భంగా సోమవారం చికితను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అభినందించారు. అనంతరంముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఒలంపిక్స్ లో పతకం సాధించేలా చికిత కి ప్రభుత్వం తరపున పూర్తి శిక్షణ అందించేందుకు అన్ని రకాలుగా సహకారం అందిస్తామని చెప్పారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు, ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు , స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి , కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ వెలిచల రాజేందర్ రావు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## 'మాడ్యులస్'విద్యార్థినికి కాంస్య పతకం



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ః** తెలంగాణ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మల్ పట్టణంలో జరిగిన ఆరవ తెలంగాణ స్టేట్ లెవెల్ యోగాసన స్పోర్ట్స్ చాంపియన్ షిప్2025 పోటీలలో సిద్దిపేట పట్టణంలోని మాడ్యులస్ పాఠశాల విద్యార్థిని ఈ. లేఖ్యకు కాంస్య పతకం లభించింది. ఈ సందర్బంగా పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతిరెడ్డి మాట్లాడుతూ యోగాసనం పోటీలలో కాంస్య పతకం సాధించిన లేఖ్యకు అభినందనలు తెలుపుతూ భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## కమ్యూనిస్టు అమరుల త్యాగ ఫలితమే నేటి తెలంగాణ

**సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్**




**ప్రజాపక్షం/సిద్దిపేట:** నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం లో నాల్గు వేల ఐదు వందల మంది కమ్యూనిస్టుల అమరుల రక్త తర్పణంతో తెలంగాణ విముక్తి కలిగిందని అమరులను స్మరించుకుంటూ సెప్టెంబర్ 11 నుండి 17 వరకు సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా నిర్వహించే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు.సోమవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎడ్ల గురువారెడ్డి భవన్‌లో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా వారు హాజరై మాట్లాడారు బ్రిటీష్ పాలన నుండి భారత దేశానికి 1947 ఆగష్టు 15న స్వతంత్ర్యం వచ్చిన తెలంగాణను నిజాం నవాబు తన ఆదినంలో పెట్టుకొని హైదరాబాద్ ప్రత్యేక దేశంగా పాలన సాగిస్తూ దొరలు,జమీన్ దారులు,దేశ్ ముఖ్‌లు,రజాకార్లతో తెలంగాణ ప్రజలను పన్నుల రూపంలో చిత్ర హింసలకు గురి చేస్తున్న రోజుల్లో బద్దం ఎల్లారెడ్డి,రావి నారాయణ రెడ్డి,మక్దూం మహినోద్దీన్ ,అనభేరి ప్రభాకర్ రావు,తదితర కమ్యూనిస్ట్ నాయకులు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంకు పిలుపునిచ్చి ప్రజల చేత బంధూకుల పట్టించి నిజాం పాలనకు వ్యతిరేకంగా భూమి కోసం,భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం భీకర పోరాటం నిర్వహించిందని అన్నారు.భారత కమ్యూనిస్టు నాయకత్వంలో 4500 మంది అమరుల ప్రాణ త్యాగంతో నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణకు స్వాతంత్ర్యం వచ్చిందని అన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న బీజేపి,కొన్ని పార్టీలు చరిత్రను వక్రీకరిస్తున్నాయని అన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న అమరులను స్మరించుకుంటూ సెప్టెంబర్ 11 నుండి 17 వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బట్టు దయానంద రెడ్డి,యెడల వనేస్, కొమ్ముల భాస్కర్,కిష్టపురం లక్ష్మణ్,జేరిపోతుల జనార్ధన్,పిల్లి రజిని పాల్గొన్నారు.

# ఎంఓయుల ద్వారా విద్యార్థులకు మరిన్ని సేవలు

**కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి**





**ప్రజాపక్షం/కరీంనగర్ సిటీః** ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో ఎంఓయులు కుదుర్చుకోవడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మరిన్ని రంగాల్లో సేవలు అందిస్తామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్య ఒప్పందందలో భాగంగా కొత్తపల్లి (హవేలి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ట్రస్మా అధ్యుడు యాదగిరి శేఖర్‌రావు జేఈఈ, ఐఐటి, నీట్ కోర్స్ పుస్తకాలను ఉచితంగా అందజేశారు. ఈ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి హాజరై కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రైవేట్ పాఠశాలలతో ఒప్పందం కుదుర్చుకుని ప్రభుత్వ విద్యార్థులకు విభిన్న రంగాల్లో విజయవంతంగా శిక్షణ ఇప్పించామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్తులకు మరిన్ని సేవలు అందించేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. విద్యార్థులు చదవడం, రాయడంపై దృష్టి పెట్టాలని సూచించారు. ఉపాధ్యాయులు ప్రతి నెలా రీడింగ్, రైటింగ్ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఐఐటి, నీట్ కోర్సు పుస్తకాలను సద్వినియోగం చేసుకుని పట్టుదలతో రాణించాలన్నారు. కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు ఉన్నాయని, ఇక్కడ విద్యార్థులు విభిన్న రంగాల్లో ఎంపిక అవుతున్నారని తెలిపారు. అనంతరం విద్యార్థులకు రాగి జావా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు నిర్వహిస్తున్న విటమిన్ గార్డెన్‌ను పరిశీలించారు. కొత్తపల్లి మండల ప్రజా పరిషత్తులో భవిత కేంద్రం సౌకర్యం దృష్ట్యా జిల్లా పరిషత్ పాఠశాలకు మార్చగా ఈ కేంద్రాన్ని కలెక్టర్ ప్రారంభించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని పరిశీలించారు. ఎంఈవో తుమ్మ ఆనందం, క్వాలిటీ కో ఆర్డినేటర్ అశోక్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు కన్నం రమేష్‌లున్నారు.

### ప్రజావాణికి 300 దరఖాస్తులు

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీః** ప్రజావాణి లో భాగంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరించారు. 300 అర్జీలు రాగా సత్వర పరిష్కారం కోసం వాటిని వివిధ శాఖల అధికారులకు బదిలీ చేశారు. పెండింగ్ ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్‌వో వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్‌బాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సహస్రన్‌కు గోల్డ్‌మెడల్




**ప్రజాపక్షం/పెద్దపల్లిరూరల్ః** కరీంనగర్ జిల్లాలో జరిగిన రాష్ట్రీయ ఆల్ స్టైల్ కుంగ్‌ఫూ, కరాటే ఛాంపియన్షిప్ టోర్నమెంట్లో పెద్దపల్లి జిల్లా కేంద్రానికి చెందిన బ్రూస్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు అదరగొట్టారు. కుంగ్‌ఫూ, కరాటే కటాస్ విభాగంలో మంతెన సహస్రన్ గోల్డ్ మెడల్ సాధించాడు. ట్రినిటీ విద్యాసంస్థల కరస్పాండెంట్ మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అభినందించారు. అలాగే సిహెచ్.శివపూర్ణేశ్వరీ సిల్వర్ మెడల్, సిహెచ్ అనన్య బ్రౌన్ మెడల్ సాధించారు.అదేవిధంగా గంధం దీక్షిత్ సిల్వర్ మెడల్, గంధం వర్షిని గోల్డ్ మెడల్, మంతెన సాకేత్‌లను పెద్దపల్లి జిల్లా ఆల్ స్టైల్ కుంగ్ ఫూ గ్రాండ్‌మాస్టర్‌ఊదరియాదగిరిఅభినందించారు.

## రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలకు కదలిరండి

**సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్**




**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీః**తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రయదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సిపిఐ కరీంనగర్ సమితి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సెప్టెంబర్ 11న బైపాస్ రోడ్‌లో ఉన్న తెలంగాణ సాయుధ పోరాట సేనాని బద్దం ఎల్లారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి కరీంనగర్ నగరంలో బైక్ ర్యాలీ ప్రారంభించుకుని కోతిరాంపూర్, కమాన్, బస్టాండ్ మీదుగా గీతా భవన్ నుంచి అనభేరి ప్రభాకర్ రావు విగ్రహం మార్కెట్ వద్ద ముగుస్తుందని, దీనికి నగరంలోని వందలాదిమంది కార్యకర్తలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను ఈ నెల 11 నుంచి 17 వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ,మండల, డివిజన్ కేంద్రాలలో ఎర్ర జెండాలు ఎగురవేసి పార్టీ చరిత్రను ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. దేశానికి స్వాతంత్రం రాకముందే సిపిఐ ఆవిర్భవించిందన్నారు. భూమి, భుక్తి, బానిస సంకెళ్ల విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో 4500 మంది కమ్యూనిస్టు కార్యకర్తలు అసువులు బాశారన్నారు. లక్షల ఎకరాల భూమి పేదలకు పంచామని, 8 వేల గ్రామాలను రజాకార్ల చెర నుంచి విముక్తి పొందాయన్నారు. 1948 సెప్టెంబర్ 17న నిజాం నవాబ్ హైదరాబాదు సంస్థానం కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా తెలంగాణలో విలీనం చేశారన్నారు. పార్టీ పోరాట చరిత్ర ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. బిజెపి ప్రభుత్వం ఈ పోరాట చరిత్రను హిందూ, ముస్లింల సమస్యగా వక్రీకరిస్తుందని, బిజెపి పార్టీకి తెలంగాణ సాయుధ పోరాటానికి సంబంధమే లేదని విమర్శించారు. సాయుధ పోరాట సమయంలో బిజెపి పార్టీ పుట్టుకనే లేదన్నారు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని పాఠ్యాంశంగా పుస్తకాలలో చేర్చాలన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు,కార్యవర్గ సభ్యులు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, బీర్ల పద్మ, కొట్టె అంజలి, గామినేని సత్తయ్య, ఆకునూరి రమేష్‌ర, నునావత్ శ్రీనివాస్,కూన రవి, బాకం ఆంజనేయులు, సంపత్ రెడ్డి తదితరులున్నారు.

## లైంగిక దాడిపై పెల్లుబికిన ప్రజాసంఘాల నిరసన



**ప్రజాపక్షం/కరీంనగర్ః**నగరంలోని దీపికా ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చిన యువతికి మత్తు మందు ఇచ్చి లైంగిక దాడికి పాల్పడిన సంఘటనను నిరసిస్తూ సోమవారం హస్పిటల్ ఎదుట ఏఐవైఎఫ్, డీవైఎఫ్ఐ, గిరిజన సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ జ్వరంతో బాధపడుతూ చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చిన యువతికి మత్తు మందు ఇచ్చి లైంగిక దాడికి పాల్పడ్డ కాంపౌండర్ దక్షిణ మూర్తిని, ఆసుపత్రి నిర్వాహకునిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రి రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసి, మూసివేయాలని ఈ సందర్భంగాడిమాండ్ చేశారు. ఆస్పత్రిలో అర్హులైన సిబ్బంది కాకుండా అర్హతలు లేని వారిని తక్కువ జీతాలకు నియమించుకొని అమాయక రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని, డబ్బు సంపాదించాలనే వ్యాపార దృక్పథంతో నడిపిస్తున్న ఆసుపత్రి యాజమాన్యంపై చర్య లు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లైంగిక దాడికి పాల్పడిన నిందితున్ని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ చేసి కఠిన శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆసుపత్రి నిర్వాహకుల నిర్లక్ష్యం కారణంగా ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని,వైద్యశాఖ అధికారులు తరుచూ తనిఖీలు నిర్వహించక పోవడం వల్లనే సంఘటనలు జరుగుతున్నాయని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిజనిర్ధారణ కమిటిలు వేసిప్రైవేట్ ఆసుపత్రులను ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, లేని పక్షంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బామండ్ల పల్లి యుగందర్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తిరుపతి నాయక్, గిరిజన సంఘం కార్యదర్శి జి. బీమా సాహెబ్, శివరాజ్, రాజు నాయక్, మోహన్ నాయక్, రవీందర్ నాయక్, లక్పతి నాయక్, భాస్కర్ నాయక్, రాజన్, మురళి, అవినాష్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి కృషి

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**ప్రజాపక్షం/గంగాధరః** విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడంలో ఉపాధ్యాయులది కీలక పాత్ర అని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సంధర్భంగా గంగాధర మండలం మధురానగర్‌లోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో సోమవారం మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మండల స్థాయిలో ఎంపికైన 22 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందజేయడానికి కృషి చేస్తున్నామన్నారు.

## దీపికా ఆసుపత్రి ఘటనపై విచారణ కొనసాగుతుంది

**కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం**

**ప్రజాపక్షం/కరీంనగర్ః** నగరంలోని దీపికా ఆసుపత్రికి జ్వరంతో బాధపడుతూ చికిత్స కోసం వచ్చిన యువతిపై జరిగిన లైంగిక దాడి ఘటనపై విచారణ కొనసాగుతుందని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు. సోమవారం సీపీ మీడియాతో మా ట్లాడుతూ నగరంలోని దీపికా హస్పిటల్‌కు జ్వరంతో బాధపడుతూ చికిత్స కోసం వచ్చి అసుపత్రిలో అడ్మిటయిన ఓ యువతిని ఆదివారం తెల్లవారు జామున అదే హస్పిటల్‌లోటెక్నిషయన్‌గాపనిచేస్తున్న దక్షిణ మూర్తి అనే వ్యక్తి మత్తు ఇంజక్షన్ ఇచ్చి లైంగిక దాడికి పాల్పడినట్లు ఫిర్యాదు అందిందని సీపీ తెలిపారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే దర్యాప్తు ప్రారంబించామని తెలిపారు. యువతికి ట్రీట్ మెంట్ అందిచంచిన గదిని సీజ్ చేసి ఆధారాలను సేకరిస్తున్నామని, సీసీ టీవి కెమెరాలను పరిశీలించామని తెలిపారు. బాధితురాలును వైద్య పరీక్షలకు పంపించినట్లు సీపీ తెలిపారు. ఫొరెన్సిక్ రిపోర్టు వచ్చాక పూర్తి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. ఘటనకు సంబంధించిన అన్ని ఆధారాలను సేకరించి త్వరలోనే పూర్తి వివరాలను తెలియజేస్తామని పోలీస్ కమిషనర్ తెలిపారు.

### ఆసుపత్రిని తనిఖీ చేసిన వైద్యాధికారి

నగరంలోని దీపికా ఆసుపత్రిని వైద్యారోగ్య శాఖ డిప్యూటి డిఎం అండ్ హెచ్ వో సోమవారం తనిఖి చేశారు. అనంతరం మిడియాతో మాటాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఆసుపత్రిలో తనిఖీలు నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో పలు లోపాలను గుర్తించినట్లు పేర్కొన్నారు. సిబ్బంది నియమాకానికి సంబంధించిన వివరాలను, మార్పులను వైద్యాశాఖ తెలియజేయాల్సి ఉంటుందని తెలిపారు. కానీ కొంతమంది సిబ్బంది వివరాలను వైద్య శాఖ కు అందజేయలేదని తెలిపారు. హస్పిటల్‌లో గుర్తించిన లోపాలపై నోటిసులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు.

## 168 ఆర్జీలు స్వీకరణ

**కలెక్టర్ హైమావతి**

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ హైమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లాలో నలుమూలలనుండి వచ్చిన ప్రజల నుండి వారి సమస్యలపై ఆర్జీలను స్వీకరించారు. సోమావారం ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యల పరిష్కారానికి 168 ఆర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ జిల్లా అధికార యంత్రాగంపై విశ్వాసంతో ప్రజావాణి కార్యక్రమం ద్వారా తమ సమస్యలు పరిష్కారమవుతాయని ప్రజలు ఏంతో నమ్మకంతో వారు దరఖాస్తులు అందచేస్తారన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్. అబ్దుల్ హమీద్. డిఆర్ఓ నాగరాజమ్మ పాల్గొన్నారు.

## 10న స్థానిక సంస్థల తుది ఓటరు జాబితా ప్రచురణ

**పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** ఈ నెల 10న స్థానిక సంస్థల తుది ఓటర్ జాబితా ప్రచురణ జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లో స్థానిక సంస్థల ఓటర్, పోలింగ్ కేంద్రాల జాబితా పై రాజకీయ పార్టీల ప్రతినిధులతోసమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక సంస్థలైన ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల నిర్వహణకు డ్రాఫ్ట్ ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలను విడుదల చేయడం జరిగిందని అన్నారు. 650 ఓటర్లకు ఒక పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గత ఎన్నికలతో పోలిస్తే వివిధ గ్రామాలలో మున్సిపాల్టీల్లో విలీనం అవ్వడం కారణంగా 3 ఎంపీటీసీ స్థానాలుతగ్గాయని,ప్రస్తుతం జిల్లాలో 137 ఎంపిటిసి, 13 జడ్పిటిసి స్థానాలకు స్థానిక సంస్థల ఎన్నికలు జరుగనున్నాయన్నారు. ఒక మేజర్ గ్రామ పంచాయతీ 2 ఎంపీటీసీ స్థానాల పరిధిలో ఉంటే ఒక కుటుంబంలోని సభ్యులందరూ ఒకే ఎంపీటీసీ స్థానంలో ఓటర్లుగా ఉండేలా చర్యలు చేపట్టామన్నారు. డ్రాఫ్ట్ ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాలపై ఎటువంటి అభ్యంతరాలు ఉన్న సెప్టెంబర్ 8 సాయంత్రం లోపు అందించాలని, సెప్టెంబర్ 9న అభ్యంతరాలను పరిష్కరించి సెప్టెంబర్ 10న తుది ఓటర్ జాబితా ప్రచురించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

### పెద్దాపూర్ గ్రామైక్య సంఘానికి అభినందన

**పెద్దపల్లి రూరల్ :** పెద్దాపూర్ గ్రామైక్య సంఘంకు ప్రత్యేక అభినందనలు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. కలెక్టరేట్ లోని తన చాంబర్ లో కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం పెద్దాపూర్ గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు డి.విజయను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సెప్టెంబర్ 5 హైదరాబాద్ శిల్పారామంలో జరిగిన గురుపూజ మహోత్సవం కార్యక్రమంగా ముఖ్యమంత్రి చేతులమీదుగా వివిధ రంగాల్లో రాణించిన మహిళలకు ప్రశంస పత్రాలు అందజేసిన విషయం తెలిసిందే. పెద్దపల్లి జిల్లాలో పెద్దాపూర్ గ్రామానికి చెందిన లక్ష్మీ నరసింహ గ్రామై క్య డి. విజయను సీఎం సన్మానించారు.అతి తక్కువ సమయంలో ఆదర్శ పాఠశాలను ఆధునికరించడం, 2024లోనే జిల్లాలోని అత్యధికంగా ధాన్యం సేకరించడంతో గడువులోగా స్కూల్ యూనిఫామ్ అందజేయడం సంక్షేమ పథకాల అమలు వనమహోత్సవం అక్షరాస్యతలు చురుగ్గా వ్యవహరిస్తున్నందుకు విజయకు పురస్కారం అందించిందన్నారు. డి.ఆర్.డి.ఓ కాళిందిని, అడిషనల్ డి.ఆర్డి.ఓ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఎస్‌జిఎఫ్ కబడ్డీ క్రీడోత్సవాలు

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీః** పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో మానేరు విద్యాసంస్థల సౌజన్యంతో గత రెండు రోజులుగా కరీంనగర్ పద్మనగర్‌లోని మానేరు సిబిఎస్ఇ పాఠశాల ఆవరణలో జరిగిన కరీంనగర్ అర్బన్ ఎస్‌జిఎఫ్ కబడ్డీ క్రీడోత్సవాలు సోమవారంతో ముగిసాయి. అండర్ 14, 17 బాలబాలికలకు వేర్వేరుగా నిర్వహించిన ఈ పోటీలకు సుమారు 70 పాఠశాలల నుంచి 2 వేల మందికి పైగా క్రీడాకారులు హాజరయ్యారు. రాత్రి జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మానేరు విద్యాసంస్థల చైర్మన్‌కడారి అనంతరెడ్డి, ఒలంపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్ రెడ్డి, తెలంగాణ కబడ్డీ సంఘం ఉపాధ్యక్షుడు సిహెచ్ సంపత్‌రావులు హాజరై ట్రోఫీలతో పాటు బంగారు, రజత పతకాలను ప్రధానం చేశారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ జిల్లాస్థాయి పోటీల్లో రాణించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావాలని సూచించారు. విధ్యార్థులు క్రీడల్లో రాణించినట్లే విద్యలోనూ రాణించాలని , అప్పుడే వారు సాధించిన సర్టిఫికెట్లకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. క్రీడల్లో ఉన్నతంగా శిక్షణ పొంది రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని విధ్యార్థులకు సూచించారు. మానేరు పాఠశాలలో ఎస్‌జిఎఫ్ ఆద్వర్యంలో ఏదైనా క్రీడలో రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహించడానికి సిద్దంగా ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో క్రీడా రంగానికి క్రీడాకారులకు ఎప్పుడూ వెన్నంటే ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెజ్లింగ్ సంఘం అధ్యక్షుడు తుమ్మల రమేష్ రెడ్డి, అర్బన్ జోన్ క్రీడా సమాఖ్య కార్యదర్శి అంతటి శంకరయ్య, పిఇటిలు, పిడిలు, పిడిలు సిలివేరి మహేందర్ , లింగారావు, శ్రీధర్‌రెడ్డి, చిరంజీవి, అజయ్, వనిత, స్వప్న, స్వామి, గౌతమ్ రెడ్డి తదితరులున్నారు.

# రీల్



## 'మాస్ జాతర' రెడీ

రాజా రవితేజ చేస్తున్న లేటెస్ట్ చిత్రం 'మాస్ జాతర' రిలీజ్‌కు రెడీఅవుతోంది. ఈ సినిమాను దర్శకుడు భాను భోగవరపు డైరెక్ట్ చేస్తుండగా పూర్తి మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ప్రేక్షకులను అలరించేందుకు రెడీ అవుతోంది. రవితేజ కెరీర్‌లో 76వ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ చిత్ర షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. అయితే, తాజా సమాచారం ప్రకారం ఈ చిత్ర నాన్ థియేట్రికల్ రైట్స్ అమ్ముడైనట్లు తెలుస్తోంది. ఈ సినిమా ఓటీటీ రైట్స్‌ను ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫార్మ్ జీ దక్కించుకోగా.. ఈ చిత్ర శాటిలైట్ రైట్స్‌ను జీ తెలుగు ఛానల్ దక్కించుకున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్ర నాన్‌థియేట్రికల్ రైట్స్‌కు మంచి ఫ్యాన్సీ రేటు లభించినట్లు సినీ సర్కిల్స్ టాక్ వినిపిస్తోంది. ఈ సినిమాలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తున్నారు. . ఇక ఈ సినిమాకు భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తుండగా సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు.

## విమల్ కృష్ణ కొత్త చిత్రం ప్రారంభం





రచయితదర్శకుడు విమల్ కృష్ణ, సృజనాత్మక కథలకు పేరుగాంచారు, 2022 కామెడీ డీజే టిల్లుతో విజయవంతంగా అరంగేట్రం చేశారు. ఈ చిత్రం భారీ సంచలనంగా మారింది. అతను మరో వింత పాత్రను క్రేజీ విధంగా సృష్టించడానికి పరిచయం చేయడానికి సిద్ధమవుతున్నారు. విలక్ష ప్రొడక్షన్స్ నిర్మించనున్న ప్రాజెక్ట్‌తో తిరిగి వచ్చారు. ఇటీవల మేకర్స్ విమల్ కృష్ణ సంగీత దర్శకుడు శ్రీ చరణ్ పాకాల నటించిన సరదా వీడియోతో ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. ఈ వీడియో వైరల్ అయ్యింది. సోమవారం పూజ కార్యక్రమాలతో కొత్త సినిమా ప్రారంభించారు. ఈ చిత్రంలో రాగ్ మయూర్, మెరిన్ ఫిలిప్, ప్రిన్స్ సెసిల్, అనన్య, చరిత్ నటిస్తున్నారు. సునీల్ కుమార్ నామా సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు. శ్రీ చరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు. జె.కె. మూర్తి ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తారు. ఎడిటింగ్‌ను అభినవ్ కునపరెడ్డి నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమానికి మొత్తం బృందం హాజరయ్యారు. మేఘలిక , స్నేహ జగ్గియాని క్లాప్ కొట్టారు. సునీల్ నామా కెమెరా స్విచ్ ఆన్ చేయగా, విమల్ కృష్ణ స్క్రిప్ట్ అందజేశారు.

## క్లైమాక్స్ చిత్రీకరణలో 'ఏ మాస్టర్ పీస్'



శుక్ర, మాటరాని మౌనమిది వంటి డిఫరెంట్ మూవీస్ తర్వాత దర్శకుడు పూర్వాజ్ రూపొందిస్తున్న కొత్త సినిమా 'ఏ మాస్టర్ పీస్'. అరవింద్ కృష్ణ, జ్యోతి పూర్వాజ్, మనీష్ గిలాడ, అషు రెడ్డి లీడ్ రోల్స్‌లో నటిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీకాంత్ కండ్రేగుల, మనీష్ గిలాడ, ప్రణయ్ కామత్ నిర్మిస్తున్నారు. 'ఏ మాస్టర్ పీస్' సినిమా ఒక న్యూ కాన్సెప్ట్ సూపర్ హీరో మూవీ ఎక్స్‌పీరియన్స్‌ను తెలుగు ప్రేక్షకులకు అందించబోతోంది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ తుది దశకు చేరుకుంది. క్లైమాక్స్ సీన్స్ రూపొందిస్తున్నారు. 'ఏ మాస్టర్ పీస్' షూటింగ్ కవరేజ్‌కి మీడియా మిత్రులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో దర్శకుడు పూర్వాజ్ మాట్లాడుతూ దశరథ మహారాజు మంత్రులలో ఒకరైన సుమంత్రుడికి శ్రీరాముడు వనవాసం వెళ్తున్న సమయంలో ఒక వరం లభిస్తుంది, ఆ వరం నేపథ్యంగా సూపర్ హీరో క్యారెక్టర్‌ను, హిరణ్యకశ్యపుడి ద్వాపర యుగానికి చెందిన ఒక అంశంతో సూప ర్ విలన్ పాత్రను క్రియేట్ చేశాం. శ్రీరాముడి త్రేతాయుగానికి, హిరణ్యకశ్యపుడి ద్వాపర యుగానికి, ఇప్ప టి కలియుగానికి అనుసంధానిస్తూ సాగే ఒక కొత్త తరహా స్క్రిప్ట్‌ను 'ఏ మాస్టర్ పీస్' చిత్రంలో చూస్తారని అన్నారు.

## 'తెలుసు కదా' షూటింగ్ పూర్తి



సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటిస్తున్నరొమాంటిక్ డ్రామా తెలుసు కదా. రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి హీరోయిన్ లుగా నటిస్తున్నారు. నీరజా కోన దర్శకత్వంలో, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్న నిర్మిస్తున్నారు. తాజాగా హీరోయిన్ రాశీ ఖన్నా ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకున్నారు.'తెలుసు కదా' జర్నీ గురించి రాశీ ఖన్నా మాట్లాడుతూ కెమెరాలు ఆగిపోయిన తర్వాత కూడా మరిచిపోలేని కథలు ఉంటాయి. 'తెలుసు కదా' అలాంటి కథల్లో ఒకటి. అద్భుతమైన అనుభవాలన్నీ కలగలిసిన ప్రయాణం ఇది. ఈ ప్రయాణంలో నాతో పాటు నడిచిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు. మేము సృష్టించిన ఈ ప్రపంచంలోకి మీరు అడుగు పెట్టే రోజుకోసం ఎదురుచూస్తున్నాను. థమన్ ఎస్ ఈ చిత్రానికి సంగీతం అందించారు.ఫస్ట్ సింగిల్ మల్లికా గంధ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. ఈ మూవీకి డీవోపీ జ్ఞాన శేఖర్. నేషనల్ అవార్డు విన్నర్ నవీన్ నూలి ఎడిటర్. అవినాష్ కొల్ల ఆర్ట్ డైరెక్షన్, కాస్ట్యూమ్స్ షీతల్ శర్మ పని చేస్తున్నారు. తెలుసు కదా సినిమా ఈ దీపావళి కానుకగా అక్టోబర్ 17న విడుదల కానుంది.

## 'బూకీ' షూటింగ్ షురూ





బిచ్చగాడు సినిమా ఫెమ్ విజయ్ ఆంటోని ఫిలిం కార్పొరేషన్ బ్యానర్‌పై 'బూకీ' సినిమా షూటింగ్ షురూ అయింది. రామానాయుడు స్టూడియోలో సోమవారం జరిగిన ఈ చిత్రం ప్రారంభోత్సవంలో హీరో హీరోయిన్లపై నటుడు సత్యదేవ్ క్లాప్ కొట్టారు. నటి మంచి లక్ష్మి కెమెరా స్విచాఫ్ చేశారు. విలన్ సునీల్ ముఖ్య అతిథిగా పాల్గొని పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. దిశాన్, ధనుషా హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు. విజయ్ కార్పొరేషన్, స్రవంత్ రామ్ క్రియేషన్స్, సురేష్ ప్రొడక్షన్స్, ఏషియన్ నెట్ సంస్థలు కలసి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుంది. అజయ్ దిషన్, ధనుష హీరో హీరోయిన్స్‌గా గణేష్ చంద్ర దర్శకత్వంలో రూపొందుతున్న యూత్ ఫుల్ ఎంటర్టైనర్ 'బుకీ'. విజయ్ ఆంటోనీ ఫిల్మ్ కార్పొరేషన్, శరవంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్స్ పై రామంజేయులు జవ్వాజీ నిర్మిస్తున్నారు. విఎఎఫ్పి ప్రజెంట్ చేస్తున్నారు. ఈ చిత్రం పూజా కార్యక్రమాలతో సోమవారం గ్రాండ గా లాంచ్ అయ్యింది. ముహూర్తపు సన్నివేశానికి సత్య దేవ్ ఫస్ట్ క్లాప్ కొట్టారు. సి కళ్యాణ్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. మంచు లక్ష్మి స్క్రిప్ట్ అందించారు. విజయ్ ఆంథోని, రామాంజనేయులు గౌరవ దర్శకత్వం వహించారు.ఈ చిత్రంలో పాండియరాజన్, సునీల్, లక్ష్మి మంచు, ఇందుమతి, వివేక్ ప్రసన్న కీలక పాత్రలు పోషిస్తున్నారు. విజయ్ ఆంటోని మ్యూజిక్ అందిస్తున్నారు.

## పాట పాడిన రామ్

హీరోగా భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా తెరకెక్కుతున్న సినిమాలోని 'పప్పి షేమ్' పాటను విడుదల చేశారు. ఈ పాటను హీరో రామ్ స్వయంగా పాడారు.వివేక్ శివ, మెర్విన్ సోలోమన్ సంగీతం అందించిన ఈ పాటకు భాస్కరపట్ల రవి కుమార్ సాహిత్యం అందించారు. మైత్రి మూవీస్ బ్యానర్ పై నిర్మిస్తున్న ఈ సినిమాలో కన్నడ నటుడు ఉపేంద్ర మరో కీలకపాత్రను పోషిస్తున్నారు. రావు రమేష్, మురళి శర్మ అత్యంత కీలమైన పాత్రలను పోషిస్తున్నారు. ఈ సినిమాకు పి.మహేష్ బాబు దర్శకత్వం వహిస్తున్నారు. షూటింగ్ పూర్తి చేసుకుని ప్రస్తుతం పోస్ట్ పొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్న సినిమాను ఈ ఏడాది ఆఖరులో విడుదల చెయ్యడానికి సన్నాహాలు చేస్తున్నామని నిర్మాత టీజీ విశ్వ ప్రసాద్ తెలిపారు. రామ్ పాడిన ఈ పాట సినిమాలో హైలెట్‌గా నిలుస్తుందని చెప్పారు.



## ముంబైలో రష్మిక హంగామా



అనిమే అభిమానుల కోసం క్రంచిరోల్, సోనీ పిక్చర్స్ ఎంటర్టైన్‌మెంట్ ఇండియా నిర్వహించిన 'డీమన్ స్లేయర్: కిమెట్సు నో యైబా – ఇన్ఫినిటీ క్యాసిల్ ప్రత్యేక ఫ్యాన్ స్క్రీనింగ్ ముంబైలో ఘనంగా జరిగింది. ఈ ఈవెంట్‌లో 250కి పైగా అభిమానులు పాల్గొనగా, ప్రత్యేక ఆకర్షణగా రష్మిక మందన్నా మరియు టైగర్ ష్రాఫ్ హాజరై అనిమే కల్చర్‌ను సెలబ్రేట్ చేశారు.రష్మిక, టాంజిరో – నెజుకో సోదర సోదరీమణులకి ప్రేరణగా ఉండే ప్రత్యేక డ్రెస్సుల్లో అభిమానులను అలరించగా, టైగర్ తన జెనిట్సు–ఇన్ స్పైర్డ్ జాకెట్‌లో ఫ్యాండమ్‌ను ప్రదర్శించారు. అభిమానులతో మాట్లాడిన టైగర్, తనకు బాగా నచ్చిన సీన్ జెనిట్సు వర్సెస్ క్లైగాకు అని చెప్పారు. అందరూ పడిపోయినా, జెనిట్సు మాత్రమే ప్రశాంతంగా కోటలోకి ప్రవేశించాడు అని ఆయన గుర్తుచేశారు.రష్మిక కూడా అభిమానులను వారి ఫేవరెట్ సీన్ గురించి అడిగింది. దీనికి పెద్ద ఎత్తున స్పందన రావడంతో అకాజా వర్సెస్ గియు టాంజిరో ఫైట్ సీక్వెన్స్‌కు థండరస్ రెస్పాన్స్ లభించింది. డీమన్ స్లేయర్: ఇన్ఫినిటీ క్యాసిల్ టికెట్లు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయి. 750కి పైగా స్క్రీన్లలో విడుదల భారతదేశంలో ఇప్పటి వరకు ఎప్పుడూ లేని స్థాయి రిలీజ్ చేస్తున్నారు. సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు ఈ సినిమా రానుంది. జపనీస్ (ఇంగ్లీష్ సబ్‌టైటిల్స్‌తో), ఇంగ్లీష్, హిందీ, తమిళం, తెలుగులో విడుదల కానుంది.

## యూరియా పంపిణీకి పటిష్ట చర్యలు: మంత్రి



ప్రజాపక్షం/హైదరాబాద్ : రైతులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండ యూరియా పంపిణీకి పటిష్ట చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అదేశాల మేరకు అధికారులు అన్ని చర్యలు చేపట్టారు. మంత్రి అదేశాల మేరకు యూరియా కొరత కారణంగా గతకొద్ది రోజులుగా పంపిణీలో తలెత్తిన సమస్యలు పునరావృతం కాకుండా 500 రైతు వేదికల వద్ద అదనపు కౌంటర్లను ఏర్పాటు చేయడంతో పాటు ముందుగానే రైతులకు టోకెన్లను జారీ చేసి క్యూ లైన్లు లేకుండా తోపులాటలు లేకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. దీంతో సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా యూరియా పంపిణీ సజావుగా కొనసాగడంతో ఇ దే విధానాన్ని కొనసాగించాలని మంత్రి తుమ్మల అధికారులకు దిశానిర్దేశం చేశారు. జియో పాలిటిక్స్ వల్ల యూరియా ఇంపోర్ట్ లేకపోవడం ,దేశీయంగా ఉత్పత్తి డిమాండ్‌కు తగ్గట్టు లేకపోవటం వల్ల తెలంగాణ లోనే కాకుండా దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో యూరియా సరఫరాలో కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారనీ మంత్రి తుమ్మల తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడితో ఆగస్ట్‌లో అదనంగా నలభై వేల మెట్రిక్ టన్నుల యూరియా తెచ్చుకున్నామని ఇక మీదట ప్రతి రోజు 10వేల మెట్రిక్ టన్నుల యూరియా వివిధ కంపెనీలు సరఫరా చేసేలా సిఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి తో యూరియా సరఫరా మెరుగు పడిందని మంత్రి తుమ్మల తెలిపారు. కొన్ని పార్టీలు రాజకీయ స్వార్థంతో యూరియా పంపిణీ కేంద్రాల వద్ద కావాలని ఆందోళనలు చేసి రేవంత్ ప్రభుత్వాన్ని బదనం చేయాలనే దిగజారుడు రాజకీయం చేస్తున్నారని రైతులు వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రి తుమ్మల కోరారు. రైతులకు ప్రజా ప్రభుత్వం ఎప్పుడు భరోసాగా నిలుస్తుందనీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. మంత్రి తుమ్మల ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి యూరియా పంపిణీని నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు.

## 'ఇహెచ్‌ఎస్' విధి విధానాలను సిద్ధం చేయాలి

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉన్నతాధికారులకు ఆదేశం



ప్రజాపక్షం/హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి ఇహెచ్‌ఎస్ (ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్) విధి విధానాలను సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణా రావు ఉన్నతాధికారులను ఆదేశించారు. ఇతర రాష్ట్రాలలో ప్రభుత్వ ఉద్యోగులకు అమలవుతున్న వివిధ పథకాలను, ఇన్సూరెన్స్ కంపెనీల విధానాలను అధ్యయనం చేసి సాధ్యమైనంత త్వరలో నివేదికను సిద్ధం చేయాలన్నారు. ప్రతిపాదిత ఇహెచ్‌ఎస్ విధి విధానాలపై హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ సచివాలయంలో సీనియర్ ఐఎఎస్ అధికారులతో రామకృష్ణారావు సోమవారం సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు తమ వేతనం నుండి కొంత డబ్బును జమ చేసేందుకు సిద్ధంగా ఉన్నారని, నగదు రహిత ఆరోగ్య చికిత్స విధానం ద్వారా ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు హెల్త్ కేర్ అందించాలని ఉద్యోగులు కోరుతున్నట్టు అధికారులు రామకృష్ణారావుకు వివరించారు. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు మొత్తం కలిపి 7,14,322 మంది ఇహెచ్‌ఎస్ ద్వారా లబ్ధి పొందనున్నారని, ఈ పథకం కోసం సంవత్సరానికి సుమారు రూ.1300 కోట్ల అంచనా వ్యయం అవుతుందని అధికారులు తెలిపారు. దీనికి సంబంధించి వైద్య ఆరోగ్య శాఖ, ఆర్థిక శాఖ అధికారులు సమన్వయంతో ఆయా రాష్ట్రాలలో కొనసాగుతున్న ఇహెచ్‌ఎస్ విధి విధానాలను ఆధ్యయనం చేసి త్వరలో నివేదికను సిద్ధం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి డా.యోగితా రాణ, ఆరోగ్య శాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా చోంగ్తు, , జిఎడి కార్యదర్శి బెన్హర్ మహేష్ దత్ ఎక్కా తదితరులు పాల్గొన్నారు.



## భారీ ప్రదర్శన

(మొదటి పేజీ తరువాయి)

కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తాటి వెంకటేశ్వర రావు, సిద్దినేని కర్ణకుమార్ తదితరులు నడవగా కలెక్టరేట్ సమీపంలోని వైరా రోడ్డు నినాదాలతో హోరెత్తింది. ఆసరా పింఛన్లు పెంపుదల చేయాలని, వ్యవసాయ కార్మికులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను అమలు చేయాలని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, మహాలక్ష్మి పథకాన్ని సత్వరమే అమలు చేయాలని వ్యవసాయ కార్మికులు నినదించారు. కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. డిమాండ్స్‌తో కూడిన ప్లేకార్డులను ప్రదర్శించారు. భారీ సంఖ్యలో వ్యవసాయ కార్మికులు తరలి రావడంతో కలెక్టరేట్ వద్ద ఆందోళన పూరిత వాతావరణం నెలకొంది.

**హామీలు అమలు చేయకపోతే పోరాటం : బాగం**

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ఆందోళన తప్పదని ప్రజల పక్షాన పోరాట కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు హెచ్చరించారు. అధికారంలోకి వచ్చి 20 మాసాలు గడిచిన కొన్ని హామీల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిని అవలంభిస్తుందన్నారు. పింఛన్లు పెంచుతామని స్పష్టమైన హామీ ఇచ్చారని 20 మాసాల కాలంలో పింఛన్ల మొత్తాన్ని పెంచడం కానీ, కొత్త పింఛన్లు ఇవ్వడం కానీ జరగ లేదన్నారు. గత ప్రభుత్వం చెప్పినట్లుగా 57 ఏళ్లకే పింఛన్లు అమలు చేయడంతో పాటు వయో వృద్ధులైన వ్యవసాయ కార్మిక దంపతులకు పింఛన్లు వర్తింపజేయాలని హేమంతరావు డిమాండ్ చేశారు. రైతు భరోసా మొదలు వ్యవసాయ కార్మికులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో ఏడాదికి రూ. 12వేలు జమ చేస్తామని ప్రకటించారని కానీ ఇంత వరకు ఏ వ్యవసాయ కార్మికుని బ్యాంకు ఖాతాలో సొమ్ము జమ చేయలేదన్నారు. ఆందోళనను ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ప్రసంగించగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తాటి వెంకటేశ్వరరావు, సిద్ధినేని కర్ణకుమార్, సిపిఐ జిల్లా సహయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, ఏపూరి లతా దేవి, ఎస్‌కె జానిమియా, కొండపర్తి గోవిందరావు, బిజి క్లెమెంట్, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, సిహెచ్ సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అధికారులకు అందజేశారు.

## ఆమోదించాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

డాక్యుమెంట్లను సమర్పించాల్సి ఉంది. న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఆధార్ పౌరసత్వానికి రుజువు కాదని స్పష్టం చేసింది. ఓటర్ల జాబితాలో చేర్చడానికి ఓటరు సమర్పించిన ఆధార్‌కార్డు నంబర్ యొక్క యథార్థతను ఎన్నికల సంఘం నిర్ధారించగలదని పేర్కొంది. ఓటర్ల జాబితాలో అక్రమంగా ఓటు వేయడానికి ఓటర్లు ఎవరూ కోరుకోవడంలేదని, పౌరులు మాత్రమే ఓటు వేయడానికి అనుమతించబడతారని, నకిలీ పత్రాల ఆధారంగా తాము నిజమైనవారమని చెప్పుకునే వారిని ఓటర్ల జాబితా నుండి తొలగిస్తారని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆధార్‌ను గుర్తింపు రుజువుగా అంగీకరించడానికి అవసరమైన ఉత్తర్వులు జారీ చేయాలని ధర్మాసనం ఎన్నికల సంఘాన్ని కోరింది. ఓటర్ల నుండి ఆధార్‌ను పత్రంగా అంగీకరించనందుకు ఎన్నికల అధికారులకు జారీచేసిన షోకాజ్ నోటీసులపై వివరణ ఇవ్వాలని అత్యున్నత న్యాయస్థానం ఎన్నికల సంఘాన్ని కోరింది. ముసాయిదాలో 7.24కోట్ల ఓటర్లలో 99.6శాతం మంది తమ డాక్యుమెంట్లను సమర్పించారని, 12వ డాక్యుమెంట్‌గా చేర్చాలని కోరుతున్న పిటిషనర్లు ఎటువంటి ఆచరణాత్మక ప్రయోజనాన్ని అందించరని ఎన్నికల సంఘం తరపున హాజరైన సీనియర్ న్యాయవాది రాకేష్ ద్వివేదీ వాదించారు. పౌరసత్వ ధ్రువీకరణ విషయంలో పాస్‌పోర్టుకు ఉన్న విలువ ఆధార్‌కు లేదని, అలాంటప్పుడు దానిని ఆ జాబితాలో ఎలా చేరుస్తామని ప్రశ్నించారు. సెప్టెంబరు 1న గడువు పొడిగింపు కోసం రాజకీయ పార్టీలకు చెందిన కొన్ని దరఖాస్తులను విచారిస్తున్న సమయంలో సుప్రీం కోర్టు, బిహార్‌లో ఎస్‌ఐఆర్ కసరత్తు కింద తయారుచేసిన ముసాయిదా ఓటర్ల జాబితాలోని క్లెయిములు, అభ్యంతరాలు, దిద్దుబాట్లను సెప్టెంబరు 1 తర్వాత కూడాదాఖలు చేయవచ్చని ఎన్నికల సంఘానికి తెలియజేసింది. కానీ, ఓటర్ల జాబితా ఖరారు అయిన తర్వాత వీటిని పరిగణనలోనికి తీసుకుంటారు. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో నామినేషన్ ఫారాల చివరితేదీ వరకు ముసాయిదా జాబితాలోని వాదనలు, అభ్యంతరాలను తెలియజేయవచ్చని పేర్కొంది. బిహార్ ఎస్‌ఐఆర్ పోల్‌ప్యానెల్ జూన్ 24నషెడ్యూల్ ప్రకారం ముసాయిదాపై వాదనలు, అభ్యంతరాలను దాఖలు చేయడానికి గడువు సెప్టెంబరు 1తో ముగిసింది. తుది ఓటర్ల జాబితా సెప్టెంబరు 30న ప్రచురించబడుతుంది.

## రక్తసిక్తం (మొదటి పేజీ తరువాయి)

చేయలేదు. గడచిన గురువారం నేపాల్ ప్రభుత్వం సోషల్ మీడియా వేదికలను నిషేధించింది. వీటిల్లో ప్రధానంగా వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్‌లు ఉన్నాయి. ఈ వేదికలలో యూజర్లు నకిలీ ఐడి ప్రూఫ్‌లు ఉపయోగించి దేశంలో విద్వేషం, ప్రభుత్వ వ్యతిరేకతలను రెచ్చగొట్టేందుకు దుష్ప్రచార పోస్టింగులు చేస్తున్నారని, ఈ వేదికల ద్వారా తప్పుడు వార్తలను ప్రచా రం చేస్తున్నారని, ప్రభుత్వంపై అవినీతి బురద జ ల్లుతున్నారని అందుకే సోషల్ మీడియాపై నిషేధం విధించామని ప్రభుత్వం వివరణ ఇచ్చింది. పార్లమెంటు చుట్టుపక్కల ప్రాంతాలలో నిషేధాజ్ఞలు అమలులో ఉన్నాయని, ప్రదర్శకులను అదుపు చేసేందుకు బాష్పవాయు ప్రయోగం, రబ్బరు బుల్లెట్లు, నీటి గొట్టాలను ఉపయోగించాలని ఆదేశాలు జారీ చేశామని ఖాట్మండ్ జిల్లా ప్రధాన అధికారి ముక్తీరామ్ రిజాల్ చెప్పారు. ఏడుగురు విద్యార్థులను తొలుత ఆసుపత్రికి తీసుకువచ్చారని, అప్పటికే వారు మరణించారనీ, మరో 20మంది చికిత్సపొందుతున్నారనీ నేషనల్ ట్రామా సెంటర్ వైద్యుడు డాక్టర్ దీపేంద్రపాండే రాయిటర్స్ వార్తాసంస్థకు చెప్పారు. ఎవరెస్ట్ ఆసుపత్రిలో గాయాలతో ముగ్గురు విద్యార్థులు మరణించగా, మరో యాభైమంది చికిత్స పొందుతున్నారని ఆసుపత్రి వైద్యుడు అనిల్ అధికారి చెప్పారు. సివిల్ ఆసుపత్రిలో చికిత్సపొందుతూ ఇద్దరు యువకులు మరణించినట్లు ఆ ఆసుపత్రి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మోహన్‌చంద్ర రెగ్మి చెప్పారు. త్రిభువన్‌యూనివర్సిటీ టీచింగ్ ఆసుపత్రిలో ఒకరు, కెఎంసి ఆసుపత్రిలో ఒకరు గాయాలతో చికిత్సపొందుతూ మరణించారు. కాగా ఇద్దరు భద్రతాసిబ్బందితోపాటు 42మంది గాయపడినట్లు పోలీసు అధికార ప్రతినిధి చెప్పారు. ఐతే ఆసుపత్రులకు పెద్దసంఖ్యలో గాయపడినవారు, మరణించినవారు వస్తూ ఉండటంతో పూర్తి సంఖ్యావివరాలు తెలియడంలేదని నేపాల్ మీడియా బ్రేకింగ్ న్యూస్‌లో వెల్లడించింది. సోషల్ మీడియాపై నిషేధాన్ని, ప్రభుత్వ అవినీతిని కూడా వ్యతిరేకిస్తూ యువతీ యువకులు దేశవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు జరిపారు. స్కూలు, కాలేజీ యూనిఫాంలు ధరించిన వేలాదిమంది విద్యార్థులు ఖాట్మండు వీధుల్లోకి వచ్చారు. 'అవినీతిని నిషేధించండి–సోషల్ మీడియాను కాదు' అనే బ్యానర్లు, ప్లకార్డులు ప్రదర్శిస్తూ పార్లమెంటు భవనం దిశగా ప్రదర్శన జరిపారు. బ్యారికేడ్లు ధ్వంసం చేసి పార్లమెంటులోకి ప్రవేశించేందుకు ప్రయత్నం చేయడంతో పోలీసులు యువకులపై మొదట భాష్పవాయు ప్రయోగం చేశారు. ప్రభుత్వం కర్ఫ్యూ విధించి అనేక ప్రాంతాలకు విస్తరించింది. ఖాట్మండులోని పలుప్రాంతాలలో సైన్యాన్ని మోహరించారు.

**జర్నలిస్టుల నిరసన ప్రదర్శన చర్చలద్వారా పరిష్కారానికి విజ్ఞప్తి**

సోషల్ మీడియాపై నిషేధం విధించడాన్ని వ్యతిరేకిస్తూ ముందు రోజు ఆదివారం నేపాల్ జర్నలిస్టులు దేశ రాజధాని ఖాట్మండులోని మైతీఘర్ మండల వద్ద నిరసన ప్రదర్శన జరిపారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని, సోషల్ మీడియా వేదికలపై నిషేధం ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నేపాల్ కంప్యూటర్ అసోసియేషన్ (సిఎఎన్) ఒక ప్రకటన చేస్తూ, ముఖ్యమైన సోషల్ మీడియా వేదికలను నిషేధించడంవల్ల దేశంలో విద్య, వ్యాపారం, కమ్యూనికేషన్ వంటి వాటిపై నిషేధం తీవ్ర ప్రభావం చూపిస్తుందని పేర్కొంది. దీని వల్ల నేపాల్ దేశం, ప్రజలు డిజిటల్ టెక్నాలజీలో ప్రపంచంకంటే బాగా వెనుకబడిపోయే ప్రమాదం ఉందని సిఎఎన్ అధ్యక్షుడు సునైనా ఘిమైర్ ఆ ప్రకటనలో హెచ్చరించారు. ఈ విషయంలో ఆచరణాత్మకమైన పరిష్కారం సాధించేందుకు ఈ రంగ ప్రముఖులతో, దేశంలో ఉన్న సంబంధిత ముఖ్యులతో ప్రభుత్వం చర్చలు జరపాలని కోరారు. ఇటీవలికాలంలో ''నెపో కిడ్'' అనే సోషల్ మీడియాలో యువకులు చేసే ఆరోపణలు ట్రెండ్‌గా మారాయి. అవినీతి ద్వారా సంపాదించిన సొమ్ముతో దేశంలో రాజకీయనాయకులు, ప్రముఖుల పిల్లలు తెగ ఖర్చుపెడతూ ఎంజాయ్ చేస్తున్నారన్న విమర్శలు బాగా పెరిగాయి. నేపాల్ ప్రభుత్వం ఈనెల 4వ తేదీన మొత్తం 26 సోషల్ మీడియా వేదికలను నిషేధించింది. ఫేస్‌బుక్,వాట్సాప్,ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్‌లు కూడా ఈ జాబితాలో ఉన్నాయి. ఈ సోషల్ మీడియా వేదికలన్నీ నేపాల కమ్యూనికేషన్స్,ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ ఇచ్చిన గడువుతేదీలోపు రిజిస్ట్రేషన్ చేసుకోవడంలో విఫలమయ్యాయని అందుకే నిషేధం విధించామని పేర్కొంది. సోషల్ మీడియా కొన్ని ఆంక్షలకు అనుగుణంగా పనిచేయాలని కూడా ప్రభుత్వం స్పష్టం చేసింది. దీనివల్ల ఆంక్షలు అమలయ్యే పరిస్థితి వస్తుందని, స్వేచ్ఛగా ప్రజలు తమ అభిప్రాయాలు వ్యక్తం చేయడానికి అవకాశం ఉండకపోవచ్చునని ప్రజలు భావిస్తున్నారు. ఐతే దీనిపై ప్రధానమంత్రి కె.పి.శర్మ ఓలి ఆదివారం ఒక వివరణ ఇస్తూ, అధికారపార్టీ సోషల్ మీడియాకు వ్యతిరేకం కాదన్నారు. దేశాన్ని కించపరచేవిధంగా అహంకారపూరితమైన ద్వేష ప్రచారం చేస్తే సహించబోమన్నారు. ప్రభుత్వాన్ని వ్యతిరేకించేవారి చేతుల్లో ప్రదర్శకులు తోలుబొమ్మల్లా మారారని విమర్శించారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Baddam Yella Reddy Bhavan, Ganesh Nagar, KARIMNAGAR 505001 Telangana State. RNI TELTEL /2018/76746, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com